ప్రజాజ్యోతి

జాతీయ తెలుగు దినపత్రిక

ప్రతి అక్షరం ప్రజల కోసం

ఆదిలాబాద్, హైదరాబాద్ | మంగళవారం 10 నవంబర్ 2026 | సంపుటి: 19 | సంచిక: 254 | పేజీలు: 12 | వెల: రూ.3 | RNI No : TELTEL/2008/24799

పరాభవ నామ సంవత్సరం , కార్తీక మాసము , తిథి: పాడ్యమి - 14:01:42 వరకు నక్షత్రంవిశాఖ - 09:19:37 వరకు కరణంబవ - 14:01:42 వరకు, బాలవ - 26:55:17 వరకు పక్షంశుక్ల యోగంశోభన - 27:09:11 వరకు

Published from ADILABAD, RANGAREDDY (HYDERABAD), NIZAMABAD, WARANGAL | http://www.prajajyothinews.com | Mail: prajajyothidaily@gmail.com

రష్యా-ఉక్రెయిన్ యుద్ధం ముగింపుకు భారత్ ప్రయత్నాలు

ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీతో ప్రధాని మోదీ చర్చలు
ఘర్షణల ముగింపునకు సహకరిస్తామని ప్రధాని వెల్లడి

న్యూఢిల్లీ, నవంబర్ 09(ప్రజాజ్యోతి): రష్యా-ఉక్రెయిన్ మధ్య కొనసాగుతున్న యుద్ధానికి ముగింపు పలికేందుకు అంతర్జాతీయ స్థాయిలో దౌత్య ప్రయత్నాలు ముమ్మరమయ్యాయి. ఈ నేపథ్యంలో భారత ప్రధాని నరేంద్ర మోదీ, ఉక్రెయిన్ అధ్యక్షుడు

మిగతా 2లో..

భారీగా తగ్గిన క్యాన్సర్ మందుల ధరలు

న్యూఢిల్లీ, నవంబర్ 09(ప్రజాజ్యోతి): దేశ ప్రజలకు కేంద్ర ప్రభుత్వం అదిరిపోయే గుడ్ న్యూస్ చెప్పింది. ముఖ్యంగా క్యాన్సర్ చికిత్స తీసుకుంటున్న రోగులు, వారి కుటుంబాలకు భారీ ఊరట అని చెప్పుకోవాలి. ఖరీదైన క్యాన్సర్ మందుల ధరలను భారీగా తగ్గిస్తూ కీలక నిర్ణయం తీసుకుంది. దీంతో ఇకపై ఈ మందుల కొనుగోలు కోసం వేల రూపాయలు ఖర్చు చేసే

మిగతా 2లో..

హైదరాబాద్‌లో దీపావళి జోష్

విభిన్న సంప్రదాయాలతో వైభవంగా దీపావళి
దీపావళి వేళ పలుచోట్ల నెలకొన్న విషాదం
బాణసంచాతో 48 మందికి కంటి గాయాలు!
హైదరాబాద్‌లో పలుచోట్ల అగ్నిప్రమాదాలు
ప్రమాదంతో కొన్నిచోట్ల పెద్ద ఎత్తున ఆస్తి నష్టం



హైదరాబాద్, నవంబర్ 09(ప్రజాజ్యోతి): హైదరాబాద్ నగరంలో దీపావళి అంటే కేవలం టపాసులు కాల్చడం, దీపాలు వెలిగించడం మాత్రమే కాదు. అది విభిన్న సంస్కృతుల కలయిక, అద్భుతమైన రుచులు సాంప్రదాయాల సమాహారం. దేశవ్యాప్తంగా ఉన్న సంస్కృతులు, సంప్రదాయాలు ఇక్కడ కనిపిస్తాయి. ఈ పండుగ వచ్చినప్పుడు, భాగ్యనగరంలో చలితో పాటు ఆధ్యాత్మిక వైభవం కూడా తారాస్థాయికి చేరుకుంటుంది. వారం రోజుల పాటు భాగ్యనగరం దీపాలతో వెలిగిపోతుంది. వ్యాపారులు ఈ పండగను 'ధంతేరస్'గా, తెలుగు కుటుంబాలు 'నరక చతుర్దశి'గా, బెంగాలీలు 'కాళీ' పూజగా, గుజరాతీలు 'చోపడా' పూజగా జరుపుకుంటారు. నగరంలోని వివిధ ప్రాంతాలు, వర్గాల ప్రజలు ఈ పండగను తమదైన రీతిలో జరుపుకుంటారు. వ్యాపారులు, మహిళలు లక్ష్మీ పూజను అత్యంత వైభవంగా నిర్వహిస్తారు. దీపావళికి మూడు రోజుల ముందు నుంచే ధంతేరస్ పేరుతో వ్యాపారుల సందడి

మిగతా 2లో..



"మిగులు బడ్జెట్ ఉన్న రాష్ట్రాన్ని జీతాలు ఇవ్వలేని పరిస్థితికి తీసుకువచ్చారు. పదేళ్లలో కేసీఆర్ చేతికి పన్నుల రూపంలో రూ.20 లక్షల కోట్లు ఇచ్చారు. 2024 జనవరి 1 నుంచి ప్రతినెలా ఒకటో తేదీన ఉద్యోగులకు జీతాలు ఇస్తున్నాం. సంక్షేమ పథకాలకు సంబంధించి పదో తేదీ లోపు నిధులు విడుదల చేస్తున్నాం. ప్రభుత్వ పనులు చేసిన కాంట్రాక్టర్లకు ప్రతినెలా 20లోపు బిల్లులు చెల్లిస్తున్నాం. కేసీఆర్ చేసిన అప్పులు, తప్పులకు రూ.80 వేల కోట్లు కడుతూ వస్తున్నాం. నేను తిన్నా, తినకపోయినా మీరు ఉపవాసం పడుకున్నా అప్పులు కడుతున్నాం. కేసీఆర్ చేసిన అప్పులకు మూడేళ్లలో రూ.2 లక్షల కోట్లు చెల్లించాం" - రేవంత్ రెడ్డి, సీఎం



కేసీఆర్ వల్లే రాష్ట్రం అప్పులకుప్ప

మూడేళ్లలో 2 లక్షల కోట్లు చెల్లించాం
మిగులు బడ్జెట్ ఉన్నా జీతాలు ఇవ్వలేదు
ప్రతీనెలా ఒకటో తేదీనే జీతాలు ఇస్తున్నాం
కాంట్రాక్టర్లకు ప్రతినెలా 20లోపు బిల్లులు
కేసీఆర్ అప్పులకు 80వేల కోట్లు కడుతున్నాం
కొడంగల్‌లో సీఎం రేవంత్‌రెడ్డి విమర్శలు
సొంత నియోజకవర్గంలో మూడోరోజూ పర్యటన
9 వేల 50 కోట్ల అభివృద్ధి పనులకు శ్రీకారం





హైదరాబాద్, నవంబర్ 09(ప్రజాజ్యోతి): పాలమూరు నుంచి ఎంపీగా గెలిచిన కేసీఆర్ జిల్లా రుణం తీర్చుకుంటారని ఆశించామని, పాలమూరు జిల్లా నుంచి పోటీ చేసి కేసీఆర్ సీఎంగా గెలవాలని ఆశించారన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కేసీఆర్ మన గుండెల మీద తన్ని నట్టేట్లో ముంచి కృష్ణా నదిలో కలిపేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కేసీఆర్ పాలమూరు జిల్లా ప్రజల గుండెల మీద తన్ని గజ్వేల్‌కు వెళ్లారని, నాడు సాధించిన మక్తల్-నారాయణపేట ప్రాజెక్టును కేసీఆర్ పక్కన పెట్టారని విమర్శించారు. వికారాబాద్ జిల్లా లగచర్ల బహిరంగ సభలో రేవంత్ రెడ్డి మాట్లాడారు. తెలంగాణ వచ్చినా

మిగతా 12లో..

కోటిమందిని కోటీశ్వరులుగా మారుస్తా

- అదే నా జీవిత లక్ష్యంగా పెట్టుకున్నా
- మహిళల ఆశీర్వాదంతోనే ఈ స్థాయిలో
- బ్యాంకుల ద్వారా 79 వేల కోట్ల రుణాలు
- మహిళా సంఘాల వడ్డీ చెల్లించాం
- స్పష్టం చేసిన సీఎం రేవంత్ రెడ్డి
- చేయూత కొత్త పింఛన్ల పంపిణీ
- ప్రారంభించిన సీఎం రేవంత్ రెడ్డి
- అదనంగా 4.50 లక్షల మందికి లబ్ధి
- లబ్ధిదారుల్లో ఎక్కువమంది మహిళలే

హైదరాబాద్, నవంబర్ 09(ప్రజాజ్యోతి): కొత్త పెన్షన్ల కోసం ఎదురుచూస్తున్న లక్షలాది మందికి రాష్ట్రప్రభుత్వం దీపావళి కానుక ఇచ్చింది. రాష్ట్రవ్యాప్తంగా నాలుగున్నర లక్షల మందికి కొత్తగా చేయూత పింఛన్ల మంజూరు ప్రక్రియను కొడంగల్ వేదికగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి లాంఛనంగా ప్రారంభించారు. హకీంపేటలో మహిళా సంఘాలతో సమావేశమైన సీఎం, కొత్త పింఛనుదారులకు మంజూరు పత్రాలను అందజేశారు. అనంతరం సీఎం ప్రసంగించారు. రాష్ట్రంలో కొత్తగా 4.50 లక్షల పింఛన్లు మంజూరు చేస్తే, అందులో 3.50 లక్షల మంది మహిళలే ఉన్నారని రేవంత్ రెడ్డి వెల్లడించారు. ఆడబిడ్డలకు భరోసా ఉండాలనే ఉద్దేశంతోనే ఇందిరమ్మ ఇళ్లు కూడా మహిళల పేరిటే ఇచ్చామన్నారు. మహిళలపై

మిగతా 12లో..



హైదరాబాద్‌లో గ్లోబల్ కేపబిలిటీ సెంటర్

స్ప్లాష్‌బీఐ 100 మిలియన్ డాలర్ల పెట్టుబడులు

హైదరాబాద్, నవంబర్ 09(ప్రజాజ్యోతి): హైదరాబాద్ అంతర్జాతీయ ఐటీ, టెక్నాలజీ హబ్‌గా తన స్థానాన్ని మరింత బలోపేతం చేసుకుంటోంది. ప్రపంచ స్థాయి సంస్థలు నగరంలో తమ కార్యకలాపాలను విస్తరిస్తుండగా.. తాజాగా అమెరికాకు చెందిన స్ప్లాష్‌బీఐ హైదరాబాద్‌లో గ్లోబల్ కేపబిలిటీ సెంటర్ (జీసీసీ)ను ప్రారంభించింది. డేటా ఇంటెలిజెన్స్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ), బిజినెస్ అనలిటిక్స్ రంగాల్లో సేవలందించే ఈ సంస్థ కొత్త కేంద్రం ద్వారా నగరంలో తన కార్యకలాపాలను విస్తరించనుంది. అమెరికాలోని జార్జియా రాష్ట్రం దులూత్ కేంద్రంగా పనిచేస్తున్న స్ప్లాష్‌బీఐ.. గచ్చిబౌలి ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్‌లో సుమారు 20 వేల చదరపు అడుగుల విస్తీర్ణంలో తన జీసీసీని ఏర్పాటు చేసింది. సోమవారం జరిగిన కార్యక్రమంలో రాష్ట్ర ఐటీ,

మిగతా 2లో..

ఉగ్రవాదులకు పాస్‌పోర్టులు ఇవ్వడం కుదరదు

షేక్ హసీనా రిక్వెస్ట్‌ను తిరస్కరించిన బంగ్లాదేశ్
బంగ్లాకు తిరిగి వెళ్లేందుకు హసీనా కసరత్తు
కొత్త పాస్‌పోర్ట్ కోసం దిల్లీలో హసీనా దరఖాస్తు



న్యూఢిల్లీ, నవంబర్ 09(ప్రజాజ్యోతి): కొత్త పాస్‌పోర్ట్ కోసం మాజీ ప్రధాన మంత్రి, అవామీ లీగ్ అధ్యక్షురాలు షేక్ హసీనా చేసుకున్న దరఖాస్తును బంగ్లాదేశ్ ప్రభుత్వం సోమవారం తిరస్కరించింది. ఆమె కొత్త పాస్‌పోర్ట్ కోరడాన్ని ఒక 'డ్రామా' అంటూ బంగ్లాదేశ్ విదేశాంగ శాఖ సహాయ మంత్రి హుమాయున్ కబీర్ కొట్టిపారేశారు. ఉగ్రవాదులకు బంగ్లాదేశ్ ప్రభుత్వం పాస్‌పోర్ట్‌లు జారీ చేయదని స్పష్టం చేశారు. అంతేకాకుండా, ఆమెను వెంటనే బంగ్లాదేశ్‌కు అప్పగించాలని భారత్‌ను కోరారు.

మిగతా 2లో..

66కే కిలో బియ్యం..


- బియ్యం రకాలను బట్టి ధరలు
- 66 నుంచి 79 వరకు కేటాయింపు
- నేరుగా మిల్లర్ల నుంచే బియ్యం..
- ధరల పెంపుపై ప్రభుత్వం ఆగ్రహం
- బియ్యం కొరత లేదని వెల్లడి..

హైదరాబాద్, నవంబర్ 09(ప్రజాజ్యోతి): తెలంగాణలో పెరుగుతున్న బియ్యం ధరలకు కళ్లెం వేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం కీలక చర్యలు చేపట్టింది. బియ్యం కొరత ఉందంటూ కొందరు వ్యాపారులు కృత్రిమంగా ధరలు పెంచుతున్నారన్న ఆరోపణల నేపథ్యంలో పౌరసరఫరాల శాఖ రంగంలోకి దిగింది. బియ్యం రకాలను బట్టి కిలో గరిష్ట విక్రయ

మిగతా 2లో..

రాష్ట్రంలో జనవరి 25 నుంచి జనగణన..

జనవరి 10 నుంచి సెల్ఫ్ ఎన్యుమరేషన్ జారీ చేసిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం



హైదరాబాద్, నవంబర్ 09(ప్రజాజ్యోతి): తెలంగాణలో జనగణన-2027 నిర్వహణకు తేదీలు ఖరారు చేశారు. రాష్ట్రంలో రెండో విడతలో భాగంగా జనాభా లెక్కల సేకరణను వచ్చే ఏడాది జనవరి 25వ తేదీ నుంచి ఫిబ్రవరి 28వ తేదీ వరకు చేపట్టనున్నారు. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం జీఓ ఎంఎస్ నంబర్ 155ను జారీ చేసింది. కేంద్ర హోంశాఖ పరిధిలోని రిజిస్ట్రార్ జనరల్, సెన్సస్ కమిషనర్ కార్యాలయం విడుదల చేసిన నోటిఫికేషన్‌ను తెలంగాణ గెజిట్‌లో ప్రభుత్వం పునఃప్రచురించింది. జనగణనలో భాగంగా ఇంటింటికీ వెళ్లి ప్రజల వివరాలను సేకరించనున్నారు. ఇందుకు ముందు ప్రజలకు

మిగతా 2లో..

రంగారెడ్డి కలెక్టర్‌కు 6 నెలల జైలుశిక్ష..

సంచలన తీర్పునిచ్చిన రాష్ట్ర హైకోర్టు
కోర్టు ఆదేశాలు అమలు చేయలేదని వెల్లడి

హైదరాబాద్, నవంబర్ 09(ప్రజాజ్యోతి): రంగారెడ్డి కలెక్టర్ సి.నారాయణరెడ్డి ఉద్దేశపూర్వకంగా కోర్టు ఇచ్చిన ఆదేశాలను అమలు చేయలేదని తేల్చిన తెలంగాణ హైకోర్టు ఆయనకు ఆరు నెలల సాధారణ జైలు శిక్ష విధించింది. దీంతోపాటు రూ.2 వేల జరిమానా చెల్లించాలని ఆదేశించింది. అయితే తీర్పుపై అప్పీల్ చేసుకునేందుకు అవకాశం కల్పిస్తూ శిక్ష అమలును నాలుగు వారాల పాటు నిలిపివేస్తున్నట్లు జస్టిస్ కె.లక్ష్మణ్ నేతృత్వంలోని ధర్మాసనం ఈ మేరకు

మిగతా 2లో..

2 లక్షలు లంచం తీసుకుంటూ పట్టుబడ్డ కీసర ఎస్ఐ

హైదరాబాద్, నవంబర్ 09(ప్రజాజ్యోతి): మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కీసర పోలీస్ స్టేషన్‌లో మరో అవినీతి ఘటన వెలుగులోకి వచ్చింది.రెండు కేసుల్లో చార్జిషీట్లు త్వరగా దాఖలు చేసేందుకు రూ.2 లక్షలు లంచం డిమాండ్ చేసి తీసుకుంటుండగా ఎస్ఐ శ్రీనివాస్ అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) అధికారులకు పట్టుబడ్డారు. ఇటీవల ఇదే పోలీస్ స్టేషన్‌కు చెందిన సీఐ, మరో ఎస్ఐ లంచం తీసుకుంటూ ఏసీబీకి చిక్కి అరెస్ట్ కావడం.. ఆ సమయంలో స్థానికులు పోలీస్ స్టేషన్ వద్దకు చేరుకుని బాణసంచా కాల్చి సంబరాలు చేసుకోవడం తెలిసిందే. ఆ ఘటన మరువకముందే తాజాగా

మిగతా 2లో..

ఎన్నికల వరకే రాజకీయాలు..

అభివృద్ధికి బండి సంజయ్‌తో కలిసి పనిచేస్తాం
మంత్రి పొన్నం ప్రభాకర్ కీలక వ్యాఖ్యలు



హైదరాబాద్, నవంబర్ 09(ప్రజాజ్యోతి): కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సమన్వయంతో ఉమ్మడి కరీంనగర్ జిల్లాను అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో అగ్రస్థానంలో నిలబెడతామని రాష్ట్ర రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. ఎన్నికల వరకే ం

మిగతా 2లో..

సంపాదకీయం

జీవోపై సమీక్షించాలి!?

జీవో 31తో నిరుద్యోగులకు తీవ్ర నిరాశే ఎదురైందని చెప్పాలి. రాష్ట్రంలోని ఉన్నత విద్యాసంస్థల్లో అసిస్టెంట్ ప్రొఫెసర్ల నియామకాలు చేపట్టే తరుణంలో ఈ జీవో నియామకాల విషయం లో కాస్త ఒడిదొడుకులు ఎదురయ్యే అవకాశాలు ఉన్నాయి. ఎదురైంది. విద్యార్థులకు నాణ్యమైన బోధన అందించాల్సిన ప్రభుత్వ అధికారులు నిబంధనలను రూపొందించడంలో కాస్త ఆచితూచి వ్యవహరించాల్సింది. తద్వారా విద్యావ్యవస్థ భవిష్యత్తుపై తీవ్ర ఆందోళన రేకెత్తిస్తున్నది. రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన జీవో 21, దానికి కొనసాగింపుగా వచ్చిన సవరణ జీవో 31ను నిశితంగా పరిశీలిస్తే, ఈ నియామక ప్రక్రియ అకడమిక్ ప్రతిభను అపహాస్యం చేస్తూ కేవలం పైరవీకారులకు మాత్రమే అనుకూలంగా ఉన్నదని నిరుద్యోగులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నిరుద్యోగుల ఆశలపై నీళ్లు చల్లేలా ఉన్న ఈ నిబంధనలు తక్షణమే సమీక్షించాల్సిన అవసరం ఉన్నది. విశ్వవిద్యాలయాల గ్రాంట్స్ కమిషన్ (యూజీసీ) నిబంధనల ప్రకారం దేశవ్యాప్తంగా అసిస్టెంట్ ప్రొఫెసర్ల నియామకాలు అత్యంత పారదర్శకంగా ఒకే ప్రామాణిక విధానంలో జరగాలి. సమాచార హక్కు చట్టం (ఆర్టీఐ) కింద యూజీసీ ఇచ్చిన అధికారిక సమాధానంలో కూడా ఈ నిబంధనలను రాష్ట్ర ప్రభుత్వాలు, విశ్వవిద్యాలయాలు కచ్చితంగా పాటించాలని స్పష్టంగా పేర్కొన్నది. అయినప్పటికీ అధికారులు ఆ జాతీయ స్థాయి మార్గదర్శకాలను పూర్తిగా బేఖాతరు చేస్తున్నారు. నియామకాల పరిశీలనకు తెలంగాణ ఉన్నత విద్యా మండలి (టీజీసీహెచ్ఈ) స్క్రూటినీ కమిటీని ఏర్పాటు చేయడమే యూజీసీ నిబంధనలకు పూర్తి విరుద్ధం. ఉన్నత విద్యలో అత్యంత కీలకమైన, కఠినమైన అర్హత డాక్టరేట్ (పీహెచ్‌డీ). ఏండ్ల తరబడి గ్రంథాలయాల్లో, ప్రయోగశాలల్లో శ్రమించి పీహెచ్‌డీ సాధించిన అభ్యర్థులకు పాత జీవో 21లో కేవలం 10 మార్కులు మాత్రమే కేటాయించి వారి పరిశోధనా కృషిని రాష్ట్ర ప్రభుత్వం దారుణంగా అవమానించింది. ఈ విమర్శల వెల్లువ నేపథ్యంలో సర్కార్ దిగివచ్చి జీవో 31 పేరుతో కొన్ని సవరణలు చేసినా, అది కేవలం కంటితుడుపు చర్యగానే మిగిలిపోయింది. యూజీసీ 2018 నిబంధనల్లోని టేబుల్ 3-ఏని ఇందులో చేర్చి, పీహెచ్‌డీకి గరిష్ఠంగా 30 మార్కులు, నెట్ లేదా జేఆర్ఎఫ్‌కు 7 మార్కులు, పరిశోధనలకు 10 మార్కులు కేటాయిస్తూ పార్ట్-ఏని 100 మార్కులకు సవరించారు. ఇక్కడి వరకు అభ్యర్థులకు కొంత న్యాయం జరిగినట్లే అనిపించినా, అసలు దగా అంతా ఇక్కడే మొదలైంది. అభ్యర్థి సాధించిన ఈ 100 మార్కుల అకడమిక్ స్కోర్‌ను టీజీసీహెచ్ఈ స్క్రూటినీ కమిటీ 50 మార్కులకు..అంటే 50 శాతం వెయిటేజీకి నిర్దాక్షిణ్యంగా కుదించడం విచారకరం. ఇది అభ్యర్థుల ప్రతిభను అణగదొక్కే కుట్రలో భాగమే. మిగిలిన 50 శాతం మార్కులను కేవలం అధికారులు, ఇంటర్వ్యూ బోర్డు సభ్యుల వ్యక్తిగత విచక్షణకు వదిలేయడమే ఈ ఎంపిక విధానంలో దాగివున్న అతిపెద్ద కుట్ర. డొమైన్ నాలెడ్జ్, టీచింగ్ స్కిల్స్ అసెస్మెంట్ పేరిట డెమోకు (పార్ట్-బీ) 30 మార్కులు, ఇంటర్వ్యూకు (పార్ట్-సీ) 20 మార్కులు కేటాయించారు. పార్ట్-బీలో పొందుపరిచిన నిబంధనలు చూస్తే ఎవరికైనా విస్మయం కలుగకమానదు. ఇందులో ఆహ్వానిత ఉపన్యాసాలకు అంటే ఇన్వైటెడ్ లెక్చర్స్ లేదా కీ-నోట్ స్పీకర్‌గా వ్యవహరించినందుకు 5 మార్కులు కేటాయించడం ఎంత అసంబద్ధంగా ఉన్నదో విధాన నిర్ణేతలు ఆలోచించాలి. కొత్తగా పీహెచ్‌డీ పూర్తి చేసి, చాలీచాలని వేతనాలతో బతుకులీడుస్తున్న పార్ట్‌టైమ్ లెక్చరర్ లేదా కాంట్రాక్ట్ అకడమిక్ కో-ఆర్డినేటర్‌ను ఎవరైనా జాతీయ, అంతర్జాతీయ సదస్సులకు గెస్ట్ లెక్చర్ ఇవ్వడానికి ఆహ్వానిస్తారా? విశ్వవిద్యాలయాల్లోని రెగ్యులర్ ప్రొఫెసర్లకే దక్కని ఈ అవకాశం నిరుద్యోగులకు ఎలా దక్కుతుంది? అంతేకాకుండా మూక్ కోర్సులు, స్వయం కంటెంట్ డెవలప్ చేయడానికి, ఇన్నోవేటివ్ పెడగాజీకి అదనపు మార్కులు కేటాయించారు. నిబంధనల ప్రకారం కాంట్రాక్ట్, నిరుద్యోగ అభ్యర్థులు అసలు ఇలాంటి మూక్స్ కోర్సులు రూపొందించడానికే అర్హులు కారు. అలాంటివారు విశ్వవిద్యాలయ స్థాయి కరిక్యులం ఎలా డిజైన్ చేస్తారు? ఇలాంటి అసాధ్యమైన అంశాలకు ఏకంగా 5 మార్కులు ఎలా కేటాయిస్తారు? ఇవన్నీ గమనిస్తే తమ అనుయాయులకు అక్రమంగా లబ్ధి చేకూర్చడానికి ఉద్దేశపూర్వకంగా చొప్పించిన నిబంధనలే అనే అనుమానాలు సర్వత్రా వ్యక్తమవుతున్నాయి. పార్ట్-బీలో డెమో అని ఒకసారి, పార్ట్-సీలో రీసెర్చ్ ప్రజెంటేషన్ అని మరోసారి...ఇలా ఒకే స్కిల్‌ను రెండుసార్లు ఎందుకు పరీక్షిస్తున్నారో అర్థం కావడం లేదు. ఒకే నైపుణ్యాన్ని రెండు పర్యాయాలు మూల్యాంకనం చేయడం వెనుక ఉన్న మర్మమేమిటో ఆ అధికారులకే తెలియాలి. నియామకాల్లో ఇంటర్వ్యూల పాత్రపై భారత అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు 1985లో 'అశోక్ కుమార్ యాదవ్ వర్సెస్ స్టేట్ ఆఫ్ హర్యానా' కేసులో చారిత్రాత్మక తీర్పునిచ్చింది. ఇంటర్వ్యూ లేదా వైవావోసీకి కేటాయించే మార్కులు ఎట్టిపరిస్థితుల్లోనూ మొత్తం మార్కుల్లో 12.2 శాతానికి మించకూడదని అత్యున్నత ధర్మాసనం స్పష్టంగా తేల్చిచెప్పింది. ఇంటర్వ్యూలకు అధిక మార్కులు కేటాయిస్తే, అది ఎంపిక ప్రక్రియను అధికారుల దయాదాక్షిణ్యాలపై ఆధారపడేలా చేస్తుందని, అత్యుత్తమ అకడమిక్ ప్రతిభ ఉన్న అభ్యర్థిని సైతం ఇంటర్వ్యూలో తక్కువ మార్కులు వేసి ఎంపిక కాకుండా కుట్ర చేయవచ్చని సుప్రీంకోర్టు ఆందోళన వ్యక్తం చేసింది. కొఠారి కమిషన్ సైతం ఇంటర్వ్యూ అనేది అభ్యర్థి ప్రతిభను అంచనా వేసే ఒక అదనపు పరీక్షగా మాత్రమే ఉండాలని సూచించింది. ఈ జాతీయ స్థాయి మార్గదర్శకాలను గాలికొదిలేసి తెలంగాణ ప్రభుత్వం డెమో, ఇంటర్వ్యూలకు కలిపి సగానికి సగం అంటే 50 శాతం వెయిటేజీ ఇవ్వడం సుప్రీంకోర్టు తీర్పును ధిక్కరించడమే కాదు, పరోక్షంగా ఆశ్రిత పక్షపాతానికి, రాజకీయ పైరవీలకు రాజమార్గం వేయడమే అవుతుంది. ఈ 50 మార్కులను కేవలం ఒక కమిటీ చేతిలో పెట్టడం రాజ్యాంగం కల్పించిన సమాన అవకాశాల హక్కును కాలరాయడమే. ఒక అభ్యర్థి తన జీవితకాలంలో రాత్రింబవళ్లు చదివి సాధించిన అకడమిక్ రికార్డుకు 50 మార్కులైతే, కేవలం అరగంటలో ముగిసే డెమో, ఇంటర్వ్యూలకు మరో 50 మార్కులు ఇవ్వడం విద్యాప్రమాణాల పాలిట మరణశాసనమే అవుతుంది. ప్రభుత్వం జీవో 31లోని 30+20 మార్కుల ఫార్ములాను, పార్ట్-బీలోని అసంబద్ధమైన నిబంధనలను పూర్తిగా ఉపసంహరించుకోవాలి. డెమో, ఇంటర్వ్యూల వెయిటేజీని సుప్రీంకోర్టు మార్గదర్శకాల ప్రకారం గరిష్ఠంగా 12 నుంచి 15 శాతానికి మాత్రమే పరిమితం చేయాలి. మిగిలిన 85 శాతం మార్కులను నేరుగా అభ్యర్థి అకడమిక్ మెరిట్ ఆధారంగానే కేటాయించాలి. ఏది ఏమైనా ఈ జీవోపై మరోసారి సమీక్షించి సరైన నిర్ణయం తీసుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు.

ఉగ్రవాదులకు పాస్‌పోర్టులు ఇవ్వడం కుదరదు

మొదటిపేజీ తరువాయి..

ఆగస్టు 2024లో బంగ్లాదేశ్ నుంచి పారిపోయి వచ్చిన హసీనా.. గత రెండున్నరేళ్లుగా భారత్‌లో ఆశ్రయం పొందుతున్న సంగతి తెలిసిందే. "ఆమె దేశం విడిచి పారిపోయారు... ఇప్పుడు కొత్త పాస్‌పోర్ట్‌తో తిరిగి రావడం గురించి ఇలాంటి నాటకాలు ఆడటానికి ఎలాంటి ఆస్కారం లేదు. ఆమె నిజంగానే దేశానికి తిరిగి రావాలనుకుంటే, దానికి నిర్దిష్టమైన న్యాయపరమైన ప్రక్రియ ఉంది. బంగ్లాదేశ్, భారత్ మధ్య అప్పగింత ఒప్పందం ఉంది. ఆ ఒప్పందం కింద తనను బంగ్లాదేశ్‌కు అప్పగించాలని ఆమె భారత ప్రభుత్వాన్ని కోరవచ్చు. అప్పుడు ఆమె తిరిగి వచ్చి, కోర్టు ముందు లొంగిపోయి తన శిక్షను అనుభవించవచ్చు" అని కబీర్ పేర్కొన్నారు. తనను అరెస్టు చేసి ఉరితీస్తారనే ఆందోళనలు ఉన్నప్పటికీ, వచ్చే నెలలో బంగ్లాదేశ్‌కు తిరిగి వస్తానని హసీనా ప్రకటనలు గుప్పిస్తున్న నేపథ్యంలో విదేశాంగ శాఖ ఈ వ్యాఖ్యలు చేసింది. 2024 ఆగస్టులో బంగ్లాదేశ్‌లో చెలరేగిన తీవ్ర నిరసనలు, విద్యార్థి ఉద్యమం హసీనా ప్రభుత్వాన్ని కూల్చివేశాయి. నిరసనకారులు ప్రధాని అధికారిక నివాసాన్ని ముట్టడించడంతో ఆమె దేశం విడిచి భారత్‌కు పారిపోయారు. 2024 జులై-ఆగస్టు మధ్య జరిగిన ఉద్యమంలో వందలాది మంది మరణానికి, వేలాది మంది గాయపడటానికి ఆమె ఇచ్చిన ఆదేశాలే కారణమని పేర్కొంటూ, బంగ్లాదేశ్ ప్రత్యేక ట్రిబ్యునల్ 2025లో హసీనాకు మరణశిక్ష ఖరారు చేసింది. పరారీలో ఉన్న నేరస్థుల నుంచి వచ్చే ఎలాంటి పాస్‌పోర్ట్ దరఖాస్తులను ప్రభుత్వం స్వీకరించదని కబీర్ స్పష్టం చేశారు. ఒప్పందం ప్రకారం దౌత్య, న్యాయపరమైన మార్గాల ద్వారానే హసీనాను బంగ్లాదేశ్‌కు తీసుకువచ్చి విచారణ జరుపుతామని చెప్పారు. అంతకుముందు, లండన్‌కు చెందిన తన లాయర్ల ద్వారా ఢిల్లీలోని బంగ్లాదేశ్ హైకమిషన్‌కు హసీనా పాస్‌పోర్ట్, జాతీయ గుర్తింపు కార్డు కోసం దరఖాస్తు చేసుకున్నట్లు రాయిటర్స్ నివేదించింది. 2024లోనే ముహమ్మద్ యూనస్ నేతృత్వంలోని తాత్కాలిక ప్రభుత్వం ఆమె పాస్‌పోర్ట్‌ను రద్దు చేసింది. "హసీనా పాస్‌పోర్ట్, ఎన్ఐడీ కార్డును తాత్కాలిక ప్రభుత్వం రద్దు చేసినందున, మా క్లయింట్‌కు కొత్త పాస్‌పోర్ట్, ఎన్ఐడీ కార్డు జారీ చేయడానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని కోరుతున్నాం" అని లండన్‌కు చెందిన మ్యాట్రిక్స్ ఛాంబర్స్ లాయర్లు బంగ్లాదేశ్ హైకమిషన్‌కు లేఖ రాశారు. అయితే, సదరు న్యాయ సంస్థ పంపి ఈ-మెయిల్‌లో హసీనా సంతకం గానీ, అధికారిక పత్రాలు గానీ లేకపోవడంతో ఆ దరఖాస్తు హసీనా తరఫున వచ్చినట్టు ధ్రువీకరించలేమని బంగ్లాదేశ్ ప్రభుత్వ వర్గాలు స్పష్టం చేశాయి.

66కే కిలో బియ్యం..

మొదటిపేజీ తరువాయి..

ధరలను నిర్ణయించింది. బీపీటీ, కేఎన్ఎం రకం బియ్యం కిలో రూ.66.. ఆర్ఎన్ఆర్, తెలంగాణ సోనా రకం రూ.74, హెచ్ఎంటీ, జేఎస్ఆర్ రకం బియ్యం రూ.79కు మించి విక్రయించకూడదని స్పష్టం చేసింది. నిర్ణయించిన ధరలకు మించి అమ్మకాలు జరిపితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించింది.రాష్ట్రంలో బియ్యం నిల్వలు సరిపడా ఉన్నాయని.. కొరత ఏర్పడిందంటూ వస్తున్న ప్రచారాన్ని నమ్మవద్దని పౌరసరఫరాల శాఖ ప్రజలకు సూచించింది. కొందరు దళారులు బియ్యం కొరత వస్తుందనే భయాన్ని సృష్టించి.. మార్కెట్‌లో ధరలు పెంచేందుకు ప్రయత్నిస్తున్నట్లు రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి వచ్చింది. ఈ పరిస్థితుల్లో సామాన్య, మధ్యతరగతి ప్రజలపై అదనపు భారం పడకుండా ధరల నియంత్రణకు చర్యలు చేపట్టింది. పౌరసరఫరాల శాఖ నిర్ణయించిన ధరల ప్రకారం.. బీపీటీ, కేఎన్ఎం కిలో గరిష్ట ధర రూ.66గా నిర్ణయించారు. ఆర్ఎన్ఆర్, తెలంగాణ సోనా కిలో గరిష్ట ధర రూ.74గా పేర్కొన్నారు. హెచ్ఎంటీ, జేఎస్ఆర్ కిలో గరిష్ట ధర రూ.79గా నిర్ణయించారు. ఈ ధరల పరిమితులను వ్యాపారులు తప్పనిసరిగా పాటించాలని అధికారులు స్పష్టం చేశారు. ప్రభుత్వం నిర్ణయించిన గరిష్ట ధరలకు మించి విక్రయాలు జరిపినా.. ఎమ్మార్పీని మార్చి అధిక ధరలకు అమ్మినా చర్యలు తప్పవని హెచ్చరించారు. బియ్యం బస్తాలపై ముద్రించిన ఎమ్మార్పీ వివరాలు స్పష్టంగా ఉండాలని సూచించారు. బియ్యం విక్రయాల్లో జరుగుతున్న అక్రమాలపై పౌరసరఫరాల శాఖ ప్రత్యేక నిఘా పెట్టింది. 25 కిలోల బస్తాపై 26 కిలోల స్టిక్కర్ వేసి విక్రయించడం.. అసలు ఎమ్మార్పీపై అధిక ధరలతో నకిలీ స్టిక్కర్లు అతికించడం వంటి మోసాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించింది. బియ్యాన్ని అక్రమంగా నిల్వ చేయడం, బ్లాక్ మార్కెటింగ్‌కు పాల్పడటం వంటి చర్యలను సహించబోమని స్పష్టం చేసింది. పదే పదే నిబంధనలు ఉల్లంఘించే వ్యాపారులపై పీడీ యాక్ట్ ప్రయోగించే అవకాశం ఉందని అధికారులు హెచ్చరించారు. అధిక ధరలకు బియ్యం విక్రయిస్తున్నట్లు గుర్తిస్తే సంబంధిత వ్యాపారులపై క్రిమినల్ కేసులు కూడా నమోదు చేస్తామని తెలిపారు. రిటైల్ వ్యాపారులకు బియ్యం సరఫరాలో ఇబ్బందులు తలెత్తకుండా ప్రభుత్వం మరో కీలక వెసులుబాటు కల్పించింది. ఇకపై రిటైలర్లు హోల్‌సేల్ వ్యాపారులపై ఆధారపడాల్సిన అవసరం లేదని.. నేరుగా రైస్ మిల్లర్ల నుంచే బియ్యం తెప్పించుకోవచ్చని పౌరసరఫరాల శాఖ వెల్లడించింది. ఎక్కడైనా బియ్యం స్టాక్ అందుబాటులో లేకపోతే సంబంధిత జిల్లా పౌరసరఫరాల అధికారులను సంప్రదించాలని సూచించింది. బియ్యం ధరల నియంత్రణ కోసం క్షేత్రస్థాయిలో తనిఖీలను ముమ్మరం చేయాలని అధికారులు నిర్ణయించారు. అక్టోబర్ 29వ తేదీ నుంచి నవంబర్ 5వ తేదీ వరకు ఎన్‌ఫోర్స్‌మెంట్ టాస్క్‌ఫోర్స్, లీగల్ మెట్రాలజీ శాఖలు సంయుక్తంగా రిటైల్, హోల్‌సేల్ దుకాణాల్లో తనిఖీలు నిర్వహించాయి. నిబంధనల ఉల్లంఘనలకు పాల్పడిన వారిపై కేసులు నమోదు చేసినట్లు అధికారులు వెల్లడించారు. బియ్యం ధరల విషయంలో వినియోగదారులు మోసపోకుండా ప్రత్యేక నిఘా కొనసాగుతుందని చీఫ్ రేషనింగ్ ఆఫీసర్ జి.వి. శ్యామ్ ప్రసాద్ లాల్ తెలిపారు. నిర్ణయించిన గరిష్ట ధరలకు మించి ఎవరైనా బియ్యం విక్రయిస్తే పౌరసరఫరాల శాఖకు ఫిర్యాదు చేయాలని ప్రజలకు సూచించారు. మార్కెట్‌లో కృత్రిమ కొరత సృష్టించి ధరలు పెంచే ప్రయత్నాలను అడ్డుకోవడమే లక్ష్యంగా ఈ చర్యలు చేపట్టినట్లు అధికారులు స్పష్టం చేశారు.

రాష్ట్రంలో జనవరి 25 నుంచి జనగణన..

మొదటిపేజీ తరువాయి..

స్వీయ జనగణన (సెల్ఫ్ ఎన్యుమరేషన్) చేసుకునే అవకాశం కల్పించారు. జనవరి 10వ తేదీ నుంచి 24వ తేదీ వరకు ఈ సెల్ఫ్ ఎన్యుమరేషన్ ప్రక్రియ కొనసాగనుంది.


ఈ సమయంలో ప్రజలు యాప్, వెబ్‌సైట్ ద్వారా తమ కుటుంబానికి సంబంధించిన వివరాలను స్వయంగా నమోదు చేసుకోవచ్చు. ఆ తర్వాత జనవరి 25వ తేదీ నుంచి ఇంటింటి సర్వే ప్రారంభమవుతుంది. జనగణన ప్రక్రియలో ప్రజల భాగస్వామ్యాన్ని పెంచేందుకు రాష్ట్ర ప్రభుత్వం స్వీయ జనగణనకు అవకాశం కల్పించింది. జనవరి 10వ తేదీ నుంచి 24వ తేదీ వరకు ప్రజలు ఆన్‌లైన్ విధానంలో తమ వివరాలను నమోదు చేసుకోవచ్చు. ఇందుకోసం ప్రత్యేకంగా అందుబాటులోకి వచ్చే యాప్, వెబ్‌సైట్‌ను వినియోగించుకోవాల్సి ఉంటుంది. ఈ విధానం ద్వారా కుటుంబ సభ్యులు తమ వివరాలను తామే నమోదు చేసుకునే వెసులుబాటు లభిస్తుంది. సెల్ఫ్ ఎన్యుమరేషన్ గడువు ముగిసిన తర్వాత జనవరి 25వ తేదీ నుంచి ఫిబ్రవరి 28వ తేదీ వరకు జనగణన సిబ్బంది ఇంటింటికీ వెళ్లి జనాభా వివరాలను సేకరిస్తారు. ఆన్‌లైన్‌లో వివరాలు నమోదు చేసుకున్న కుటుంబాల వివరాలను కూడా జనగణన ప్రక్రియలో భాగంగా పరిశీలించే అవకాశం ఉంటుంది. జనాభా లెక్కల సేకరణ పూర్తి అయిన తర్వాత వివరాల పరిశీలన, అవసరమైన సవరణల కోసం రివిజనల్ రౌండ్ నిర్వహించనున్నారు. 2027 మార్చి 1వ తేదీ నుంచి 5వ తేదీ వరకు ఈ ప్రక్రియ కొనసాగుతుంది. జనగణనకు సంబంధించి మార్చి 1వ తేదీ అర్ధరాత్రి 12 గంటలను ప్రామాణిక తేదీగా (రెఫరెన్స్ డేట్) నిర్ణయించారు. అంటే జనాభా వివరాలను లెక్కించేటప్పుడు ఈ తేదీని ప్రాతిపదికగా తీసుకుంటారు. కేంద్ర ప్రభుత్వం అక్టోబర్ 30వ తేదీన విడుదల చేసిన నోటిఫికేషన్‌కు అనుగుణంగా తెలంగాణ ప్రభుత్వం నవంబర్ 9వ తేదీన జీఓ జారీ చేసింది. రాష్ట్రంలోని అన్ని శాఖలు, జిల్లా కలెక్టర్లు, మున్సిపల్ కమిషనర్లు, జనగణన అధికారులకు ఈ ఉత్తర్వులను పంపించారు. జనగణన-2027లో భాగంగా తెలంగాణలో తొలి విడతలో ఇళ్ల జాబితా తయారీ, గృహ గణన ప్రక్రియను మే 11వ తేదీ నుంచి జూన్ 9వ తేదీ వరకు నిర్వహించారు. ఇప్పుడు రెండో విడతలో జనాభా లెక్కల సేకరణకు ఏర్పాట్లు చేస్తున్నారు. ఇందుకోసం సన్నాహక సమావేశాలు, సిబ్బంది నియామకం, శిక్షణ వంటి కార్యక్రమాలు ఇప్పటికే ప్రారంభం అయ్యాయి. జనగణన దేశంలోని జనాభా పరిస్థితి, కుటుంబాల వివరాలు, సామాజిక, ఆర్థిక అంశాలపై కీలక సమాచారాన్ని అందిస్తుంది. ప్రభుత్వ పథకాల రూపకల్పన, వనరుల కేటాయింపు, అభివృద్ధి ప్రణాళికలకు ఈ గణాంకాలు ఉపయోగపడతాయి. అందువల్ల జనగణన సిబ్బంది ఇంటికి వచ్చినప్పుడు ప్రజలు సరైన వివరాలు అందించడం, స్వీయ జనగణనకు సంబంధించిన అధికారిక మార్గదర్శకాలను అనుసరించడం కీలకం కానుంది.

హైదరాబాద్‌లో గ్లోబల్ కేపబిలిటీ సెంటర్

మొదటిపేజీ తరువాయి..

పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఈ కేంద్రాన్ని ప్రారంభించారు. రాబోయే ఐదు నుంచి ఏడేళ్లలో హైదరాబాద్‌లో 100 మిలియన్ అమెరికన్ డాలర్ల పెట్టుబడులు పెట్టాలని సంస్థ లక్ష్యంగా పెట్టుకుంది. ఈ విస్తరణ ద్వారా 275 మంది నిపుణులకు ఉద్యోగ అవకాశాలు లభించనున్నాయి. హైదరాబాద్ కేంద్రంగా డేటా ఇంటెలిజెన్స్ ప్లాట్‌ఫామ్‌తో పాటు స్వాష్ ఏఐ సామర్థ్యాలను కూడా సంస్థ అభివృద్ధి చేయనుంది. ప్రపంచవ్యాప్తంగా 39 దేశాల్లో 500కు పైగా ఎంటర్‌ప్రైజ్ సంస్థలకు స్వాష్‌బీఐ సేవలందిస్తోంది. కొత్త జీసీసీ ద్వారా అధునాతన సాంకేతిక పరిజ్ఞానం, ఏఐ ఆధారిత పరిష్కారాలు, బిజినెస్ అనలిటిక్స్ రంగాల్లో మరిన్ని అవకాశాలు అందుబాటులోకి రానున్నాయి. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ.. హైదరాబాద్‌లో ప్రస్తుతం 515కు పైగా గ్లోబల్ కేపబిలిటీ సెంటర్లు పనిచేస్తున్నాయని వెల్లడించారు. వీటిలో మూడు లక్షల మందికి పైగా నిపుణులు ఉపాధి పొందుతున్నారని పేర్కొన్నారు. గత ఏడాది దేశంలోనే అత్యధికంగా 70కు పైగా కొత్త జీసీసీలు హైదరాబాద్‌లో కార్యకలాపాలు ప్రారంభించాయని తెలిపారు. వచ్చే ఏడాదిలో మరో 100 జీసీసీలను నగరానికి తీసుకురావడమే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తోందన్నారు.జీసీసీలను సంప్రదాయ సేవలందించే కేంద్రాలుగా కాకుండా.. ప్రపంచ స్థాయి ఉత్పత్తుల రూపకల్పన, పరిశోధన, సాంకేతిక ఆవిష్కరణలకు వేదికలుగా అభివృద్ధి చేయడంపై ప్రభుత్వం దృష్టి సారించిందని మంత్రి వివరించారు. ఏఐ, డేటా అనలిటిక్స్, సైబర్ సెక్యూరిటీ, ప్రొడక్ట్ ఇంజినీరింగ్ వంటి కీలక రంగాల్లో హైదరాబాద్‌ను అంతర్జాతీయ స్థాయి కేంద్రంగా తీర్చిదిద్దేందుకు ప్రత్యేక ప్రోత్సాహకాలు, ప్రణాళికలతో ముందుకెళ్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి, స్వాష్‌బీఐ సీఈఓ నవీన్ మిగ్లానీ, సంస్థ ప్రెసిడెంట్, సీటీఓ కిరణ్ రెడ్డి పాశం తదితరులు పాల్గొన్నారు.

హైదరాబాద్‌లో దీపావళి జోష్



మొదటిపేజీ తరువాయి..

మొదలవుతుంది. మొదట్లో ఎక్కువగా ఉత్తర భారతీయులు దీనిని చేసేవారు. ప్రస్తుతం హైదరాబాద్‌లోని ప్రతి ఒక్కరూ తమ శక్తి మేరకు దీనిని పాటిస్తున్నారు. వారు లక్ష్మీదేవిని, ధన్వంతరిని పూజిస్తారు. ముఖ్యంగా బంగారం, వెండితో చేసిన చిన్న వస్తువులను కొనడానికి ఇష్టపడతారు. ఈ పండుగ సమయంలో ఇళ్లలోనే కాకుండా, నగరంలోని ప్రసిద్ధ స్వీట్ షాపుల వద్ద కిలోమీటర్ల మేరకు లైన్లు కనిపిస్తాయి. బాదం హల్వా, కాజు బర్ఫీలతో పాటు హైదరాబాద్ ప్రత్యేకత అయిన డబల్ కా మీఠాల ఘుమఘుమలు దీపావళికి సరికొత్త రుచిని ఇస్తాయి.చార్మినార్, అబిడ్స్, సిద్ది అంబర్ బజార్, బేగంబజార్, సికింద్రాబాద్, కోటి వంటి పాత, కొత్త నగరాల వ్యాపార కేంద్రాలలో దీపావళి రాత్రి జరిగే లక్ష్మీ పూజ అత్యంత వైభవంగా ఉంటుంది. ఉత్తర భారత వ్యాపారులైన మార్వాడీలు, గుజరాతీలు ఇక్కడ కొత్త ఖాతా పుస్తకాలను (అకౌంట్స్) ప్రారంభించే పూజలు ధంతేరస్ వేడుకలు ఎంతో భక్తిశ్రద్ధలతో జరుగుతాయి.

మరోవైపు టపాసులు పేలే సమయంలో ఎగిసిపడిన నిప్పురవ్వలు, రసాయనాల ధాటికి పలువురి కళ్లకు బలమైన గాయాలయ్యాయి. బాధితులు చికిత్స కోసం మెహదీపట్నంలోని ప్రముఖ ప్రభుత్వ సరోజినీ దేవి కంటి ఆసుపత్రికి భారీ సంఖ్యలో తరలివచ్చారు. ఆసుపత్రి వైద్యులు వెల్లడించిన అధికారిక వివరాల ప్రకారం.. నవంబర్ 9వ తేదీ ఉదయం 6 గంటల సమయానికి బాణసంచా ప్రమాదాల్లో కంటి గాయాలపాలైన మొత్తం 48 మంది ఆసుపత్రికి వచ్చి చేరారు. వీరిలో 38 మందికి స్వల్ప గాయాలు కావడంతో వారికి ప్రాథమిక చికిత్స అందించి అవుట్‌పేషెంట్లుగా ఇళ్లకు పంపించారు. అయితే, తీవ్రమైన కంటి గాయాలతో చూపు కోల్పోయే ప్రమాదంలో ఉన్న మరో 10 మందిని ఇన్‌పేషెంట్లుగా చేర్చుకుని ప్రత్యేక వార్డుల్లో అత్యవసర వైద్య సేవలు అందిస్తున్నారు. వీరిలో కొందరికి అత్యవసర శస్త్రచికిత్సలు కూడా నిర్వహించాల్సి ఉంటుందని వైద్యులు తెలిపారు. బాధితుల్లో చిన్నారులు, యువకులు, బాణసంచా పేలుళ్లను పక్కనుంచి చూస్తున్న సాధారణ పౌరులు కూడా ఉండటం విచారకరం. ఏటా దీపావళి సమయంలో కంటి గాయాల కేసులు పెరుగుతున్న నేపథ్యంలో, బాణసంచా కాల్చేటప్పుడు సురక్షిత దూరం పాటించాలని, రక్షణ కళ్లద్దాలు ధరించాలని వైద్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. కంటికి ఏదైనా గాయమైతే నలపడం గానీ, సొంత వైద్యం చేసుకోవడం గానీ చేయకుండా తక్షణమే నిపుణులైన కంటి వైద్యులను సంప్రదించాలని సూచించారు. రంగారెడ్డి జిల్లా మైలార్‌దేవ్‌పల్లి పీఎస్ పరిధిలోని మైలార్‌దేవ్‌పల్లి ఓల్డ్ విలేజ్‌లోని హనుమాన్ దేవాలయం సమీపంలో ఇళ్ల మధ్య ఏర్పాటు చేసిన డెకరేషన్ గోదాంలో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. గోదాంలో మంటలు వ్యాపించడంతో స్థానికులు ఆందోళనకు గురయ్యారు. సమాచారం అందుకున్న పోలీసులు, ఫైర్ సిబ్బంది హుటాహుటిన ఘటనా స్థలానికి చేరుకుని మంటలను అదుపు చేశారు. ఇళ్ల మధ్యలో డెకరేషన్ గోదాం ఏర్పాటు చేయడంపై స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. సికింద్రాబాద్ పరిధి బండిమెట్ మారుతి వీధిలోని 'సాయి బాలాజీ డిస్ట్రిబ్యూటర్ డ్రగ్ మార్ట్'లో భారీ అగ్నిప్రమాదం సంభవించింది. అగ్నిమాపక సిబ్బంది హుటాహుటిన ఘటనా స్థలానికి చేరుకొని మంటలను అదుపులోకి తీసుకొచ్చారు. దీంతో స్థానికులు ఊపిరి పీల్చుకున్నారు. ఆస్తి నష్టాన్ని ఇంకా అంచనా వేయాల్సి ఉంది. అగ్నిప్రమాదంపై విచారణ కొనసాగుతోందని అధికారులు తెలిపారు. కూకట్‌పల్లిలోని ఆస్బెస్టాస్ కాలనీలోనూ భారీ అగ్నిప్రమాదం చోటుచేసుకుంది.

రంగారెడ్డి కలెక్టర్‌కు 6 నెలల జైలుశిక్ష..

మొదటిపేజీ తరువాయి..

తీర్పు వెలువరించింది. రిజిస్ట్రేషన్ చట్టం-1908లోని సెక్షన్ 22-ఏ ప్రకారం నిషేధిత ఆస్తుల జాబితాలో ఉన్న కొన్ని భూములను తొలగించాలన్న వినతిని పరిశీలించడంలో కలెక్టర్ నిర్లక్ష్యం వహించడమే ఈ కేసుకు ప్రధాన కారణం. గతంలో తీసుకున్న నిర్ణయాల ఆధారంగా తమ భూములకు నో అబ్జెక్షన్ సర్టిఫికెట్లు ఇవ్వాలని బాధితులు కోరుతున్నారు. అయితే అదే ప్రాంతంలోని కొన్ని పక్క ప్లాట్లను నిషేధిత జాబితా నుంచి తొలగించినప్పటికీ.. తమ భూముల విషయంలో మాత్రం అధికారులు చర్యలు తీసుకోవడం లేదని వారు కోర్టును ఆశ్రయించారు. ఈ వ్యవహారంపై బాధితులు దాఖలు చేసిన రిట్ పిటిషన్‌ను విచారించిన హైకోర్టు 2025 ఆగస్టులో కీలక ఆదేశాలు జారీ చేసింది. బాధితులు సమర్పించిన వినతిని పరిశీలించి 60 రోజుల్లో తగిన నిర్ణయం తీసుకోవాలని అప్పటి రంగారెడ్డి జిల్లా కలెక్టర్‌ను ఆదేశించింది. అయితే గడువు ముగిసినా రంగారెడ్డి కలెక్టర్ నుంచి ఎలాంటి స్పందన రాలేదు. దీంతో బాధితులు గతేడాది అక్టోబర్ 15వ తేదీన కోర్టు ధిక్కరణ పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్ దాఖలైన తర్వాతే అధికారులు కదిలారు. బాధితులకు నోటీసులు జారీ చేసి.. ఈ ఏడాది ఫిబ్రవరి 26వ తేదీన వారి వినతిని తిరస్కరిస్తూ ఉత్తర్వులు ఇచ్చారు. అనంతరం కోర్టు మరోసారి పునఃపరిశీలించాలని ఆదేశించినప్పటికీ.. ఈ ఏడాది జులై 8వ తేదీన మరోసారి తిరస్కరణ ఉత్తర్వులు జారీ చేశారు. కోర్టు ఆదేశాలను అమలు చేయాల్సిన సమయంలో స్పందించకుండా.. ధిక్కరణ పిటిషన్ దాఖలైన తర్వాత మాత్రమే ప్రక్రియ చేపట్టడాన్ని ధర్మాసనం తీవ్రంగా తప్పుబట్టింది. రెవెన్యూ డివిజనల్ అధికారి (ఆర్డీఓ), తహసీల్దార్ నుంచి నివేదికలు తెప్పించుకున్నామని.. బాధితులతో విచారణ కూడా నిర్వహించామని కలెక్టర్ హైకోర్టుకు ఇచ్చిన వివరణలో పేర్కొన్నారు. అయితే కోర్టు పరిశీలించిన రికార్డుల్లో ఇందుకు సంబంధించిన వివరాలు సరిపోలలేదు. ఈ ఏడాది ఫిబ్రవరి 21వ తేదీన జరిగిన విచారణకు సంబంధించిన పత్రాల్లో ఆర్డీఓ, తహసీల్దార్, అధీకృత అధికారి సంతకాల కోసం కేటాయించిన చోట్ల ఖాళీగా ఉన్నట్లు ధర్మాసనం గుర్తించింది. అఫిడవిట్‌లో పేర్కొన్న వివరాలకు రికార్డుల్లో ఆధారాలు లేకపోవడంపై తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసింది.

భారీగా తగ్గిన క్యాన్సర్ మందుల ధరలు

మొదటిపేజీ తరువాయి..

అవసరం తగ్గనుంది. కొన్ని బ్రాండ్ల ఔషధాల ధరలు ఏకంగా 96.45 శాతం వరకు తగ్గడం విశేషం. ఈ ఒక్క నిర్ణయంతో దేశవ్యాప్తంగా వినియోగదారులకు ఏడాదికి సుమారు రూ.3,540 కోట్ల మేర డబ్బు ఆదా కానుంది. ఈరోజు నుంచి (నవంబర్ 9), 2026 నుంచి కొత్త ధరలు అమల్లోకి వచ్చాయి. రసాయనాలు, ఎరువుల మంత్రిత్వ శాఖ పరిధిలోని నేషనల్ ఫార్మాస్యూటికల్ ప్రైసింగ్ అథారిటీ ఈ నిర్ణయం తీసుకుంది. మొత్తం 137 క్యాన్సర్ నిరోధక ఔషధాల గరిష్ట రిటైల్ ధరలపై వాణిజ్య మార్జిన్లను పరిమితం చేసింది. ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖకు చెందిన డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ హెల్త్ సర్వీసెస్ ఏర్పాటు చేసిన నిపుణుల కమిటీ సిఫార్సుల ఆధారంగా ఈ చర్య చేపట్టింది. 2026 నవంబర్ 8 నాటికి 85 ఫార్మాస్యూటికల్ కంపెనీలు 121 రకాల క్యాన్సర్ మందులకు సంబంధించి 1,364 ఫార్ములేషన్ల సవరించిన ధరలను ప్రకటించాయి. వీటిలో 679 బ్రాండ్ల మందుల ధరలు 50 శాతానికి పైగా తగ్గాయి. గరిష్టంగా కొన్ని ఔషధాల ధరలు 96.45 శాతం వరకు తగ్గాయి. దీంతో గతంలో ఒక మందు కొనుగోలుకు భారీ మొత్తం చెల్లించాల్సి వచ్చిన రోగులకు ఇప్పుడు గణనీయంగా ఖర్చు తగ్గనుంది. క్యాన్సర్ చికిత్సలో మందుల ఖర్చు కుటుంబాలకు పెద్ద ఆర్థిక భారంగా ఉంటుంది. నెలల తరబడి చికిత్స తీసుకోవాల్సి రావడం, ఖరీదైన ఔషధాలను తరచూ కొనుగోలు చేయాల్సి రావడంతో పొదుపు చేసిన డబ్బు కూడా ఖర్చవుతోంది. ఇలాంటి పరిస్థితుల్లో కేంద్రం తీసుకున్న ఈ నిర్ణయం లక్షలాది కుటుంబాలకు ఉపయోగపడనుంది. ఫ్రీరాగా అంచనా ప్రకారం మందుల ధరల తగ్గింపుతో వినియోగదారులకు ఏడాదికి సుమారు రూ.3,540.38 కోట్ల మేర ఆదా అవుతుంది.

రష్యా-ఉక్రెయిన్ యుద్ధం ముగింపుకు భారత్ ప్రయత్నాలు

మొదటిపేజీ తరువాయి..

వొలోదిమిర్ జెలెన్‌స్కీతో ఫోన్‌లో మాట్లాడారు. అబుదాబిలో నవంబర్ 10, 11 తేదీల్లో జరగనున్న కీలక శాంతి చర్చలకు ముందు ఈ సంభాషణ చోటుచేసుకోవడం ప్రాధాన్యం సంతరించుకుంది. యుద్ధ పరిస్థితులు, శాంతి స్థాపనకు తీసుకోవాల్సిన చర్యలు, ఆహార భద్రత వంటి అంశాలపై ఇరువురు నేతలు చర్చించారు. శాంతియుత పరిష్కారానికి భారత్ తన వంతు సహకారం అందిస్తుందని మోదీ స్పష్టం చేశారు. రష్యా, ఉక్రెయిన్ మధ్య ఉద్రిక్తతలు తగ్గించేందుకు చర్చలు, దౌత్య మార్గాలే పరిష్కారమని భారత్ మొదటి నుంచి చెబుతోంది. తాజా ఫోన్ సంభాషణలోనూ ప్రధాని మోదీ ఇదే వైఖరిని పునరుద్ఘాటించారు. మానవతా దృక్పథంతో ఈ సంక్షోభానికి ముగింపు పలికే ప్రయత్నాలకు భారత్ మద్దతుగా ఉంటుందని జెలెన్‌స్కీకి భరోసా ఇచ్చారు. మరోవైపు యుద్ధ క్షేత్రంలో తాజా పరిస్థితులను ఉక్రెయిన్ అధ్యక్షుడు ప్రధానికి వివరించారు. శాంతి సాధనకు ఇతర దేశాల నాయకులతోనూ భారత్ చర్చలు కొనసాగించాలని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ ఫోన్ సంభాషణలో ఆహార భద్రత అంశం కూడా ప్రస్తావనకు వచ్చింది. నల్ల సముద్రం మీదుగా ధాన్యం ఎగుమతులను రష్యా అడ్డుకుంటోందని జెలెన్‌స్కీ పేర్కొన్నారు. సముద్ర మార్గాల్లో రవాణాకు ఆటంకాలు ఏర్పడటంతో ప్రపంచ ఆర్థిక వ్యవస్థతో పాటు వందల కోట్ల మంది ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆయన అన్నారు. ఈ సమస్యను పరిష్కరించేందుకు భారత్ ఆహార రవాణా మార్గాల ఏర్పాటులో మధ్యవర్తిత్వం చేసేందుకు సిద్ధంగా ఉందని తెలిపారు. ఈ ప్రయత్నాలు కొనసాగుతాయని ఆశిస్తున్నట్లు వెల్లడించారు. యుద్ధాన్ని ముగించేందుకు భారత్ తీసుకోగల చర్యలు, ఇతర దేశాల నేతలతో జరపాల్సిన చర్చలపైనా ఇరువురు అభిప్రాయాలు పంచుకున్నారు. యుద్ధ పరిస్థితులకే పరిమితం కాకుండా, భారత్-ఉక్రెయిన్ ద్వైపాక్షిక సంబంధాలను మరింత బలోపేతం చేసుకోవడంపైనా మోదీ, జెలెన్‌స్కీ మాట్లాడారు. ఇరు దేశాల ప్రజలకు ప్రయోజనం కలిగేలా వివిధ రంగాల్లో పరస్పర సహకారం, వాణిజ్య భాగస్వామ్యాన్ని ముందుకు తీసుకెళ్లేందుకు అంగీకరించారు. ఈ అంశాలతో పాటు ఇతర ద్వైపాక్షిక విషయాలపైనా ఇరు దేశాల అధికారులు సంప్రదింపులు కొనసాగించాలని నిర్ణయించారు.

2 లక్షలు లంచం తీసుకుంటూ పట్టుబడ్డ కీసర ఎస్ఐ

మొదటిపేజీ తరువాయి..

మరో ఎస్ఐ ఏసీబీ వలలో చిక్కడం తీవ్ర చర్చనీయాంశంగా మారింది. కీసర పోలీస్ స్టేషన్‌లో నమోదైన భూ మోసం, 498ఏ కేసుల్లో ఓ వ్యక్తి నిందితుడిగా ఉన్నాడు. ఈ 2 కేసులకు సంబంధించి త్వరగా చార్జిషీట్లు దాఖలు చేయాలని ఆయన ఎస్ఐ శ్రీనివాస్‌ను కోరినట్లు తెలుస్తోంది. అయితే చార్జిషీట్ల ప్రక్రియ వేగంగా పూర్తి చేయాలంటే రూ.2 లక్షలు ఇవ్వాలని ఎస్ఐ డిమాండ్ చేసినట్లు ఆరోపణలు ఉన్నాయి. లేదంటే చార్జిషీట్లు దాఖలు చేయడంలో జాప్యం జరుగుతుందని చెప్పినట్లు తెలుస్తోంది. దీంతో లంచం డిమాండ్‌తో విసిగిపోయిన బాధితుడు ఏసీబీ అధికారులను ఆశ్రయించాడు. బాధితుడి ఫిర్యాదుపై స్పందించిన అధికారులు పక్కా ప్రణాళికతో ట్రాప్ ఏర్పాటు చేశారు. సోమవారం కీసర పరిధిలోని శిల్పా లేఅవుట్ ప్రాంతంలో బాధితుడి నుంచి రూ.2 లక్షలు తీసుకుంటుండగా ఎస్ఐ శ్రీనివాస్‌ను ఏసీబీ అధికారులు రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. అనంతరం నగదును స్వాధీనం చేసుకుని తదుపరి విచారణ చేపట్టారు. ఈ వ్యవహారంపై చట్టపరమైన చర్యలు కొనసాగుతున్నాయి.కీసర పోలీస్ స్టేషన్‌లో అవినీతి ఆరోపణలు రావడం ఇదే తొలిసారి కాదు. గతంలో ఇదే స్టేషన్‌కు చెందిన సీఐ ఆంజనేయులు, ఎస్ఐ జ్ఞానేందర్‌రెడ్డి లంచం తీసుకుంటూ ఏసీబీ అధికారులకు పట్టుబడ్డారు. ఓ కేసులో స్టేషన్ బెయిల్ విషయంలో సీఐ ఆంజనేయులు బాధితుడి నుంచి రూ.10 లక్షలు డిమాండ్ చేసినట్లు ఆరోపణలు వచ్చాయి. ఆ తర్వాత రూ.5 లక్షలను ఎస్ఐ జ్ఞానేందర్‌రెడ్డి ద్వారా తీసుకునేలా వ్యవహరించినట్లు ఏసీబీ దర్యాప్తులో వెల్లడైంది.

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు



ఖానాపూర్ నవంబర్ 9 (ప్రజాజ్యోతి) : ఖానాపూర్ శాసనసభ్యులు వెడ్మ బొజ్జు పటేల్ ఆదేశాల మేరకు ఈరోజు ఖానాపూర్ లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆదివారం తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా జరిగింది అనంతరం ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్ల పంపిణీ చేయడం జరిగింది.

ఈ కార్యక్రమంలో నాయకులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రజలందరి సుఖశాంతులను కోరుకునే ముఖ్యమంత్రి గారు నిండు నూరేళ్లు ఆయువు ఆరోగ్యాలతో ఉండాలని తెలంగాణ రాష్ట్రానికి మరో రెండు దఫాలుగా ఆయన పాలన అందించాలని కోరారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల పట్టణ అధ్యక్షులు జంగిల్ శంకర్ గొర్రె గంగాధర్ తో పాటు జిల్లా ఉపాధ్యక్షులు రాజురా సత్యం కౌన్సిలర్ నిమ్మల రమేష్ జిల్లా నాయకులు దొనికి దయానంద్ అంకం రాజేందర్ జొన్నర శంకర్ మదిరే సత్యనారాయణ కడార్ల గంగ నరసయ్య దేవజీ రాజేశ్వర్ శ్రీనివాస్ రెడ్డినేత శ్యామ్ మైస శ్రీనివాస్ నయీమ్ జమాల్ కురిషి కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

పేదల సొంతింటి కల సాకారం చేయడమే ప్రభుత్వ లక్ష్యం

- ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు

- లబ్ధిదారుల కుటుంబాలతో కలిసి వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు, సురేఖమ్మ



మంచిర్యాల, 9, నవంబర్ (ప్రజాజ్యోతి) : పేదల సొంతింటి కల సాకారం చేయడమే ప్రభుత్వ లక్ష్యం అని ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు అన్నారు .ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తోందన్నారు. లబ్ధిదారులకు మంజూరైన ఆర్థిక సహాయాన్ని నేరుగా వారి బ్యాంకు ఖాతాల్లో జమ చేస్తూ పారదర్శకంగా పథకాన్ని అమలు చేస్తున్నట్లు తెలిపారు. నిరుపేద కుటుంబాలకు సొంతింటిని సమకూర్చడం ద్వారా వారి జీవితాల్లో భద్రత, స్థిరత్వం కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. అర్హులైన ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందేలా కృషి చేస్తున్నామని తెలిపారు.సొంతింటి కల సాకారమై కొత్త ఇంట్లో తొలి దీపావళి పండుగను జరుపుకుంటున్న నిరుపేద కుటుంబాల ఆనందంలో మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు, మాజీ డీసీసీ అధ్యక్షురాలు కొక్కిరాల సురేఖ ప్రేమ్ సాగర్ రావు భాగస్వాములయ్యారు. ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఆహ్వానం మేరకు వారి నూతన గృహాలకు వెళ్లి కుటుంబ సభ్యులతో కలిసి దీపావళి వేడుకల్లో పాల్గొని పండుగ సంతోషాన్ని పంచుకున్నారు. నక్క లావణ్య కుటుంబంతో సురేఖమ్మ దీపావళి వేడుకలు.. మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 37వ డివిజన్‌లో నక్క లావణ్య-మహేష్ దంపతులు నూతనంగా నిర్మించుకున్న ఇందిరమ్మ ఇంట్లో నిర్వహించిన దీపావళి వేడుకల్లో మాజీ డీసీసీ అధ్యక్షురాలు కొక్కిరాల సురేఖ పాల్గొన్నారు. ఈ సందర్భంగా లబ్ధిదారుల కుటుంబానికి నూతన వస్త్రాలు అందించి, టపాసులు కాల్చి పండుగ సంబరాల్లో పాలుపంచుకున్నారు. దశాబ్ద కాలంగా సొంతింటి కోసం ఎదురుచూస్తున్న తమకు ప్రజా పాలన ప్రభుత్వంలో ఇందిరమ్మ ఇల్లు మంజూరు కావడం ఎంతో ఆనందంగా ఉందని లావణ్య-మహేష్ దంపతులు సంతోషం వ్యక్తం చేశారు. తమ కొత్త ఇంట్లో తొలి దీపావళి వేడుకలను ఘనంగా జరుపుకోవడం అదృష్టంగా భావిస్తున్నామని తెలిపారు. నాలుగు కుటుంబాల ఇళ్లలో ఎమ్మెల్యే సందడి...హాజీపూర్ మండలంలోని రాంపూర్, దొనబండ గ్రామాల్లో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులైన జోగినపెల్లి స్వాతి-శ్రీనివాస్, గుడెల్లి చంద్రకళ-రమేష్, సిరిపురం మల్లేశ్వరి-గణేష్, కొత్త భాగ్యలక్ష్మి-గంగాధర్ దంపతుల నూతన గృహాల్లో నిర్వహించిన దీపావళి వేడుకల్లో ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా లబ్ధిదారులకు నూతన వస్త్రాలు అందించి, మిఠాయిలు తినిపించి, కుటుంబ సభ్యులతో కలిసి టపాసులు కాల్చారు. సొంతింటి కల నెరవేరి కొత్త ఇంట్లో తొలి పండుగ జరుపుకుంటున్న కుటుంబాలకు దీపావళి శుభాకాంక్షలు తెలిపారు. ముఖ్యమంత్రి జన్మదిన వేడుకలు...అనంతరం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకుని ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల కుటుంబాలతో కలిసి ఎమ్మెల్యే కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. మరోవైపు సురేఖమ్మ కూడా మంచిర్యాల నియోజకవర్గ ప్రజల తరపున ముఖ్యమంత్రికి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమాల్లో మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ ధర్ని మధుకర్, మార్కెట్ కమిటీ చైర్మన్ రామగిరి బానేష్, స్థానిక కార్పొరేటర్ ఖలీద్, ఇతర కార్పొరేటర్లు, జిల్లా పీడీ బన్సీలాల్, హాజీపూర్ ఎంపీడీఓ వెంకట కృష్ణారెడ్డి, సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఆదివాసీ సంస్కృతికి దండారి ఉత్సవాలు ప్రతీకలు!

గుస్సాడి వేడుకల్లో ఆదివాసీలతో కలిసి నృత్యం చేసిన ఎమ్మెల్యే అనిల్ జాదవ్





నేరడిగొండ నవంబర్ 09 (ప్రజాజ్యోతి) : ఆదివాసీల సంస్కృతి, సంప్రదాయాలు మరియు ఆచార వ్యవహారాలకు ప్రతీకగా నిలిచే దండారి (గుస్సాడి) ఉత్సవాలు ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ప్రత్యేకతను చాటిచెబుతున్నాయని బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ అన్నారు. నేరడిగొండ మండలంలోని గుత్పాల గ్రామంలో నిర్వహించిన సంప్రదాయ దండారి వేడుకల్లో సోమవారం ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.

ఈ సందర్భంగా గ్రామానికి చేరుకున్న ఎమ్మెల్యేకు గ్రామస్థులు, ఆదివాసీ పెద్దలు మరియు యువకులు సంప్రదాయ పద్ధతిలో ఘన స్వాగతం పలికారు. అనంతరం ఉత్సవాల్లో భాగముగా ఆదివాసీ కళాకారులు ప్రదర్శించిన గుస్సాడి, సంప్రదాయ నృత్యాలను ఆయన ఆసక్తిగా తిలకించారు. డప్పుల మోతలు, ఆటపాటల నడుమ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ సైతం ఆదివాసీలతో కలిసి నృత్యం చేస్తూ ఉత్సవాల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు.

సంస్కృతిని భావితరాలకు అందించాలి :

అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. తరతరాలుగా కొనసాగుతున్న దండారి ఉత్సవాల గొప్పతనాన్ని భావితరాలకు అందించాల్సిన బాధ్యత అందరిపైనా ఉందన్నారు. సంప్రదాయాలను గౌరవిస్తూ, ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్న గ్రామ పెద్దలను, ఆదివాసీ కళాకారులను ఆయన ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, ఆదివాసీ నాయకులు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, యువకులు మరియు గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

ఖానాపూర్‌లో ఘనంగా దీపావళి ధనలక్ష్మి పూజలు







టపాసులు సప్పులతో మారుమోగిన పట్టణం

ఖానాపూర్ నవంబర్ 8(ప్రజా జ్యోతి) : హైందవ సంప్రదాయంలో ముఖ్యమైన పండుగలో నరక సుర చతుర్థి దీపావళి పండగకు ప్రత్యేకత ఉంది నిర్మల్ జిల్లా ఖానాపూర్ పట్టణంలో దీపావళి సందర్భంగా వ్యాపార సంస్థల్లో వివిధ దుకాణాల్లో ధనలక్ష్మి పూజలు ఘనంగా నిర్వహించగా నరకాసుర వధ అనంతరం వచ్చే సంబరాన్ని టపాసులు పేల్చి జరుపుకున్న సందర్భాన్ని ఈరోజు వ్యాపార సంస్థల్లో పూజలు నిర్వహిస్తు టపాసులు మతాబులు పూలకుండీలు పేర్చడంతో పట్టణమంతా ఆ చప్పులతో మారుమోగింది తమ నిర్వహిస్తున్న వ్యాపార దుకాణాల్లోతో రంగులు రకరకాల పూల తో పాటు మెర్క్యూరీ విద్యుత్ లైట్లను అమర్చి ప్రాంతమంతా దివ్యమైన వెలుగులతో విరాజిల్లింది దీంతో ప్రతి వ్యాపార సంస్థల్లో ప్రత్యేక ధనలక్ష్మి పూజ నిర్వహించడంతో అర్చకులకు పురోహితులకు పండితులకు డిమాండ్ పెరిగింది శ్రద్ధలతో ధనలక్ష్మి పూజలు నిర్వహించి తమ తమ షాపుల్లో తీర్థ ప్రసాదాలను పంచి తమ భక్తిని చాటుకున్న దింతో పాటు ప్రతి ఇంటిలోనూ పెండ్లిలో జరిగిన కొత్తఅల్లులతో దీపావళి సందడి జరుగగా వారికి కట్న కానుకల క్రింద కొత్త బట్టలతోపాటు పెళ్లిలో బకాయిగా ఉన్న నగదు లేదా బంగారం ఇతరత్రా వాహనాలు కొత్త అల్లుళ్లకు బహుకరించారు ఈసారి దీపావళి నరక చతుర్థి తో పాటు ధరలక్ష్మీ పూజలు ఒకేరోజు రావడంతో మరింత సందడి నెలకొంది ఆదివారం పండగ రావడం వల్ల ఉపాధ్యాయ ఉద్యోగ కుటుంబాలను ఈ పండగ నిరత్సాహపరిచింది.

ఇందిరమ్మ ఇళ్లల్లో కాంగ్రెస్ నాయకుల దీపావళి సంబరాలు



దీపాలు వెలిగించి, స్వీట్లు పంచిన నాయకులు

నాయకులతో కలిసి మండలంలోని చర్లపల్లి గ్రామానికి చెందిన ఇందిరమ్మ ఇంటి లబ్ధిదారుడు నర్సింగోజు సుధారాణి శ్రీనివాస్ నివాసంలో,పొనకల్ సర్పంచ్ జక్కు సుష్మ భూమేష్ గ్రామపంచాయతీ పాలకవర్గం తో కలిసి పొనకల్ గ్రామానికి చెందిన ఐలవేని సత్య నర్సయ్య ల నివాసం లో పాల్గొని దీపాలు వెలిగించి,టపాసులు పేల్చి ఇందిరమ్మ ఇంటి లబ్ధిదారులతో దీపావళి వేడుకలు జరుపుకున్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం పేదల సొంత ఇంటి కలను ఇందిరమ్మ ఇళ్ల ద్వారా నెరవేరుస్తోందని, రాష్ట్రంలో ప్రతి పేద కుటుంబానికి సొంత ఇల్లు ఉండాలన్నదే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆశయమని నాయకులు తెలిపారు. దీపావళి పండుగ వెలుగులు ప్రతి కుటుంబంలో సంతోషం, శాంతి, అభివృద్ధిని తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి మహేష్ యాదవ్, పట్టణ అధ్యక్షుడు మంద రాజేష్ గ్రామ సర్పంచ్ రామటంకి రాజేష్,పొనకల్ ఉపసర్పంచ్ అప్పాల జలపతి,పంచాయతీ కార్యదర్శి రాహుల్ గుప్తా, వార్డు సభ్యులు మోసిన్ ఖాన్, దుమల్ల ప్రవీణ్, బందెల ప్రేమ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.



మారుమూల గ్రామీణ ప్రాంతాల ప్రజలకు మెరుగైన, సత్వర వైద్య సేవలు అందించడమే ప్రభుత్వ లక్ష్యం

- మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు

- రూ.20 లక్షలతో కొనుగోలు చేసిన రెండు అత్యాధునిక అంబులెన్సులు ప్రారంభం









మంచిర్యాల, 9, నవంబర్ (ప్రజాజ్యోతి) : మారుమూల గ్రామీణ ప్రాంతాల ప్రజలకు మెరుగైన, సత్వర వైద్య సేవలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు అన్నారు. అత్యవసర సమయాల్లో రోగులను త్వరితగతిన ఆసుపత్రులకు తరలించేందుకు ఈ అంబులెన్సులు ఎంతగానో ఉపయోగపడతాయన్నారు. మంచిర్యాల జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రికి జిల్లా ఖనిజ నిధి (డీఎంఎఫ్‌టీ) నుంచి రూ.20 లక్షల వ్యయంతో నూతనంగా కొనుగోలు చేసిన రెండు అత్యాధునిక అంబులెన్సులను ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు, జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్‌తో కలిసి సోమవారం పచ్చజెండా ఊపి ప్రారంభించారు. ఏడాదిలోగా మెరుగైన వైద్య సదుపాయాలు ఉంటాయని ఎమ్మెల్యే అన్నారు. మంచిర్యాల నియోజకవర్గంలో వైద్య సదుపాయాలను వేగంగా మెరుగుపరుస్తున్నామని ఎమ్మెల్యే తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో అత్యాధునిక వెంటిలేటర్లు, ఇతర వైద్య పరికరాలను అందుబాటులోకి తీసుకొస్తున్నామని చెప్పారు. స్థానిక ప్రజలు అత్యవసర వైద్యం కోసం సుదూర ప్రాంతాలకు వెళ్లాల్సిన అవసరం లేకుండా రాబోయే ఏడాదిలోగా సంపూర్ణ వైద్య సదుపాయాలు కల్పిస్తామని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ దర్ని మధుకర్, డిప్యూటీ మేయర్ సల్ల రమ్య మహేష్, మార్కెట్ కమిటీ చైర్మన్ రామగిరి బానేష్, నగర పాలక కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, కార్పొరేటర్ తూముల నరేష్, పలువురు కార్పొరేటర్లు, కో-ఆప్షన్ సభ్యులు, ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా సీఎం రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు

- మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు

- మాజీ డీసీసీ అధ్యక్షురాలు కొక్కిరాల సురేఖ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి సంబరాలు



మంచిర్యాల, 9, నవంబర్ (ప్రజాజ్యోతి) : తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలను మంచిర్యాల పట్టణంలో ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని ఎమ్మెల్యే నివాసంలో మంచిర్యాల శాసనసభ్యులు కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు, మంచిర్యాల జిల్లా మాజీ డీసీసీ అధ్యక్షురాలు కొక్కిరాల సురేఖ ప్రేమ్ సాగర్ రావు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తల సమక్షంలో కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి, ప్రజా సంక్షేమమే లక్ష్యంగా నిరంతరం కృషి చేస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి మంచిర్యాల నియోజకవర్గ ప్రజల తరఫున హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ప్రజా పాలనలో తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తూ, ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పాలన అందిస్తున్న ముఖ్యమంత్రి ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో నిండు నూరేళ్లు జీవించాలని, రాష్ట్రానికి మరోసారి ముఖ్యమంత్రిగా సేవలందించాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షిస్తున్నట్లు తెలిపారు.

ఈ కార్యక్రమంలో టీపీసీసీ ఉపాధ్యక్షులు చిట్ల సత్యనారాయణ, మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ ధర్ని మధుకర్, కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, కార్పొరేటర్ తూముల నరేష్, మంచిర్యాల మార్కెట్ కమిటీ చైర్మన్ రామగిరి బానేష్, జిల్లా ఐఎన్‌టీయూసీ అధ్యక్షులు పూదరి తిరుపతి, జిల్లా ఓబీసీ చైర్మన్ వొడ్డె రాజమౌళి, కార్పొరేటర్లు, కో-ఆప్షన్ సభ్యులు, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, సింగిల్ విండో డైరెక్టర్లు, కాంగ్రెస్ నాయకులు, మహిళా నాయకురాళ్లు, యువజన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



యువత ఉన్నత ఉద్యోగాలు సాధించాలి.. బలరాం జాదవ్ ఆకాంక్ష



నేరడిగొండ, నవంబర్ 09(ప్రజాజ్యోతి) : మండల కేంద్రంలోని పబ్లిక్ గ్రంథాలయానికి గ్రామీణ విద్యార్థులు, యువత ప్రయోజనం కోసం పోటీ పరీక్షలకు ఉపయోగపడే విలువైన పుస్తకాలను రాష్ట్ర అధ్యాపకుల సంఘం ప్రధాన కార్యదర్శి బలరాం జాదవ్ అందజేశారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామీణ ప్రాంత యువతలో పోటీ పరీక్షలపై అవగాహన పెంపొందించడంతో పాటు, వారు స్వశక్తితో ఉన్నత ఉద్యోగాలు సాధించేందుకు తగిన విద్యా వనరులు గ్రంథాలయంలో అందుబాటులో ఉండాలనే ఉద్దేశంతోనే ఈ పుస్తకాలను సమకూర్చినట్లు తెలిపారు. రాబోయే ప్రభుత్వ ఉద్యోగ నోటిఫికేషన్లలో నేరడిగొండ ప్రాంత యువత అధిక సంఖ్యలో విజయం సాధించి, తమ తల్లిదండ్రుల కలలను, లక్ష్యాలను నెరవేర్చుకోవాలని ఆయన ఆకాంక్షించారు. నేటి యువతకు సరైన విద్యా వనరులు అందించి, వారి ఉజ్వల భవిష్యత్తుకు బాటలు వేయడమే తన ప్రధాన లక్ష్యమని బలరాం జాదవ్ పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు నరేష్, జ్యోతిరామ్, గ్రంథపాలకులు శ్రీకాంత్, స్వామి, జగన్ తో పాటు పలువురు యువకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

డిసిసి ఉపాధ్యక్షునికి కాలనీవాసుల ఘన సన్మానం

- సిసి రోడ్లు, డ్రైనేజీలు పూర్తి చేస్తా

- కౌన్సిలర్ రాజుర సత్యం



ఖానాపూర్ నవంబర్ 9 (ప్రజా జ్యోతి) : నిర్మల్ జిల్లా ఖానాపూర్ మున్సిపాలిటీ 11వ వార్డు కౌన్సిలర్, మాజీ మున్సిపల్ చైర్మన్, డిసిసి ఉపాధ్యక్షులు రాజుర సత్యం, శైలజ దంపతులను 11వ వార్డు కాలనీవాసులు ఆదివారం ఘనంగా సన్మానించారు. సుమారు మూడు కోట్ల రూపాయలతో కాలనీలో అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్న నేపథ్యంలో కాలనీవాసులు సత్యం దంపతులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ సత్యం మాట్లాడుతూ ఖానాపూర్ ఎమ్మెల్యే వెడమ బొజ్జు పటేల్ సహకారంతో సుమారు మూడు కోట్ల రూపాయల నిధులు మంజూరు చేశారని, వాటిని కాలనీలో ఎక్కడ ఎలాంటి సమస్య ఉన్న తీరుస్తానని కాలనీవాసులకు హామీ ఇచ్చారు. కాలనీ కంటి వైద్య సహాయకురాలు చిత్రలతా రెడ్డిమల్ల మాట్లాడుతూ కాలనీలో సిసి రోడ్ల నిర్మాణంతో మురుగునీరు, దోమల, పందుల బెడద తీరిందని అహర్నిశలు ప్రజల సేవ కోసం ముందుంటున్న కౌన్సిలర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో కాలనీవాసులు సీనియర్ జర్నలిస్టు, కంటి వైద్య సహాయకులు రెడ్డిమల్ల యేసుదాస్, మేస్త్రి చంద్రయ్య, సాగర్, క్రాంతి కుమార్, విశ్రాంత ఉపాధ్యాయులు వెంకటరమణ, అల్ హజ్, ప్రసన్న, సుమా, శంకరమ్మ, తదితరులు ఉన్నారు.

సాగునీరు విడుదల చేయాలని తపాలాపూర్ రైతుల రాస్తారోకో

ఇరువైపుల భారీగా నిలిచిపోయిన వాహనాలు



జన్నారం, నవంబర్ 9 (ప్రజాజ్యోతి) : కడం ప్రాజెక్టు నుండి చివరి ఆయకట్టు వరకు సాగునీటిని విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ మండలంలోని తపాలపూర్ గ్రామ రైతులు సోమవారం ప్రధాన రహదారిపై రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కొద్ది రోజుల్లో పంట చేతికొచ్చే సమయంలో కడెం ప్రాజెక్టు నుండి సాగునీటిని ఆపివేయడం వలన పంటలు ఎండిపోతున్నాయని,ఇప్పటికే అప్పులు చేసి పంట పెట్టుబడి పెట్టి సాగు చేసిన పంటలు చేతికొచ్చే సమయంలో నీరందకపోతే తీవ్రంగా నష్టపోతామని ఆవేదన వ్యక్తంచేశారు.కావున పంటలు ఎండిపోకుండా కడం ప్రాజెక్టు నుండి చివరి ఆయకట్టు వరకు సాగునీటిని విడుదల చేయాలని, లేనియెడల ఊరుకునేది లేదని హెచ్చరించారు. రాస్తారోకో చేయడం వలన ప్రధాన రహదారికి ఇరువైపులా భారీగా వాహనాలు నిలిచిపోయాయి. దీంతో వాహనదారులు, ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. సమాచారం అందుకున్న మంచిర్యాల జిల్లా ఏసిపి ప్రకాష్ ఎస్సై ఉదయ్ కిరణ్ తో కలిసి అక్కడికి చేరుకొని రైతులతో మాట్లాడి వారిని సముదాయించడంతో వారు రాస్తారోకో విరమించుకున్నారు. ఈ రాస్తారోకోలో కమ్మల విజయధర్మ, నైనాల తిరుపతి, సుశీల, గ్రామ రైతులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

మఖ్తల్ రూపురేఖలు మార్చేలా సమగ్ర అభివృద్ధి కార్యచరణ

మఖ్తల్ లో కొనసాగుతున్న పలు అభివృద్ధి పనులను పరిశీలించిన మంత్రి వాకిటి శ్రీహరి

మఖ్తల్ నియోజకవర్గ ప్రతినిధి, నవంబర్ 09 (ప్రజా జ్యోతి):



మఖ్తల్ నియోజకవర్గ రూపురేఖలను మార్చేందుకు సమగ్ర అభివృద్ధి కార్యచరణ వేగవంతంగా కొనసాగుతుందని మంత్రి వాకిటి శ్రీహరి అన్నారు. సోమవారం నారాయణపేట జిల్లా మఖ్తల్ మున్సిపాలిటీ తో పాటు వివిధ గ్రామాలలో కొనసాగుతున్న పలు అభివృద్ధి పనులను మంత్రి వాకిటి శ్రీహరి అధికారులతో కలిసి పరిశీలించారు. మఖ్తల్ మున్సిపాలిటీ పరిధిలోని 3వ వార్డులో కేశవ నగర్ నుంచి దండు వరకు 2.5 కోట్ల వ్యయంతో చేపడుతున్న రహదారి, వంతెన నిర్మాణ పనులను మంత్రి వాకిటి శ్రీహరి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. పనుల పురోగతిని అధికారులను అడిగి తెలుసుకుని, నిర్మాణ పనులు నాణ్యతా ప్రమాణాలకు అనుగుణంగా చేపట్టాలని, నిర్దిత సమయంలో పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని కాంట్రాక్టర్లకు అధికారులకు మంత్రి సూచించారు. మఖ్తల్ పట్టణాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడమే తన లక్ష్యమని మంత్రి స్పష్టం చేశారు.





ప్రజల రోజువారీ ప్రయాణాలకు ఇబ్బందులు లేకుండా రహదారుల అభివృద్ధి, డ్రైనేజీ వ్యవస్థ బలోపేతం, తాగునీరు, విద్యుత్ వంటి మౌలిక సదుపాయాల కల్పనకు ప్రాధాన్యత ఇస్తున్నట్లు తెలిపారు. మఖ్తల్ పట్టణ అభివృద్ధే లక్ష్యంగా ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు కల్పించేందుకు ప్రత్యేక దృష్టి దృష్టి సారిస్తున్నామని మంత్రి అన్నారు. గతంలో ఎన్నో ఏళ్లుగా పరిష్కారానికి నోచుకోని సమస్యలను ఒక్కొక్కటిగా గుర్తించి అభివృద్ధి పనులు చేపడుతున్నామని పేర్కొన్నారు. పట్టణంలోని ప్రతి వార్డుకు సమాన ప్రాధాన్యత నిస్తూ, ప్రజల అవసరాలకు అనుగుణంగా నిధులు కేటాయించి పనులు చేపడుతున్నట్లు మంత్రి వెల్లడించారు.

మఖ్తల్ రూపురేఖలు మార్చేలా సమగ్ర అభివృద్ధి కార్యక్రమాలు కొనసాగుతాయని, అభివృద్ధి విషయంలో ఎక్కడా రాజీ పడకుండా ప్రజలకు ఇచ్చిన హామీలను కార్యరూపంలోకి తీసుకొస్తామని మంత్రి వాకిటి శ్రీహరి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ వాకిటి మానస హనుమంతు,వార్డు కౌన్సిలర్ కరెం మహేష్, గొల్లపల్లి సర్పంచ్ సూర్యకుమార్, డి.ఈ ఉపేందర్ రెడ్డి, కాంట్రాక్టర్ మధుసూదన్ రెడ్డి, రైతులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

గ్రామాభివృద్ధి పనుల్లో అక్రమాలపై విచారణ జరపాలి!

కలెక్టర్‌కు కాశీనగర్ గ్రామస్థుడి ఫిర్యాదు

వనపర్తి, నవంబరు 9 (ప్రజాజ్యోతి): గ్రామ అభివృద్ధి పనులు, రక్షిత మంచినీటి పథకం నిధుల వినియోగంలో అవకతవకలు జరిగాయని ఆరోపిస్తూ వనపర్తి మండలం కాశీనగర్



గ్రామానికి చెందిన రేపల్లి రాములు సోమవారం ప్రజావాణిలో జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) ఖీమ్యా నాయక్‌కు ఫిర్యాదు చేశారు. గ్రామంలో చేపట్టిన పనులకు సంబంధించి వాస్తవంగా చేసిన పనుల కంటే అధిక మొత్తంలో బిల్లులు చూపించి నిధులు డ్రా చేసినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. ఇటీవల రూ.1,02,854 నిధులు డ్రా చేయడంతో పాటు బస్టాండ్ సమీపంలో, తండాలో గుంతల రోడ్లకు మట్టి వేసినట్లు రికార్డుల్లో చూపించారని ఆరోపించారు. రక్షిత మంచినీటి పథకం నిధుల వినియోగంతోపాటు నిబంధనలకు విరుద్ధంగా మతపరమైన నిర్మాణానికి ప్రభుత్వ నిధులు ఖర్చు చేసినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ వ్యవహారంపై పనుల కొలతలు, బిల్లులు, చెల్లింపుల వివరాలను పరిశీలించి సమగ్ర విచారణ చేపట్టాలని, అవకతవకలు నిర్ధారణ అయితే బాధ్యులపై చర్యలు తీసుకోవాలని రాములు కలెక్టర్‌ను కోరారు.

ప్రజావాణి ఫిర్యాదులను ఎప్పటికప్పుడు పరిష్కరించాలి: అదనపు కలెక్టర్ నర్సింగరావు

ప్రజావాణికి 28 ఫిర్యాదులు

గద్వాల నవంబర్ 09(ప్రజా జ్యోతి ప్రతినిధి):
ప్రజావాణిలో ప్రజల నుంచి అందిన ఫిర్యాదులను పెండింగ్‌లో ఉంచకుండా ఎప్పటికప్పుడు పరిష్కరించాలని అదనపు కలెక్టర్ నర్సింగరావు అధికారులను ఆదేశించారు.సోమవారం ఐడీఓసీ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అదనపు



కలెక్టర్ ప్రజల నుంచి వినతులు,ఫిర్యాదులను స్వీకరించారు.ఈ సందర్భంగా వివిధ శాఖలకు సంబంధించి మొత్తం 28 ఫిర్యాదులు అందినట్లు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,జిల్లా స్థాయితో పాటు మండల,డివిజన్ స్థాయిలో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాల్లో అందిన ఫిర్యాదులను కూడా ఎప్పటికప్పుడు పరిష్కరించాలని సూచించారు.ప్రజావాణి ఫిర్యాదుల పరిష్కారంపై రాష్ట్రస్థాయిలోనూ పర్యవేక్షణ జరుగుతున్నందున సంబంధిత శాఖల అధికారులు నిర్లక్ష్యం వహించకుండా,బాధ్యతాయుతంగా వ్యవహరించాలని అన్నారు.ప్రతి ఫిర్యాదును క్షుణ్ణంగా పరిశీలించి,బాధితులకు న్యాయం జరిగేలా చిత్తశుద్ధితో పనిచేయాలని అధికారులను ఆదేశించారు.

పెద్ద చింతరేవుల ఆంజనేయ స్వామి ఆలయంలో వైభవంగా ప్రత్యేక అభిషేక పూజలు

ఆశ్వీయుజ అమావాస్య సందర్భంగా వేలాదిగా తరలివచ్చిన భక్తులు
భక్తులకు అన్నప్రసాదం పంపిణీ చేసిన పెద్ద చింతరేవుల అన్నప్రసాద ట్రస్ట్

గద్వాల నవంబర్ 09(ప్రజా జ్యోతి ప్రతినిధి):



జోగులాంబ గద్వాల జిల్లా ధరూర్ మండల పరిధిలోని పెద్ద చింతరేవుల గ్రామంలో కొలువు దీరిన 15వ,శతాబ్దపు శ్రీ ఆంజనేయ స్వామి ఆలయంలో ఆశ్వీయుజ అమావాస్య సందర్భంగా సోమవారం ప్రత్యేక పూజా కార్యక్రమాలు వైభవంగా నిర్వహించారు.ఈ సందర్భంగా బ్రహ్మ ముహూర్తంలో స్వామివారికి పంచామృత అభిషేకం, అకుపూజ తదితర ప్రత్యేక పూజలను నిర్వహించినట్లు ఆలయ ప్రధాన అర్చకులు ఆద్య చక్రవర్తి కేశవాచార్యులు తెలిపారు.ఈ పర్వదినాన్ని పురస్కరించుకుని వివిధ ప్రాంతాల నుంచి వేలాదిగా భక్తులు తరలివచ్చి స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు.స్వామివారిని దర్శించుకున్న భక్తులకు పెద్ద చింతరేవుల అన్నప్రసాద ట్రస్ట్ ఆధ్వర్యంలో అన్నప్రసాదాన్ని



పంపిణీ చేశారు.భక్తులు దాసంగం రూపంలో భక్తిశ్రద్ధలతో అన్నప్రసాదాన్ని స్వామివారికి సమర్పించారు.వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు తమ వాహనాలకు ప్రత్యేక పూజలు చేయించుకున్నారు.ఆలయ ప్రాంగణంలో భక్తులు భజనలు,కీర్తనలు ఆలపిస్తూ ఆధ్యాత్మిక వాతావరణాన్ని నెలకొల్పారు.కర్ణాటక ప్రాంతం నుంచి వచ్చిన భక్తులు,భజన మండలి సభ్యులు ప్రత్యేక భజనలు నిర్వహించారు.రాత్రి వేళలోనూ పలువురు భక్తులు స్వామివారి సన్నిధిలోనే బస చేశారు.ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు ఆద్య వామనాచారి,ఆద్య కిష్టాచారి,ఆద్య మద్వాచారితో పాటు పెద్ద చింతరేవుల అన్నప్రసాద ట్రస్ట్ సభ్యులు,వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు,మహిళలు, చిన్నారులు వేలాదిగా పాల్గొన్నారు.

రైతుల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం: మంత్రి వాకిటి శ్రీహరి

మఖ్తల్ నుంచి కొడంగల్ రైతు మేళాకు భారీగా తరలిన రైతులు

జెండా ఊపి రైతు మేళాకు బస్సులను ప్రారంభించిన మంత్రి

మఖ్తల్ నియోజకవర్గ ప్రతినిధి,నవంబర్ 09 (ప్రజా జ్యోతి):
రైతుల సంక్షేమం, వ్యవసాయ రంగ అభివృద్ధే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తోందని చాటిచెప్పేలా కొడంగల్‌లో ఈరోజు





సాయంత్రం నిర్వహిస్తున్న మెగా రైతు మేళాకు మఖ్తల్ నియోజకవర్గం నుంచి రైతులు భారీ సంఖ్యలో తరలివెళ్లారు. రైతుల ప్రయోజనాలకు ప్రభుత్వం పెద్దపీట వేస్తూ నిర్వహిస్తున్న ఈ కార్యక్రమంలో పాల్గొనేందుకు బయలుదేరిన రైతుల బస్సులను లింగంపల్లి గ్రామం నుంచి రాష్ట్ర క్రీడా శాఖ మంత్రి వాకిటి శ్రీహరి జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి రైతులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ, రైతుల సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన ప్రాధాన్యత అని పేర్కొన్నారు. రైతులకు అండగా నిలవడం, వారి కష్టాలను తగ్గించడం, వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చడం ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. రైతుల సమస్యలను పరిష్కరించడంతో పాటు సాగుకు అవసరమైన వసతులు, సంక్షేమ పథకాలను సమర్థవంతంగా అమలు చేసేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. రైతు బాగుంటేనే రాష్ట్రం బాగుంటుందని భావిస్తున్న ప్రజా ప్రభుత్వం రైతుల అభ్యున్నతి కోసం నిరంతరం కృషి చేస్తోందని పేర్కొన్నారు. మెగా రైతు మేళా ద్వారా రైతులకు వ్యవసాయ రంగంలో వస్తున్న నూతన మార్పులు, ఆధునిక సాగు విధానాలు, ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలపై అవగాహన కలుగుతుందని తెలిపారు.
రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలకు మద్దతుగా మక్తల్ నియోజకవర్గం నుంచి రైతులు పెద్దఎత్తున తరలిరావడం పట్ల మంత్రి సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మఖ్తల్ మండల అధ్యక్షులు ఈడ్డి శ్రీనివాస్ గౌడ్, మున్సిపల్ చైర్ పర్సన్ వాకిటి మానస హనుమంతు,జిల్లా సర్పంచుల సంఘం అధ్యక్షులు కలాల్ రాజేందర్ గౌడ్,మాగనూరు మండల అధ్యక్షులు శివరాం రెడ్డి, గొల్లపల్లి గ్రామ సర్పంచ్ సూర్య కుమార్, వివిధ గ్రామాల సర్పంచులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు బాలచందర్ రెడ్డి, విష్ణువర్ధన్ రెడ్డి, చెన్నయ్య గౌడ్, వాకిటి శ్యామ్, కల్లూరి గోవర్ధన్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, వివిధ గ్రామాల రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

ఇందిరమ్మ ఇంటిలో మంత్రి వాకిటి శ్రీహరి దీపావళి వేడుకలు

గత పదేళ్లలో బిఆర్ఎస్ ఒక్క పేదోడికి ఇల్లు ఇవ్వలేదు

పేదోడి సొంతింటి కలను సాకారం చేయడమే ప్రజా ప్రభుత్వం లక్ష్యం: మంత్రి

మఖ్తల్ నియోజకవర్గ ప్రతినిధి,నవంబర్ 09 (ప్రజా జ్యోతి):
దీపావళి పండగ పర్వదినాన్ని పురస్కరించుకుని మా ఇందిరమ్మ ఇంట్లో దీపావళి కార్యక్రమంలో భాగంగా మఖ్తల్ మున్సిపాలిటీ లోని 8వ వార్డు బాబు జగ్జీవన్ రావు కాలనీలో సత్తెమ్మ–విష్ణు





దంపతుల నూతన ఇందిరమ్మ ఇంటిని రాష్ట్ర పశుసంవర్ధక మత్స్య క్రీడల యువజన సర్వీసుల శాఖ మంత్రి వాకిటి శ్రీహరి ప్రారంభించి ఇందిరమ్మ ఇంటి లబ్ధిదారుల కుటుంబసభ్యులతో పాటు వార్డు కౌన్సిలర్ జట్ల అనిత కలిసి దీపావళి వేడుకలను జరుపుకున్నారు. అనంతరం ఇందిరమ్మ లబ్ధిదారుల కుటుంబాలకు కానుకను అందజేసి మంత్రి వాకిటి శ్రీహరి దీపావళి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. మంత్రి వారి ఇంట్లో వారితో పాటు నేలపై కూర్చొని కుటుంబ సభ్యులతో, వార్డు ప్రజలతో కాసేపు ముచ్చాపాటీగా మాట్లాడుతూ వారితో మమేకమయ్యారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ పేదల సొంతింటి కలను సాకారం చేయడమే ఇందిరమ్మ ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే ఈ కాలనీలో విద్యుత్ దీపాలు, మంచినీటి వసతి తదితర మౌలిక సదుపాయాలు కల్పించినట్లు గుర్తు చేశారు. పేదల జీవన ప్రమాణాలు మెరుగుపడేలా ఇందిరమ్మ ప్రభుత్వం సంక్షేమం, అభివృద్ధికి సమాన ప్రాధాన్యతనిస్తూ ముందుకు సాగుతోందన్నారు. గత బీఆర్ఎస్ హయాంలో నాలుగు లక్షల చెక్కు ఏదైనా రిలీజ్ కావాలంటే పర్సంటేజ్ ఇస్తే తప్ప రిలీజ్ కాని పరిస్థితి ఉండేది. 10 సంవత్సరాల టిఆర్ఎస్ పాలనలో డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పేరుతో ఓట్లు దండుకొని గద్దెనెక్కారే తప్ప మఖ్తల్ నియోజకవర్గంలో ఒక్క పేదోడికి కూడా డబుల్ బెడ్ రూమ్ ఇల్లు ఇచ్చిన పాపాన పోలేదన్నారు. కానీ తెలంగాణ రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో పార్టీలకు అతీతంగా రాష్ట్ర ఆర్థిక పరిస్థితులు బాగులేకున్న రాష్ట్రంలో ఉన్న నిరుపేదలకు ఇండ్లు ఇవ్వడం జరుగుతుందన్నారు. పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సహకారంతో మఖ్తల్ నియోజకవర్గానికి ఇప్పటివరకు 5500 ఇండ్లు అంటే 275 కోట్ల విలువైన ఇండ్లు మంజూరు చేశామన్నారు. పేదోడికి ఇల్లు మంజూరు చేయడంలో ఇప్పటిదాకా 179 కోట్ల విలువైన ఇళ్లు ఇస్తున్నప్పటికీ, ఎవరి దగ్గర కూడా రూపాయి ఆశించకుండా మా పార్టీ కార్యకర్తలు,అధికారులు పని చేస్తున్నారు.

ఈరోజు తెలంగాణ రాష్ట్రంలోనే పేద ప్రజలు
26,000 కోట్ల రూపాయల విలువైనటువంటి ఇండ్లను కట్టుకుంటున్నారు. పేదోనికి సొంత ఇల్లు అనేది ఒక స్వప్నం పేదవాడు రోజంతా కష్టం చేసిన తర్వాత తన ఇంటికి వచ్చే ప్రశాంతంగా గడపాలని కోరుకునే ఎంతో మంది పేద ప్రజలు కలలు కన్నటువంటి సొంతింటి కల ప్రజా ప్రభుత్వం తీసుకు వచ్చిన ఇందిరమ్మ ఇళ్ల ద్వారా వారి సొంతింటి కల సాకారం అవుతుంటే ఆ పేదోళ్ల ముఖంలో ఆనందం చూస్తే నిజంగా చాలా సంతోషంగా ఉందని మంత్రి అన్నారు. మఖ్తల్ నియోజకవర్గంలో ఇందిరమ్మ ఇండ్ల పేరుమీద ఇండ్లు కట్టించిన తర్వాత లబ్ధిదారు కుటుంబాలకు బొట్టు పెట్టి బట్టలు చీర సారి లాగా ఇస్తే ఉంటే ఆ ఆనందానికి అవధులు లేవు, ఏది ఏమైనా మఖ్తల్ నియోజకవర్గ ప్రజలు తనకు ఇచ్చిన అవకాశాన్ని వారి నమ్మకానికి అనుగుణంగా మఖ్తల్ నియోజకవర్గ అభివృద్ధి లక్ష్యంగా ముందుకు వెళ్తున్నామన్నారు.
ఈ కార్యక్రమంలో మఖ్తల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఈడ్డి శ్రీనివాస్ గౌడ్,మున్సిపల్ చైర్మన్ వాకిటి మానస హనుమంతు,మున్సిపల్ కౌన్సిలర్లు,కాలనీ పెద్దలు,జుట్ల శంకర్,కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

క్రీడాకారుల అభిమానానికి కళ్లగట్టిన దుండగులు

ముంత మల్లయ్య ఫ్లెక్సీలను రాత్రికి రాత్రే ధ్వంసం చేసిన గుర్తుతెలియని వ్యక్తులు

వీపనగండ్ల ప్రజా జ్యోతి:
మండల కేంద్రంలో రాజకీయ కక్షలు మరోసారి తెరపైకి వచ్చాయా అనే అనుమానాలకు ఫ్లెక్సీల ధ్వంసం ఘటన తావిస్తోంది. బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, మాజీ రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు ముంత మల్లయ్యకు క్రీడాకారులు అభిమానంతో ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలను గుర్తుతెలియని వ్యక్తులు రాత్రి వేళలో ధ్వంసం చేయడం స్థానికంగా చర్చనీయాంశంగా మారింది. ఈ



సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి పండుగ సందర్భంగా గ్రామంలో క్రీడలకు, వివిధ సామాజిక కార్యక్రమాలకు సహకారం అందిస్తూ క్రీడాకారులను ప్రోత్సహిస్తున్న ముంత మల్లయ్య సేవలను గుర్తించిన క్రీడాకారులు అభిమానంతో ఫ్లెక్సీలను ఏర్పాటు చేశారు. అయితే ఈ ఫ్లెక్సీలను కొందరు గుర్తుతెలియని వ్యక్తులు రాత్రి సమయంలో ఒకవైపు చింపి ధ్వంసం చేసినట్లు తెలుస్తోంది.క్రీడాకారుల అభిమానానికి ప్రతీకగా ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలను ధ్వంసం చేయాల్సిన అవసరం ఏమొచ్చిందని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. గ్రామంలో క్రీడలను ప్రోత్సహించే వ్యక్తుల పట్ల ఇలాంటి చర్యలకు పాల్పడటం ఎంతవరకు సమంజసమని పలువురు చర్చించుకుంటున్నారు.అభిమానంతో ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలను ధ్వంసం చేసిన వారిని గుర్తించి, ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

గోపాల్ దీన్నే గ్రామంలో ఏల్ నినో ప్రభావంపై గ్రామసభ

త్రాగునీరు పరిష్కారానికి ముందస్తు చర్యలకు ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలి: సర్పంచ్ దొడ్ల కవిత

వీపనగండ్ల ప్రజా జ్యోతి:
మండల పరిధిలోని గోపాల్ దీన్నే గ్రామ పంచాయతీ కార్యాలయంలో గ్రామసభ సర్పంచ్ దొడ్ల కవిత అధ్యక్షతన నిర్వహించారు.ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్



దొడ్ల కవిత మాట్లాడుతూ ఏల్ నినో ప్రభావం పెరుగుతున్న నేపథ్యంలో గ్రామంలో త్రాగునీరుకు ఇబ్బందులేకుండా ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని వారన్నారు. ప్రతి ఒక్కరు ఇంకుడు గుంతలు ఇంటిదగ్గర నిర్మించుకోవాలని. గ్రామంలో కరువు వచ్చే అవకాశం ఉంది కాబట్టి ఉపాధి హామీ అందరికీ పని దొరికే విధంగా ప్రణాళిక బద్ధంగా పనులు గుర్తించి అందరికీ ఉపాధి పని అదే విధంగా ప్రయత్నం చేయాలని వారు అన్నారు. గ్రామంలో ఉన్న సమస్యల పరిష్కారం కోసం, ప్రజాప్రతినిధులకు, అధికారులకు తెలియజేసి సమస్యలు పరిష్కారం కోసం కృషి చేస్తామని వారన్నారు.ఈ గ్రామ సభలో పంచాయతీ కార్యదర్శి కర్ణాకర్, ఈజీఎస్ టెక్నికల్ అసిస్టెంట్ గంగాధర్, జిపిఓ నరసింహ,వార్డ్ మెంబర్స్ కురుమయ్య, నరేష్, చంద్రయ్య, రైతు సంఘం జిల్లా కార్యదర్శి డి బాల్ రెడ్డి, గ్రామ పెద్దలు శేఖర్, శేఖర్ రెడ్డి, కురుమయ్య, అంగన్వాడీ టీచర్స్, గ్రామ యువకులు గోపాలస్వామి, సుధాకర్, రాజు, సురేష్,ప్రవీణ్ కుమార్ రెడ్డి, మల్లేష్ గ్రామ రైతులు, గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

నీటిని కాపాడుకుందాం.. భవిష్యత్తును నిలబెట్టుకుందాం

మహమ్మాదాబాద్ నవంబర్ 09(ప్రజా జ్యోతి):
మండల పరిధి లోని కొలిమికుచ్చ తాండా గ్రామ పంచాయతీ లో జలమహోత్సవ్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ అరుణ రాజు మాట్లాడుతూ నీటిని వృధా చేయకుండా ప్రతి ఒక్కరూ బాధ్యతగా వినియోగించాలని చెరువులు కుంటలు ఇతర నేటి వనరులు పరిరక్షించాలని సూచించారు భవిష్యత్తు తరాలకు నీటి కొరత లేకుండా ఉండాలంటే ప్రతి ఒక్కరూ నీటి సంరక్షణలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ తో పాటు ఉప సర్పంచ్ రవి సెక్రటరీ శ్రీకాంత్ రెడ్డి, ఆర్ డబ్ల్యూ ఎస్ దీప్తి వార్డు సభ్యులు గ్రామస్తులు పాల్గొన్నారు



కొత్తూరు గ్రామంలో వైభవంగా మా ఇందిరమ్మ ఇంట్లో దీపావళి వెలుగులు

గృహప్రవేశాల కార్యక్రమం



రాయపర్తి నవంబర్ 08 ప్రజాజ్యోతి : రాష్ట్ర ప్రభుత్వ పిలుపు మేరకు ఆదివారం కొత్తూరు గ్రామంలో "మా ఇందిరమ్మ ఇంట్లో దీపావళి వెలుగులు" కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ సందర్భంగా గ్రామంలోని నోముల రమాదేవి-రవి అప్పడి ఊర్మిళదేవి- నరసింహారావు ఇందిరమ్మ ఇండ్లలో దీపావళి వెలుగులతో నూతన గృహప్రవేశాల కార్యక్రమం జరిపారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా:

రాయపర్తి మండల స్పెషల్ ఆఫీసర్ శ్రీకాంత్ రెడ్డి మండల ఎంపీడీవో పాక శ్రీనివాస్ గ్రామ సర్పంచ్ స్వప్న సంతోష్ కందికట్ల ఇందిరమ్మ ఏ ఈ ఈ అఖిల్ గ్రామపంచాయతీ కార్యదర్శి ఏం .డి.ఆస్మా ఉప సర్పంచ్

చిప్ప శ్రీనివాస్ ఇందిరమ్మ కమిటీసభ్యులు : చిర్రనాగరాజు,వార్డుసభ్యులు:చిర్ర నాగరాజు కందికట్ల రామకృష్ణ, నేలవెల్లి సుబ్బారావుపార్వతి సంఘశీ సి ఏ గుడ్ల యాక లక్ష్మి పంచాయతీ కారోబార్ కందికట్ల సురేష్ఆకారపు ఎల్లయ్యకాంగ్రెస్ పార్టీ మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు: కందికట్ల యాకయ్యకాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షులు అప్పడి నరసింహారావుకాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు: నేలవెల్లి అశోక్, చెరుకూరి నాగేశ్వరరావు,మందాటి సుదర్శన్ రెడ్డి, అంబటి కుమార్, కందికట్ల రాజయ్యపోతినేని యాకనారాయణ దొమ్మటి ఓగ్గయ్య, దొనికల నారాయణ కందికట్ల ఎల్లయ్య, పసునూరి శ్రీకాంత్, సీనపల్లి సాయిమల్ సినపల్లీ రమేష్ కందికట్ల కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

ఓటరు జాబితాలో పేరు గల్లంతైన అర్హులైన ఓటర్లకు మరో అవకాశం

జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ సందీప్ కుమార్ ఝా



జనగామ జిల్లా ప్రతినిధి, నవంబర్ 9 (ప్రజాజ్యోతి) : ప్రత్యేక ఓటరు జాబితా సవరణ (ఎస్ ఐ ఆర్)-2026లో భాగంగా గైర్హాజరు, వలస వెళ్లిన మరణించిన, డూప్లికేట్ గా గుర్తించి, ముసాయిదా ఓటరు జాబితాలో పేర్లు చేర్చని అర్హులైన ఓటర్లకు భారత ఎన్నికల సంఘం మరో అవకాశం కల్పించినట్లు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ సందీప్ కుమార్ ఝా సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ అవకాశాన్ని వినియోగించుకొని సంబంధిత ఓటర్లు తమ వివరాలతో కూడిన ఎలక్ట్రోరల్ ఫారాలను తిరిగి పూరించి, సంబంధిత బిఎల్ఓ కు సమర్పించాలన్నారు. గైర్హాజరు, వలస, మరణం, డూప్లికేట్‌గా గుర్తించినప్పటికీ ఎలక్ట్రోరల్ ఫారాలు అందని ఓటర్ల బూత్‌వారీ జాబితాలను సంబంధిత పోలింగ్ కేంద్రాలు, గ్రామ పంచాయతీ కార్యాలయాలు, పట్టణ స్థానిక సంస్థల కార్యాలయాలు, ఇతర ముఖ్యమైన బహిరంగ ప్రదేశాల్లో మరోసారి ప్రదర్శించడం జరుగుతుందన్నారు. ఓటరు నివాసం మారకుండా అదే ప్రాంతంలో ఉన్నట్లయితే, గతంలో ఎలక్ట్రోరల్ ఫారం సమర్పించకపోవడానికి గల కారణాలను పేర్కొంటూ, నిర్దేశిత అనుబంధం-బి ప్రకటనతో పాటు పూర్తి చేసిన, సంతకం చేసిన ఫారాన్ని సంబంధిత ఈఆర్ఓ/ఏఈఆర్ఓ/ బిఎల్ఓ కు స్వయంగా లేదా కుటుంబంలోని వయోజన సభ్యుల ద్వారా అందజేయవచ్చన్నారు. అర్హులైన ఏ ఒక్క ఓటరు కూడా ఓటు హక్కు కోల్పోకుండా చూడడంతో పాటు, డూప్లికేట్ ఓటరు నమోదుకు అవకాశం లేకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవడం జరుగుతుందని వెల్లడించారు.

వీర్ గాథ 6.0లో జనగామ జిల్లా సత్తా సబ్మిషన్లు, ఎంట్రీల్లో రాష్ట్రంలో ప్రథమ స్థానం



జనగామ జిల్లా ప్రతినిధి, నవంబర్ 9 (ప్రజాజ్యోతి) : కేంద్ర రక్షణ మంత్రిత్వ శాఖ, విద్యా శాఖ సంయుక్తంగా నిర్వహిస్తున్న ప్రతిష్ఠాత్మక ప్రాజెక్ట్ వీర్ గాథ 6.0లో జనగామ జిల్లా రాష్ట్రస్థాయిలో అద్భుతమైన ప్రతిభ కనబరుస్తూ ప్రత్యేక గుర్తింపు సాధించింది. విద్యార్థుల భాగస్వామ్యం, సబ్మిషన్లు, రిజిస్ట్రేషన్లు, ఎంట్రీల పరంగా జిల్లా విశేష ప్రగతిని కైవసం చేసుకుంది. నవంబర్ 07 నాటి రాష్ట్రస్థాయి గణాంకాల ప్రకారం, 128 సబ్మిషన్లు, 113 ఎంట్రీలతో జనగామ జిల్లా రాష్ట్రంలో ప్రథమ స్థానంలో నిలిచింది. 47 రిజిస్ట్రేషన్లతో ద్వితీయ స్థానాన్ని పొందింది. మొత్తం 1,351 మంది విద్యార్థుల భాగస్వామ్యంతో రాష్ట్రంలో రెండో స్థానంలో నిలవడం ఆదర్శనీయం. గ్యాలంట్రీ అవార్డులు పొందిన వీర సైనికుల ధైర్యసాహసాలు, త్యాగాలు, దేశ రక్షణలో వారు ప్రదర్శించిన అంకితభావం, దేశభక్తిని నేటి తరం విద్యార్థులకు పరిచయం చేయడమే వీర్ గాథ ప్రాజెక్ట్ ప్రధాన ఉద్దేశం. చిన్నతనం నుంచే విద్యార్థుల్లో దేశభక్తి, జాతీయ సమైక్యత, దేశసేవా భావం, పౌర బాధ్యతలు, నైతిక విలువలను పెంపొందించేందుకు ఈ కార్యక్రమం దోహదపడుతుంది. ఈ ప్రాజెక్టులో భాగంగా 3వ తరగతి నుంచి 12వ తరగతి వరకు చదువుతున్న విద్యార్థులకు కవితా రచన, వ్యాస రచన, చిత్రలేఖనం, పెయింటింగ్ వంటి సృజనాత్మక పోటీలు నిర్వహిస్తున్నారు. ఈ నెల 12వ తేదీలోగా పాఠశాల స్థాయిలో పోటీలు నిర్వహించి, ప్రతి కేటగిరీలో మొదటి స్థానంలో నిలిచిన విద్యార్థి ఎంట్రీని మైగవ్ పోర్టల్‌లో అప్‌లోడ్ చేయాలి. జిల్లా స్థాయిలో మొదటి నలుగురు, రాష్ట్ర స్థాయిలో మొదటి ఎనిమిది మంది, జాతీయ స్థాయిలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన 100 మందిని 'సూపర్ 100'గా ఎంపిక చేసి రాబోయే గణతంత్ర దినోత్సవం సందర్భంగా బహుమతులు అందజేస్తారు. నాలుగు కేటగిరీలో పోటీలు ఉంటాయి. కేటగిరీ-1లో 3, 4, 5 తరగతుల విద్యార్థులకు కవితలు, 150 పదాల వ్యాస రచన, డ్రాయింగ్/పెయింటింగ్. కేటగిరీ-2లో 6, 7, 8 తరగతుల విద్యార్థులకు కవితలు, 300 పదాల వ్యాస రచన, డ్రాయింగ్/పెయింటింగ్. కేటగిరీ-3లో 9, 10 తరగతుల విద్యార్థులకు కవితలు, 750 పదాల వ్యాస రచన, డ్రాయింగ్/పెయింటింగ్. కేటగిరీ-4లో 11, 12 తరగతుల విద్యార్థులకు కవితలు, 1,000 పదాల వ్యాస రచన, డ్రాయింగ్/పెయింటింగ్. గ్యాలంట్రీ అవార్డు గ్రహీతలను ఆదర్శంగా తీసుకొని 'నా రోల్ మోడల్ -- గ్యాలంట్రీ అవార్డు విజేత', దేశం కోసం అత్యున్నత త్యాగం చేసిన వీర సైనికుల జీవిత గాథలు, రాణి లక్ష్మీబాయి స్ఫూర్తి, 1857 తొలి స్వాతంత్ర్య సంగ్రామ వీరుల పోరాటం, భారత స్వాతంత్ర్య పోరాటంలో గిరిజన తిరుగుబాట్ల పాత్ర, తదితర అంశాలపై విద్యార్థులు తమ సృజనాత్మకతను ప్రదర్శించవచ్చు. వీర సైనికుల జీవిత గాథలను విద్యార్థులకు పరిచయం చేసేందుకు కేంద్ర ప్రభుత్వం గ్యాలంట్రీ అవార్డ్స్ పోర్టల్‌ను అందుబాటులోకి తీసుకువచ్చింది. వెబినార్లు, వర్చువల్, ముఖాముఖి అవగాహన కార్యక్రమాల ద్వారా వీరుల సాహసాలు, విజయాలు, త్యాగాలను విద్యార్థులకు వివరిస్తున్నారు. పరమవీర చక్ర, అశోక చక్ర, మహావీర చక్ర, కీర్తి చక్ర, వీర చక్ర, శౌర్య చక్ర వంటి అత్యున్నత గ్యాలంట్రీ అవార్డులు పొందిన వీరుల త్యాగాలు దేశ ప్రజలకు ఎల్లప్పుడూ స్ఫూర్తిదాయకం. మరింత మంది విద్యార్థులు పోటీల్లో పాల్గొని, జిల్లాను అన్ని విభాగాల్లో ప్రథమ స్థానంలో నిలపాలి -- జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా : ఇప్పటికే రాష్ట్ర స్థాయిలో జనగామ జిల్లా సాధించిన ప్రగతిని మరింత పెంపొందిస్తూ ప్రతి పాఠశాల నుంచి విద్యార్థుల భాగస్వామ్యాన్ని పెంచాలని, పోటీల నిర్వహణ, ఎంట్రీల అప్‌లోడింగ్‌లో ఎలాంటి జాప్యం లేకుండా చూడాలని సూచించారు. విద్యార్థుల్లో దేశభక్తి, క్రమశిక్షణ, సేవాభావం, త్యాగనిరతిని పెంపొందించే వీర్ గాథ 6.0 కార్యక్రమాన్ని జిల్లాలో విజయవంతం చేసి, జనగామకు రాష్ట్ర, జాతీయ స్థాయిలో మరింత గుర్తింపు తీసుకురావాలని ఆకాంక్షించారు.

గుడుంబా తయారీ స్తావరాలపై పోలీసుల ఉక్కుపాదం

- 9,600 లీటర్ల బెల్లం ఊట ధ్వంసం - 30 లీటర్ల గుడుంబా స్వాధీనం - ముగ్గురు వ్యక్తుల పట్టివేత



వెంకటాపురం,నవంబర్ 9 (ప్రజాజ్యోతి) : అక్రమ సంపాదనకు అలవాటు పడ్డ వ్యక్తులు ఎలాగైనా డబ్బు సంపాదించాలనే లక్ష్యంతో ప్రజల ఆరోగ్యానికి హాని కలిగించే నాటు సారాను కాసే మార్గాన్ని ఎంచుకుంటున్నారు. అటవీ ప్రాంతాన్ని,వాగులు,కుంటలు,చెరువులవెంట నీరు లభించే ప్రాంతాన్ని అడ్డగా ఎంచుకొని రాత్రి,పగలు అనే తేడా లేకుండా వందల లీటర్ల గుడుంబాను పల్లెలకు సరఫరా చేసి ప్రజలు రోగాల బారిన పడటానికి కారణం అవుతున్నారు. గుడుంబా కారణంగా ఎన్నో కుటుంబాలు ఆర్థికంగా నలిగిపోయి రోడ్డున పడుతున్నాయి. పోలీసులు ఎన్నో రకాలుగా అవగాహన కార్యక్రమాలు చేపట్టినా వాటిని పెడచెవిన పెడుతూ అడ్డు అదుపు లేకుండా అక్రమ వ్యాపారాన్ని కొనసాగిస్తున్నారు. ఈ తరుణంలో వెంకటాపురం సిఐ ముత్యం రమేష్,ఎస్సై కొప్పుల తిరుపతిరావు నేతృత్వంలో పోలీసులు గత కొద్ది రోజులుగా నిషేధిత గుడుంబా తయారీ కేంద్రాలు,విక్రయాలపై ఉక్కు పాదం మోపుతున్నారు. వరుస దాడులతో అక్రమ వ్యాపారుల గుండెల్లో దడ పుట్టిస్తున్నారు. బెస్తగూడెం,సుడిబాక గ్రామాలలో గుడుంబా స్థావరాలను గుర్తించి ధ్వంసం చేసిన పోలీసులు సోమవారం రామచంద్రపురం గ్రామ శివారులోని మూడు వేరు వేరు ప్రాంతాల్లో గుడుంబా తయారీ స్తావురాలపై దాడులు నిర్వహించారు. ఈ దాడిలో గుడుంబా తయారీ కోసం నిల్వ ఉంచిన 48 డ్రమ్ములలోని సుమారు 9,600 లీటర్ల బెల్లం పూటను,సారా తయారీకి ఉపయోగించే సామాగ్రిని ధ్వంసం చేసి 30 లీటర్ల గుడుంబాను స్వాధీనం చేసుకున్నారు. గుడుంబా తయారీకి పాల్పడుతున్న ముగ్గురు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నారు. గ్రామాల్లో గుడుంబా తయారు చేసినా,విక్రయించినా చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని సిఐ అన్నారు. ఈ దాడుల్లో ఎస్ఐ తిరుపతిరెడ్డి,పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

బీఆర్ఎస్ నాయకుల మాటలు సిగ్గుచేటు

- బడుగు బలహీనులకి ఇండ్లు ఇస్తానని మోసం చేసిన పాలన దయాకర్ రావుది
- దశాబ్ద బీఆర్ఎస్ పాలనలో గ్రామానికి ఒక్క ఇల్లు కూడా మంజూరు చేయని అసమర్థుడు మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు
- పెరిక వేడు గ్రామ కాంగ్రెస్ కమిటీ



రాయపర్తి నవంబర్ 9 ప్రజా జ్యోతి : వరంగల్ జిల్లా రాయపర్తి మండలం, పెరికేడు గ్రామంలో నిన్న బీఆర్ఎస్ పార్టీ నాయకులు మాట్లాడిన అనుచిత వ్యాఖ్యలను ఖండిస్తూ పెరికేడు గ్రామ కాంగ్రెస్ గ్రామ కమిటీ సమావేశమైంది. ఈ సందర్భంగా..కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ బీఆర్ఎస్ నాయకులకు కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వాన్ని వ్యతిరేకించే కనీస అర్హత లేదు. దళితులని బడుగు,బలహీన వర్గాల ప్రజలకు డబల్ బెడ్ రూములు ఇప్పిస్తామని మాయమాటలు చెప్పి అధికార పీఠం ఎక్కి ఒక్క ఇల్లు కూడా పేదవానికి ఇవ్వని హీన చరిత్ర మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావుది. గత బిఆర్ఎస్ పదేండ్ల ప్రభుత్వ హయాంలో ఏ ఒక్క పేదవానికీ ఇండ్లు ఇచ్చిన దాఖలు లేవు, అదేవిధంగా ఏ ఒక్క కుటుంబానికి కూడా రేషన్ కార్డు ఇవ్వలేని దుస్థితిలో ఉన్న ఆనాటి నాయకుల వైఖరి. అన్ని గ్రామాలలో సర్పంచ్లు, ఎంపీటీసీలు ప్రొసిడింగులు తెచ్చి ఇచ్చి వారి ఇండ్లను మంజూరు చేసి పెరికేడు గ్రామంలో మాత్రం వారి ఇండ్లకు సాంక్షన్ చేపీయలేని పాలన అసమర్థ బిఆర్ఎస్ నాయకులు కాదా.. కాంగ్రెస్ పాలన ఏర్పడ్డ కొంతకాలంలోనే అర్హులకు ఇందిరమ్మఇండ్లు, ఏకకాలంలో రెండులక్షలరుణమాఫీ, మహిళాలకు ఉచిత బస్సు సౌకర్యం, ఉచిత 200 యూనిట్ల కరెంటు, అనేక సంక్షేమ కార్యక్రమాలు చేసి అన్ని వర్గాల అభివృద్ధి ధ్యేయంగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం పనిచేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో.. పెరికేడు గ్రామ కాంగ్రెస్ కమిటీ నాయకులు పాల్గొన్నారు.

యువత చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలి..

- పరకాల అభివృద్ధికి సమష్టిగా కృషి చేస్తాం..
- ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి





పరకాల, నవంబర్ 9 (ప్రజాజ్యోతి) : యువత చదువుతో పాటు క్రీడల్లోనూ ప్రతిభ కనబరిచి ఉన్నత స్థాయికి ఎదగాలని ఎమ్మెల్సీ, శాసనమండలి డిప్యూటీ ఫ్లోర్ లీడర్ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. పరకాల పట్టణంలో నిర్వహిస్తున్న పరకాల ప్రీమియర్ లీగ్ (పీపీఎల్) క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఆయన పాల్గొని క్రీడాకారులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడుతూ క్రీడలు యువత శారీరక, మానసిక దృఢత్వానికి దోహదపడటంతో పాటు క్రమశిక్షణ, పట్టుదల, ఆత్మవిశ్వాసం, నాయకత్వ లక్షణాలను పెంపొందిస్తాయని అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ఎంతోమంది ప్రతిభావంతులైన క్రీడాకారులు ఉన్నారని, వారికి సరైన అవకాశాలు, ప్రోత్సాహం కల్పిస్తే రాష్ట్ర, జాతీయ స్థాయిలో రాణిస్తారని పేర్కొన్నారు. తాను పుట్టి పెరిగిన పరకాల గడ్డ అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తానని పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. మాజీ స్పీకర్ సిరికొండ మధుసూదనాచారి, నాగుర్ల వెంకన్న, మొలుగూరి భిక్షపతి, సిరంగి సంతోష్‌తో పాటు వ్యాపారవేత్తలు, జేఏసీ నాయకులు, పరకాల ఉద్యోగులతో కలిసి పట్టణ అభివృద్ధికి అవసరమైన నిర్ణయాలు తీసుకుంటామని చెప్పారు. నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించే లక్ష్యంతో పోచంపల్లి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉపాధి శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తామని వెల్లడించారు. పరకాల ప్రీమియర్ లీగ్‌లో విజేతలుగా నిలిచే జట్లకు పోచంపల్లి ఫౌండేషన్ ఆధ్వర్యంలో బహుమతులు స్పాన్సర్ చేయనున్నట్లు ప్రకటించారు. యువత క్రీడల్లో మరింతగా రాణించేందుకు తమవంతు సహకారం అందిస్తామని తెలిపారు. అలాగే ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ఆల్ ఇన్ వన్ గైడ్స్‌ను ఎమ్మెల్సీ చేతుల మీదుగా ఉచితంగా పంపిణీ చేశారు. టోర్నమెంట్ నిర్వాహకులను అభినందించిన ఎమ్మెల్సీ, పోటీల్లో పాల్గొంటున్న అన్ని జట్లకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ చందా కుమారస్వామి, రాకేష్ రావు, పిట్ట సునీల్, క్రికెట్ నిర్వాహకులు రాజేష్, చిన్ను, బీఆర్ఎస్ నాయకులు గంట సమ్మిరెడ్డి, నందికొండ జయపాల్ రెడ్డి, ఆముదాలపల్లి అశోక్, సర్పంచులు దొగ్గెల కుమారస్వామి, ఏరుకొండ శ్రీనివాస్, మురాల భుజంగరావు, యువజన నాయకులు పోచంపల్లి రఘుపతి, ఒనపాకల శివ, ఇంగ్లీ వీరేష్ రావు, రసమళ్ల మల్లికార్జున్, పవన్, శివ, నరేష్, ప్రశాంత్, నాగరాజు, రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

జిల్లా స్థాయి రైతు మేళాను సద్వినియోగం చేసుకోవాలి

జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా



జనగామ జిల్లా ప్రతినిధి నవంబర్ 09 (ప్రజాజ్యోతి) : జిల్లాలోని రైతులకు ఆధునిక వ్యవసాయ సాంకేతికతను చేరువ చేయడంతో పాటు, నూతన సాగు పద్ధతులు, అధిక దిగుబడులు సాధించే విధానాలు, ప్రభుత్వ ప్రోత్సాహక పథకాలపై అవగాహన కల్పించేందుకు నేడు (నవంబర్ 10 న) జిల్లా కేంద్రంలోని ధర్మకంచ స్టేడియంలో జిల్లా స్థాయి రైతు మేళా-2026 కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో, ఆత్మ సౌజన్యంతో చేపట్టనున్న ఈ రైతు మేళా ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు కొనసాగుతుందని పేర్కొన్నారు. వ్యవసాయ రంగంలో వస్తున్న ఆధునిక మార్పులు, సాంకేతిక పరిజ్ఞానం, వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా పంటల సాగు విధానాలపై రైతులకు అవగాహన కల్పించడమే ఈ మేళా ప్రధాన ఉద్దేశమని వెల్లడించారు. రైతులకు ఒకే వేదికపై వివిధ వ్యవసాయ అనుబంధ రంగాలకు సంబంధించిన సమాచారం, సాంకేతిక పరిజ్ఞానం అందుబాటులో ఉండేలా జిల్లా కేంద్రంలో ప్రత్యేక స్టాళ్లను ఏర్పాటు చేయనున్నారన్నారు. వ్యవసాయ శాఖ, ఉద్యానవన శాఖ, పట్టు పరిశ్రమ శాఖ, పశుసంవర్ధక శాఖ, మత్స్య శాఖ, గ్రామీణాభివృద్ధి శాఖ, బ్యాంకింగ్ రంగం, వ్యవసాయ యాంత్రీకరణ, సూక్ష్మ సేద్యం, అటవీ శాఖల ఆధ్వర్యంలో స్టాళ్లు ఏర్పాటు చేయనున్నట్లు వివరించారు. ఈ స్టాళ్ల ద్వారా ఆయా రంగాల్లో అందుబాటులో ఉన్న నూతన సాంకేతికతలు, ఆధునిక పరికరాలు, సాగు విధానాలు, ప్రభుత్వ పథకాలు, రాయితీలు, ఆర్థిక సహాయ కార్యక్రమాలపై రైతులకు అవగాహన కల్పించనున్నారన్నారు. రైతులకు మరింత ప్రయోజనం చేకూర్చేలా వివిధ శాఖల ఆధ్వర్యంలో ప్రత్యేక సాంకేతిక అవగాహన సదస్సులు నిర్వహించను న్నట్లు స్పష్టం చేశారు. వాతావరణ మార్పులను తట్టుకునే నూతన పంట వంగడాలు, వ్యవసాయంలో డ్రోన్ల వినియోగం, ఆధునిక వ్యవసాయ యంత్రాలు, యాంత్రీకరణ పద్ధతులు, నీటి పొదుపునకు దోహదపడే బిందు సేద్యం, సూక్ష్మ సేద్య పద్ధతులు, వాటికి ప్రభుత్వం అందిస్తున్న రాయితీలపై నిపుణులు వివరించనున్నట్లు తెలిపారు. అదే విధంగా ఉద్యానవన పంటల సాగు, ఆయిల్ పామ్ సాగు విస్తరణ, పాడి పశు సంపద అభివృద్ధి, పశు పోషణ, మత్స్య సంపద అభివృద్ధి, గ్రామీణ ఆర్థికాభివృద్ధి వంటి అంశాలపై సంబంధిత శాఖల అధికారులు, శాస్త్రవేత్తలతో రైతులకు ముఖాముఖి చర్చలు నిర్వహించనున్నట్లు వివరించారు. ప్రస్తుత వాతావరణ పరిస్థితులు, వర్షపాతం మార్పులు, నీటి లభ్యత, పంటల సాగులో ఎదురవుతున్న సవాళ్లను దృష్టిలో ఉంచుకొని రైతులు శాస్త్రీయ పద్ధతులను అవలంబించాలని సూచించారు. అందుబాటులో ఉన్న ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకోవడం ద్వారా సాగు ఖర్చులను తగ్గించుకొని, ఉత్పాదకతను పెంచుకొని వ్యవసాయాన్ని మరింత లాభసాటిగా మార్చుకోవచ్చని తెలిపారు. రైతులకు అవసరమైన సమాచారాన్ని, నిపుణుల సూచనలను, వివిధ శాఖల సేవలను ఒకే వేదికపై అందించే ఈ జిల్లా స్థాయి రైతు మేళాను జిల్లాలోని రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

చల్లా పరామర్శలు

వైద్యులతో మాట్లాడి మెరుగైన చికిత్స అందించాలని సూచన..



పరకాల, నవంబర్ 9, (ప్రజాజ్యోతి) : రోడ్డు ప్రమాదంలో గాయపడి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న పరకాల మున్సిపల్ బీఆర్ఎస్ నాయకురాలు బండి శ్రావణి తల్లి సమ్మక్కను పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి పరామర్శించారు. సోమవారం ఎన్ఎస్ఆర్ ఆసుపత్రికి వెళ్లి ఆమె ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా సమ్మక్క కుటుంబ సభ్యులతో మాట్లాడి ప్రమాదం జరిగిన తీరును తెలుసుకున్నారు. అనంతరం వైద్యులతో మాట్లాడి సమ్మక్కకు మెరుగైన వైద్యం అందించాలని, అవసరమైన చికిత్స అందిస్తూ త్వరగా కోలుకునేలా చూడాలని కోరారు.

ఘనంగా సిఎం రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు

మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు



రాయపర్తి నవంబరు 8 ప్రజాజ్యోతి : రాయపర్తి మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో రాష్ట్ర ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డివ జన్మదిన వేడుకలు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పాలకుర్తి నియోజకవర్గం శాసనసభ్యురాలు యశస్విని ఝాన్సీరెడ్డి ఆదేశాల మేరకు మండల పార్టీ అధ్యక్షుడు ఈదులకంటి రవీందర్ రేడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు, ఈ సందర్భంగా కేక్ కట్ చేసి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో..మండల పార్టీ అధ్యక్షుడు ఈదులకంటి రవీందర్ రేడ్డి, వర్ధన పేట మార్కెట్ వైస్ చైర్మన్ సరికొండ కృష్ణా రేడ్డి, రాయపర్తి గ్రామ సర్పంచ్ గారే సహేంద్ర-బిక్షపతి రాయపర్తి ఉపసర్పంచ్ మచ్చ రమేష్,మండల ఉపాధ్యక్షుడు గిరిగాని రాజు, మండల కిసాన్ సేల్ అధ్యక్షుడు ఖమ్మం సోమ్మన్న మండల మైనారిటీ మండల అధ్యక్షుడు ఎండి.అఫ్రోజ్, మండల ఏస్సి సేల్ అధ్యక్షుడు కందికట్ల యాకయ్య బీసీ సేల్ అధ్యక్షుడు చేవ్వు కాశీనాథం మండల యూవజన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బొమ్మేర కళ్యాణ్ గౌడ్,మండల కార్యదర్శి మద్దేల వెంకటేష్, మహబూబ్నగర్ సర్పంచ్ పెండ్లి మహేందర్ రెడ్డి పేరుకేడు సర్పంచ్ తీగల సాయిలు,కొండూర్ సర్పంచ్ రాయిని యాకయ్య, మండల ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఎంఎస్ఎఫ్ నూతన మండల కమిటీ ఎన్నిక




వెంకటాపురం, నవంబర్ 9 (ప్రజాజ్యోతి) : పద్మశ్రీ మంద కృష్ణమాదిగ ఆదేశాల మేరకు, ఎమ్మార్పీఎస్, ఎంఎస్ఎఫ్ ములుగు జిల్లా ఇన్చార్జ్ చాళ్ళల రమేష్ మాదిగ పిలుపుమేరకు సోమవారం ఎమ్మార్పీఎస్ మండల ఉపాధ్యక్షులు చెన్నం తిరుపతి మాదిగ అధ్యక్షతన వెంకటాపురం మండల కేంద్రంలోని జూనియర్ కళాశాలలో మాదిగ స్టూడెంట్ ఫెడరేషన్(ఎంఎస్ఎఫ్)నూతన మండల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ ఎన్నికకు ఎంఆర్పిఎస్ మండల అధ్యక్షులు యాసం రమేష్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ..విద్యార్థుల హక్కుల సాధన కోసం విద్యారంగంలో ఎదురవుతున్న సమస్యల పరిష్కారం కోసం మాదిగ విద్యార్థులు ఐక్యంగా ముందుకు రావాలని పిలుపునిచ్చారు. విద్యార్థి దశ నుండే సామాజిక చైతన్యం నాయకత్వ లక్షణాలను పెంపొందించుకోవాలని సూచించారు. ఎంఎస్ఎఫ్ విద్యార్థి సంఘం కేవలం ఒక సంఘంగా కాకుండా విద్యార్థుల విద్య,రాజ్యాంగ హక్కుల పరిరక్షణ కోసం నిరంతరం కృషి చేసే వేదికగా నిలవాలని, గ్రామీణ ప్రాంతాల్లోని పేద విద్యార్థులకు విద్యా అవకాశాలు కల్పించడం ప్రభుత్వ విద్యాసంస్థల్లో మౌలిక వసతుల కల్పన విద్యార్థుల సమస్యల పరిష్కారం కోసం నూతన కమిటీ బాధ్యతాయుతంగా పనిచేయాలని అన్నారు. మండలంలో ఎంఎస్ఎఫ్ సంఘాన్ని బలోపేతం చేస్తూ ప్రతి గ్రామం నుంచి విద్యార్థులను సంఘంలో భాగస్వాములను చేసి,విద్యార్థుల హక్కుల కోసం నిరంతరం పోరాటాలు నిర్వహించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వెంకటాపురం మండల ఎంఎస్పి అధ్యక్షులు కొడారి సత్యం మాదిగ,యాసం శివ భాస్కర్ మాదిగ,చెన్నం అఖిల్ మాదిగ,వేల్పుల శ్రీకాంత్ మాదిగ గౌతమ్ మాదిగ,సన్నీ మాదిగ,రాజు మాదిగ తదితర విద్యార్థులు పాల్గొన్నారు.


ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు

ఘనంగా నిర్వహించిన కాంగ్రెస్ శ్రేణులు

వెంకటాపురం,నవంబర్ 9 (ప్రజాజ్యోతి) : రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకొని ఆదివారం వెంకటాపురం మండల కేంద్రంలోని ప్రభుత్వ అతిథి గృహం ఆవరణలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సయ్యద్ హుస్సేన్ ఆధ్వర్యంలో నాయకులు,కార్యకర్తలు ప్రజా ప్రతినిధులు కేక్ కట్ చేసి ముఖ్యమంత్రి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. అనంతరం సీఎంకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రభుత్వ ఆసుపత్రిలోని రోగులకు పండ్లు,బ్రెడ్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ..ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధి పదంలో ముందుకు నడిపిస్తూ ప్రజా సంక్షేమమే లక్ష్యంగా అనేక అభివృద్ధి,సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నారని అన్నారు. ప్రజా ప్రభుత్వం బడుగు,బలహీన వర్గాలతో పాటు ప్రతి ఒక్కరికి న్యాయం చేస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు



పిఏసిఎస్ చైర్మన్ చిడెం మోహన్ రావు, జిల్లా ఉపాధ్యక్షులు ధనపనేని వెంకటేశ్వర్లు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు చిడెం సాంబశివరావు, జిల్లా నాయకులు మన్యం సునీల్, యువ నాయకులు బాలసాని వేణు,మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ తాటి సరస్వతి,బీసీ మర్రిగూడెం సర్పంచ్ సూరిటి రాజేశ్వరి, యూత్ అధ్యక్షులు చిట్టెం సాయికృష్ణ, ఎస్సీసెల్ జిల్లా నాయకులు కోట నరేందర్ తేజ, ఎస్సీసెల్ మండల అధ్యక్షులు



చిట్యాల సాగర్, మాజీ ఎంపిటిసి కొండపర్తి సీతాదేవి, ప్రసాద్, టాకయ్య, గాందెర్ల నాగేశ్వరరావు, గుండమల్ల కిరణ్, వేల్పుల మనోజ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

రాత్రికి రాత్రే చిన్నగూడెం చెరువులో తుమ్మ చెట్ల నరికివేత

చిన్న గూడెం చెరువుపై కట్టెకోత మిషన్ వ్యాపారుల కన్ను

25 తుమ్మ చెట్లను నరికి సొమ్ము చేసుకుంటున్న వైనం

గ్రామపంచాయతీ ఫారెస్ట్ రెవిన్యూ అధికారులు స్పందించాలంటన్న గ్రామస్తులు

మాడుగులపల్లి నవంబర్ 9:(ప్రజా జ్యోతి):
మాడ్గులపల్లి మండలంలోని ఆగామోత్కూర్ గ్రామ పంచాయతీ పరిధిలోని ఆమ్లెట్ గ్రామమైన చిన్న గూడెం చెరువులోని తుమ్మ చెట్ల నరికివేత కలకలం రేపుతుంది కొందరు కట్టె కోత మిషన్ వ్యాపారులు రాత్రికి రాత్రే చెరువులోని తుమ్మ చెట్లను నరికి వేస్తూ వాటిని తలుపు చెక్కలు ఇతర వస్తువులు గా మార్చి విక్రయిస్తూ సొమ్ము చేసుకుంటున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. ప్రభుత్వానికి చెందిన చెరువులలో ఉన్న చెట్లను నరికివేసి వ్యాపారం చేసుకోవడానికి వీరికి ఎవరు అనుమతులు ఇచ్చారని ప్రశ్నలు స్థానికులల్లో వ్యక్తమవుతున్నాయి. రాత్రి వేళల్లో చెట్లను నరికివేత జరుగుతున్నట్లు గ్రామస్తులు అందోళన వ్యక్తం చేస్తున్నారు. అక్కడ సుమారు 25 నుండి 30 వరకు చెట్లను నరికి పది రోజులు అవుతున్న గ్రామ పంచాయతీ సెక్రటరీ కానీ గ్రామ సర్పంచ్ కానీ పట్టించుకోకపోవడం పై అనేక అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఆ చెట్లను నరికిన వారు ఇంత వరకు తెలియక పోవడం వారిపై ఎలాంటి ఫిర్యాది కూడా చేయకపోవడం పై గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. చెరువులను వాటి పరిసరాలలోని పచ్చదనాన్ని కాపాడాల్సిన బాధ్యత అధికారులపై ఉన్నప్పటికీ ఈ నరికివేత పై స్పందించని అధికారులు ఎందుకు స్పందించడం లేదు అని గ్రామ ప్రజలు ప్రశ్నిస్తున్నారు.



గ్రామాలలో పంచాయతీ, రెవిన్యూ, ఫారెస్ట్ అధికారుల పర్యవేక్షణ ఏది

చిన్నగూడెం చెరువులో జరుగుతున్న తుమ్మ చెట్ల నరికివేతపై ఇరిగేషన్ రెవిన్యూ అటవీశాఖ అధికారులు తక్షణమే స్పందించాలని గ్రామస్తులు కోరుతున్నారు చెట్లు నరికివేత అనుమతులు ఉన్నాయా లేదా అనే విషయంపై విచారణ జరిపి అక్రమాలు జరిగినట్లు తేలితే బాధ్యులపై చట్టపర మైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. రాత్రికి రాత్రే చెట్లు మాయమవుతున్న అధికారులు నిద్రపోతున్నారా చెరువుల పరిరక్షణ బాధ్యత ఎవరిది? కట్టెకోత మిషన్ వ్యాపారుల పై అధికారులు ఎప్పుడు స్పందిస్తారు అన్న ప్రశ్నలకు గ్రామంలో చర్చనీయాంశంగా మారాయి.



ఇందిరమ్మ లబ్ధిదారుల ఇళ్ల వద్ద దీపావళి వేడుకలు

కొండమల్లేపల్లి,నవంబర్ 09, (ప్రజా జ్యోతి):
మల్లేపల్లి మండల పరిధిలోని కేశ్యతండా గ్రామపంచాయతీలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు, దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ సూచనలతో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఇళ్ల వద్ద దీపావళి వేడుకలను ఘనంగా



నిర్వహించారు.ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ రాజు నాయక్ మాట్లాడుతూ ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల కుటుంబాలతో కలిసి వారి ఇళ్ల వద్ద దీపావళి పండుగ జరుపుకోవడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదినం, దీపావళి పండుగ ఒకేరోజు రావడం మరింత ఆనందాన్ని కలిగించిందని తెలిపారు. ఇందిరమ్మ ఇళ్లతో పేద కుటుంబాల సొంతింటి కల నెరవేరుతోందని, వారి జీవితాల్లో వెలుగులు నింపడమే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. లబ్ధిదారుల ఆనందంలో భాగస్వాములు కావడం తనకు ఎంతో సంతృప్తినిచ్చిందన్నారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన కొండమల్లేపల్లి ప్రత్యేక అధికారి విజేందర్ రెడ్డి, ఎంపీడీవో స్వర్ణలత మాట్లాడుతూ.. లబ్ధిదారులు నాణ్యతా ప్రమాణాలు పాటిస్తూ ఇళ్ల నిర్మాణాలు చేపట్టడం అభినందనీయమన్నారు. లబ్ధిదారుల కుటుంబాల్లో దీపావళి ఆనందాన్ని చూడటం సంతోషంగా ఉందన్నారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ పద్మ భీమ్లా నాయక్, వార్డు సభ్యులు హతీరామ్, విజయ, లబ్ధిదారులు సుజాత, రాము, శంకర్, పత్య, బాలు, రాందాస్, సాలి, సునీత తదితరులు పాల్గొన్నారు.

నిబంధనలకు విరుద్ధంగా ప్రకటించిన ఇందిరమ్మ ఇండ్ల జాబితాను రద్దు పరచాలి

వలిగొండ నవంబర్ 09 (ప్రజాజ్యోతి న్యూస్):
వలిగొండ మండల పరిధిలోని వెలువర్తి గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం ఇల్లు లేని నిరుపేదలకు ప్రకటించిన ఇందిరమ్మ ఇళ్ల రెండో జాబితాలో గ్రామపంచాయతీ పాలకవర్గం నిబంధనలకు విరుద్ధంగా పట్టణాలలో బహుళ అంతస్తులు ఉన్నవారికి, ఆర్థిక అభివృద్ధి ఉన్నవారికి ఏకపక్ష నిర్ణయంతో ఇళ్లను కేటాయించడం తో నిజమైన లబ్ధిదారులు నష్టపోతున్నారని వెలువర్తి గ్రామ మాజీ సర్పంచ్ మల్లం శ్రీనివాస్ గౌడ్ సోమవారం స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణిలో లబ్ధిదారుల జాబితాను రద్దు పరచాలని వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిజమైన లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్లు అందకుండా గ్రామపంచాయతీ పాలకవర్గం, అధికార పార్టీ నాయకులు వారి ఇష్టానుసారంగా గ్రామసభ నిర్వహించకుండా ఇందిరమ్మ ఇండ్లు కేటాయించడం విడ్డూరంగా ఉందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. రెండో విడత ఇందిరమ్మ ఇండ్ల జాబితాపై పూర్తిస్థాయిలో పరిశీలన జరిపి నిజమైన అర్హులకే ఇందిరమ్మ ఇండ్లు కేటాయించేలా చర్యలు తీసుకోవాలని ఆయన ఈ సందర్భంగా కోరారు.



తెలుగుదేశం పార్టీ బలోపేతానికి సమిష్టిగా కృషి చేద్దాం

కోదాడ మండల టీడీపీ అధ్యక్షుడు కట్టా సతీష్

కోదాడ టౌన్ నవంబర్ 9 (ప్రజా జ్యోతి):
కోదాడదీపావళి పండుగ సందర్భంగా తొగర్రాయి గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ అభిమానులు కోదాడ మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు కట్టా సతీష్‌ను మర్యాదపూర్వకంగా కలిసి దీపావళి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా



ఆయనను శాలువాతో సత్కరించి అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా కట్టా సతీష్ మాట్లాడుతూ.. రాబోయే రోజుల్లో తెలుగుదేశం పార్టీ వైపు మరింత మంది ఆకర్షితులవుతారని ఆశాభావం వ్యక్తం చేశారు. గతంలో పార్టీలో పనిచేసి ఇతర పార్టీల్లోకి వెళ్లిన వారిలో చాలామంది తిరిగి తెలుగుదేశం పార్టీలో చేరేందుకు ఆసక్తి చూపుతున్నారని తెలిపారు. అందరం ఐక్యంగా, సమిష్టి కృషితో ముందుకు సాగుతూ కోదాడ మండలంతో పాటు ప్రతి గ్రామంలో తెలుగుదేశం పార్టీని మరింత బలోపేతం చేద్దామని పిలుపునిచ్చారు. పార్టీ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ అంకితభావంతో పనిచేయాలని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ధూపాటి సతీష్, పోతురాజు గోపికృష్ణ, అమరబోయిన నాగేశ్వరరావు, కంపసాటి వినోద్, ధూపాటి మధు తదితరులు పాల్గొన్నారు.

ముఖ్యమంత్రి ముఖాముఖీకి ఉపాధ్యాయుడు రాజశేఖర్‌కు పిలుపు

సీఎం రేవంత్‌రెడ్డితో మాట్లాడనున్న ఉపాధ్యాయుడు చారుగుండ్ల రాజశేఖర్

కోదాడ టౌన్, నవంబర్ 9 (ప్రజా జ్యోతి):
విదేశీ విద్యాబోధన పద్ధతులపై అధ్యయనం చేసిన కోదాడ పట్టణానికి చెందిన ఉపాధ్యాయుడు, సైకాలజిస్ట్ చారుగుండ్ల రాజశేఖర్‌కు రాష్ట్ర ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డితో జరిగే ముఖాముఖీ సమావేశానికి ఆహ్వానం లభించింది. జపాన్ విజిట్‌లో భాగంగా అక్కడి మాతృభాషా బోధన, సాంకేతికత, జీవన నైపుణ్యాలను పరిశీలించిన ఆయన, తెలంగాణ విద్యాశాఖ ప్రగతికి తగిన సూచనలను ముఖ్యమంత్రికి వివరించనున్నారు. నవంబర్ 14న హైదరాబాద్ ఇందిరా ప్రియదర్శిని ఆడిటోరియంలో ఈ సమావేశం జరగనుంది. రాజశేఖర్‌కు సీఎం ముఖాముఖీ ఆహ్వానం రావడం పట్ల స్వర్ణభారతి చారిటబుల్ ట్రస్ట్, అవోపా, వర్తక సంఘం, విజయాభవ ట్రస్ట్, ఆర్యవైశ్య సంఘం మరియు ఉపాధ్యాయ సంఘాల నాయకులు హర్షం వ్యక్తం చేస్తూ శుభాకాంక్షలు తెలియజేశారు. నాణ్యమైన విద్య వైపు ఇది మరో ముందడుగు అని ఈ సందర్భంగా రాజశేఖర్ పేర్కొన్నారు.



నకిలీ మరణ ధ్రువీకరణ పత్రంతో ఉద్యోగం!

కారుణ్య నియామకం పేరుతో భారీ మోసం.. 14 మంది అరెస్ట్..

మున్సిపల్, వైద్య ఆరోగ్య శాఖ అధికారుల పాత్ర.. రూ.13 లక్షలకు ఒప్పందం..

రూ.5 లక్షల నగదు, కంప్యూటర్, ప్రింటర్, 12 సెల్‌ఫోన్లు స్వాధీనం..

నల్లగొండ జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్

నల్లగొండ నవంబర్ 09 (ప్రజా జ్యోతి):
ప్రభుత్వ ఉద్యోగి పదవీ విరమణ అనంతరం మరణించినప్పటికీ, విధుల్లో ఉండగానే మరణించినట్లు నకిలీ మరణ ధ్రువీకరణ పత్రం సృష్టించి, ఆయన కుమారుడికి కారుణ్య నియామకం



కింద ప్రభుత్వ ఉద్యోగం ఇప్పించిన మోసపూరిత వ్యవహారాన్ని నల్లగొండ జిల్లా పోలీసులు ఛేదించారు. ఈ కేసులో కుటుంబ సభ్యులు, బంధువులు, మున్సిపల్, వైద్య ఆరోగ్య శాఖలకు చెందిన అధికారులు, సిబ్బంది సహా 14 మందిని అరెస్ట్ చేసి కోర్టులో హాజరుపరిచినట్లు జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్, ఐపీఎస్ తెలిపారు. మరో ఇద్దరు నిందితులు పరారీలో ఉన్నట్లు పేర్కొన్నారు.

రూ.13 లక్షలకు ఒప్పందం.. పక్కా పథకం..

నకిరేకల్ మండలం ఒగోడు గ్రామానికి చెందిన చామకూరి వెంకటేశ్వర్లు శాలిగౌరారం పీహెచ్‌సీలో హెల్త్ అసిస్టెంట్‌గా పనిచేసి 31-05-2025న పదవీ విరమణ పొందారు. అనారోగ్యంతో 17-11-2025న మరణించారు. అయితే ఆయన విధుల్లో ఉండగానే మరణించినట్లు తప్పుడు రికార్డులు సృష్టించి కుమారుడు చామకూరి రాజుకు కారుణ్య నియామకం కల్పించేందుకు నిందితులు కుట్ర పన్నారు. ఈ వ్యవహారంలో మృతుడి భార్య వసంతతో రూ.13 లక్షలకు ఒప్పందం కుదుర్చుకున్నట్లు పోలీసుల విచారణలో వెల్లడైంది.

ఆధార్ చిరునామా మార్పు.. నకిలీ సర్టిఫికెట్..

మృతుడి బంధువులైన చామకూరి రాజశేఖర్, చామకూరి రవీందర్ సమన్వయంతో మీ సేవా కేంద్ర నిర్వాహకుడు పనస చంద్రశేఖర్ అలియాస్ చందు ద్వారా ఆధార్ చిరునామాను మార్చారు. తప్పుడు చిరునామా ఆధారంగా 28-05-2025న విధుల్లో ఉండగానే వెంకటేశ్వర్లు మరణించినట్లు నల్లగొండ మున్సిపాలిటీ నుంచి నకిలీ మరణ ధ్రువీకరణ పత్రం పొందారు. ఈ ప్రక్రియలో మున్సిపల్ వార్డు ఆఫీసర్ శివ జనార్ధన్, శానిటరీ ఇన్‌స్పెక్టర్ ప్రదీప్ రెడ్డి తదితరులు సహకరించినట్లు పోలీసులు గుర్తించారు.

తప్పుడు నివేదికలతో కారుణ్య ఉద్యోగం..

నకిలీ ధ్రువీకరణ పత్రం ఆధారంగా శాలిగౌరారం పీహెచ్‌సీ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ ఆకుల కృష్ణ సూర్య శిల్ప సంబంధిత ఫైలును డీఎంహెచ్ఓ కార్యాలయానికి పంపించారు. అక్కడి అధికారులు, సిబ్బంది తప్పుడు విచారణ నివేదికలు రూపొందించి సమర్పించినట్లు పోలీసుల దర్యాప్తులో వెల్లడైంది. ఈ పత్రాల ఆధారంగా చామకూరి రాజుకు దామరచర్ల పీహెచ్‌సీలో కారుణ్య నియామకం కింద ప్రభుత్వ ఉద్యోగం కల్పించారు.

14 మంది అరెస్ట్.. ఇద్దరు పరారీలో..

ఈ కేసులో చామకూరి వసంత, చామకూరి రాజు, కంచర్ల జగన్నాధ రెడ్డి, రాచకొండ వెంకటేశ్వర్లు అలియాస్ వెంకట్ గౌడ్, డాక్టర్ ఆకుల కృష్ణ సూర్య శిల్ప, పనస చంద్రశేఖర్



అలియాస్ చందు, కట్ల సతీష్, ముక్కముయిల శివ జనార్ధన్, ఎన్. ప్రదీప్ రెడ్డి, పోలె రంజిత్ కుమార్, నాగిరెడ్డి జితేందర్ రెడ్డి, మహబూబ్ అలీ, గింకల రాకేష్ యాదవ్, తుంగతుర్తి మోహన్ కృష్ణలను పోలీసులు అరెస్ట్ చేశారు.చామకూరి రాజశేఖర్, చామకూరి రవీందర్ పరారీలో ఉన్నట్లు తెలిపారు.నిందితుల నుంచి రూ.5 లక్షల నగదు, కంప్యూటర్, ప్రింటర్, 12 సెల్‌ఫోన్లు, మృతుడి ఫొటోను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.నల్లగొండ మున్సిపల్ కమిషనర్ వంశీకృష్ణ ఫిర్యాదు మేరకు 04-11-2026న వన్‌టౌన్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేశారు. జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు డీఎస్పీ కె. శివరామిరెడ్డి పర్యవేక్షణలో వన్‌టౌన్ ఇన్‌చార్జ్ సీఐ కె. ఆది రెడ్డి, ఎస్ఐలు, ఇతర పోలీసు సిబ్బంది సమన్వయంతో దర్యాప్తు చేపట్టి మోసాన్ని ఛేదించారు.

కొండ పెద్ద లింగయ్య గౌడ్ మృతదేహానికి దైద రవీందర్ నివాళులు

నల్లగొండ నవంబర్ 9 (ప్రజా జ్యోతి ప్రతినిధి):
నకిరేకల్ నియోజకవర్గ కేంద్రానికి చెందిన పోలీస్ హెడ్ కానిస్టేబుల్ కొండ యాదయ్య గౌడ్ తండ్రి కొండ పెద్ద లింగయ్య గౌడ్ మృతిచెందగా, ఆయన మృతదే




హానికి తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి దైద రవీందర్ పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. ఈ కార్యక్రమంలో కొండ వెంకటేశం, చింతల అంజయ్య, కొండా వెంకన్న, వి. గిరి, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

తిర్మలాపురం గ్రామంలో సీఎం జన్మదిన వేడుకలు

చింతపల్లి నవంబర్ 08(ప్రజాజ్యోతి)
తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 57వ జన్మదిన వేడుకలు చింతపల్లి మండల వ్యాప్తంగా కాంగ్రెస్ నేతలు,కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు.ఇందులోనే భాగంగా ఆదివారం తిర్మలాపురం గ్రామంలోని కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యక





ర్తలు కలిసి కేక్ కట్ చేసి ఒకరికొకరు తినిపించుకుంటు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం పలువురు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని కొండారెడ్డిపల్లె గ్రామంలో నవంబర్ 08 1969లో జన్మదిన ఆయన అంచలనచలుగా ఎదిగుతూ ప్రజా సమస్యలపై నిరంతరం ప్రశ్నిస్తూ ఇప్పుడు తెలంగాణ రాష్ట్రానికి ముఖ్యమంత్రి కావడం ఎంతో గర్వకారణం అన్నారు.దేవరకొండ నియోజకవర్గం వ్యాప్తంగా ఎమ్మెల్యే బాలు నాయక్ ఆధ్వర్యంలో ఈ జన్మదిన వేడుకలు జరుపుకున్నట్లు వారు తెలిపారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి,సంక్షేమ కార్యక్రమాలు అభినందనీయమన్నారు.ఈ కార్యక్రమంలో గార్లపాటి వెంకటయ్య,ఉజ్జిని రవీందర్ రావు,గార్లపాటి లక్ష్మయ్య, ప్రవీణ్,తోళ్ల సైదులు,కుర్మెటి జగదీష్,సురేష్,శ్రీను,జగన్,తదితరులు పాల్గొన్నారు.

13 సంవత్సరాలుగా అన్నదానం, గొప్ప పుణ్యకార్యం: డిఎస్పీ శ్రీనివాస్ రెడ్డి

హుజూర్‌నగర్ రోడ్డులో అయ్యప్ప స్వాములకు నిరంతర అన్నదానం ప్రారంభం

నేటి నుండి సన్నిధానంలో నిరంతరాయంగా అన్నదానం

కోదాడ టౌన్, నవంబర్ 9 (ప్రజా జ్యోతి):
నియమ నిష్ఠలతో దీక్షలో ఉన్న అయ్యప్ప స్వాములు, ఇతర



భక్తులకు గత 13 సంవత్సరాలుగా నిరంతరాయంగా అన్నదానం చేయడం ఎంతో గొప్ప పుణ్యకార్యమని కోదాడ డిఎస్పీ శ్రీనివాస్ రెడ్డి కొనియాడారు. సోమవారం కోదాడ పట్టణంలోని హుజూర్‌నగర్ రోడ్డులో ఉన్న గాలి రమేష్ నాయుడు బ్రదర్స్ స్థలంలో ఏర్పాటు చేసిన 13వ సంవత్సరం అన్నదాన కార్యక్రమాన్ని ఆయన ముఖ్య అతిథిగా హాజరై నిర్వాహకులు గాలి శ్రీనివాస్ నాయుడుతో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా డిఎస్పీ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ స్వార్థం లేని సేవ భావంతో స్వాములకు ఆకలి తీర్చడం దైవ సేవతో సమానమన్నారు.సమాజంలో దైవచింతన, భక్తి భావాన్ని పెంపొందించడంతో పాటు స్వాములకు ఆకలి తీర్చే అన్నదాన సేవలు ప్రశంసనీయమన్నారు. మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ బుర్ర పుల్లారెడ్డి –



సుధారాణి, వారి కుమారుడు ప్రమోద్ రెడ్డిల ఆర్థిక సహకారంతో ప్రారంభమైన ఈ అన్నదానంలో మొదటి రోజు దాదాపు 1000 మంది స్వాములు పాల్గొని అన్నప్రసాదాన్ని స్వీకరించారు. నేటి నుండి 60 రోజుల పాటు నిరంతరాయంగా జరిగే ఈ అన్నదానాన్ని మాలలు ధరించిన స్వాములందరూ సద్వినియోగం చేసుకోవాలని నిర్వాహకులు గాలి శ్రీనివాస్ నాయుడు, సీతారాం సింగ్, గంగిరెడ్డి రాకేష్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవాలయ గురుస్వాములు, స్థానిక ప్రముఖులు, భక్తులు పాల్గొన్నారు.

రాష్ట్ర అభివృద్ధికి విశేష సేవలందించాలని ఆకాంక్షించారు.



ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే బాలు నాయక్

దేవరకొండ నవంబర్ 09, (ప్రజా జ్యోతి) :
తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ని ఆయన సొంత నియోజకవర్గమైన కొడంగల్‌లో దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ నల్లగొండ జిల్లాకు చెందిన పలువురు ఎమ్మెల్యేలతో కలిసి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రికి పుష్పగుచ్ఛం అందజేసి జన్మదిన శుభాకాంక్షలతో పాటు దీపావళి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ముఖ్యమంత్రి ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఉండాలని, ప్రజాసేవలో మరింత కాలం కొనసాగుతూ తెలంగాణ

క్రైస్తవులపై దాడులను ఖండిస్తూ కోదాడలో భారీ శాంతియుత ర్యాలీ

పోలీస్ స్టేషన్‌లో పట్టణ సీఐకి, అంబేద్కర్ విగ్రహం వద్ద వినతిపత్రాల సమర్పణ

కోదాడ టౌన్, నవంబర్ 09(ప్రజా జ్యోతి):
దేశవ్యాప్తంగా క్రైస్తవులపై రోజురోజుకూ పెరుగుతున్న దాడులను తీవ్రంగా ఖండిస్తూ, క్రైస్తవుల హక్కుల పరిరక్షణ, మత స్వేచ్ఛ, సామాజిక న్యాయం కోసం కోదాడ పట్టణంలో సోమవారం భారీ శాంతియుత ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో క్రైస్తవ నాయకులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు, సంఘ పెద్దలు, మహిళలు, యువకులు , క్రైస్తవ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ర్యాలీలో పాల్గొన్న నాయకులు తొలుత కోదాడ పట్టణ పోలీస్ స్టేషన్‌కు చేరుకొని పట్టణ సీఐ కి క్రైస్తవులపై జరుగుతున్న దాడులను ఖండిస్తూ, బాధ్యులపై తగిన చర్యలు తీసుకోవాలని కోరుతూ మెమోరాండం సమర్పించారు. ఈ కార్యక్రమంలో కోదాడ మున్సిపాలిటీ మాజీ క్రిస్టియన్ కో-ఆప్షన్ సభ్యురాలు వంటపాక జాసకి ఏసయ్య, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ నాయకులు పంది తిరుపతయ్య, సీపీఎం పార్టీ నాయకులు ముత్యాలు, కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షులు కుడుముల రాంబాబు, క్రిస్టియన్ మైనార్టీ నాయకులు వి. యేసయ్య, క్రైస్తవ నాయకులు రూజ్‌వెల్ట్, జి.ఆర్. అబ్రహం, కర్ల ప్రభుదాస్, డేవిడ్ రాజారావు, శాంత వర్ధన్, రాజేష్, సామేలు, కిరణ్, పాల్ చారి, జాన్, కోటయ్య, జాన్ చలమయ్య, డాకూరి ప్రభాస్ తదితరులు పాల్గొన్నారు.



కొడంగల్‌లో సీఎం రేవంత్ రెడ్డిని

మర్యాదపూర్వకంగా కలిసిన ఎమ్మెల్యే భూపతి రెడ్డి

♦ ముఖ్యమంత్రి జన్మదినం, దీపావళి పండుగ సందర్భంగా ప్రత్యేక భేటీ

♦ సీఎంను ఆలింగనం చేసుకుని జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే

నిజామాబాదు రూరల్, ప్రజాజ్యోతి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డిని నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డా. ఆర్. భూపతి రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. ముఖ్యమంత్రి జన్మదినం, దీపావళి పండుగను పురస్కరించుకుని సీఎం సొంత నియోజకవర్గమైన కొడంగల్‌లో ఆదివారం ముఖ్యమంత్రితో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డా. ఆర్. భూపతి రెడ్డి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ఆత్మీయంగా ఆలింగనం చేసుకుని జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ముఖ్యమంత్రి ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో నిండు నూరేళ్లు జీవించాలని, తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో మరింత ముందుకు నడిపిస్తూ ప్రజల ఆకాంక్షలను నెరవేర్చాలని ఆకాంక్షించారు. అదేవిధంగా దీపావళి పండుగ శుభాకాంక్షలు తెలియజేస్తూ రాష్ట్ర ప్రజలందరి జీవితాల్లో సుఖసంతోషాలు, సిరిసంపదలు, వెలుగులు నిండాలని ఆకాంక్షించారు. ముఖ్యమంత్రి జన్మదిన వేడుకల నేపథ్యంలో కొడంగల్‌లో జరిగిన ఈ ఆత్మీయ భేటీ స్నేహపూర్వక వాతావరణంలో సాగింది



గడ్కోల్‌లో ఘనంగా సీఎం రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు



సిరికొండ, ప్రజాజ్యోతి సిరికొండ మండలం గడ్కోల్ గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలకు ముఖ్య అతిథిగా రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్బిన్ హదన్ హాజరయ్యారు గడ్కోల్ గ్రామంలో సిరికొండ మండలం ఉప సర్పంచ్ల ఫోరం అధ్యక్షుడు రొక్కం సంపత్ రెడ్డి ఆధ్వర్యంలో సీఎం రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో గడ్కోల్ సర్పంచ్ సంద్ర లత శంకర్, బాకారం రవి, నర్సింగ్, సంతోష్, గ్రామ కాంగ్రెస్ సీనియర్ నాయకులు జనకంపేట భాస్కర్ రెడ్డి, అఖిల్ హేమంత్, నీరజ్ రెడ్డి, బాణావత్ మోహన్, చిన్న కొండయ్య, గొల్ల లింబన్న, జేసీ బాలయ్య, వెల్మ రాజేందర్ రెడ్డి, జనకంపేట బసంత్ రెడ్డి, చిలుకూరి ప్రసాద్ రెడ్డి, కుంట రమేష్ రెడ్డి, వెల్మ శ్రీనివాస్ రెడ్డి, నిమ్మల కపిల్ రెడ్డి, గడీల బాలయ్య, తలారి విజయ్, కట్ట గవాస్కర్, రవి గౌడ్, మల్లి సంజీవ్, గడ్కోల్ గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

ఇస్రోజివాడిలో ఇందిరమ్మ ఇళ్లలో దీపావళి వెలుగులు

♦ లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి కుటుంబ సభ్యులతో కలిసి పండుగ వేడుకలు

♦ పేదల సొంతింటి కలను సాకారం చేస్తున్న ఇందిరమ్మ ఇళ్ల పథకం





కామారెడ్డి రూరల్, నవంబర్ 09 (ప్రజాజ్యోతి) కామారెడ్డి మండలం ఇస్రోజివాడి గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న "ఇందిరమ్మ ఇంట్లో దీపావళి" కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా సొంతింటి కలను సాకారం చేసుకున్న లబ్ధిదారుల కుటుంబాల్లో దీపావళి పండుగ మరింత ఆనందాన్ని నింపింది. ఈ సందర్భంగా గ్రామంలోని ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఇళ్లను ప్రజాప్రతినిధులు సందర్శించి, కుటుంబ సభ్యులతో కలిసి దీపావళి వేడుకల్లో పాల్గొన్నారు. నూతన గృహాల్లో దీపాలు వెలిగించి పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. పేద కుటుంబాలకు సొంతింటి సౌకర్యం కల్పించడమే లక్ష్యంగా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల ప్రాధాన్యతను వివరించారు. కొత్త ఇంటిలో తొలి పండుగను జరుపుకుంటున్న లబ్ధిదారుల కుటుంబాల్లో పండుగ సందడి నెలకొంది. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ చిందం మల్లేశ్ మాట్లాడుతూ.. ఇందిరమ్మ ఇళ్ల పథకం పేద ప్రజల జీవితాల్లో వెలుగులు నింపుతోందని అన్నారు. ఎన్నో ఏళ్లుగా సొంతింటి కోసం ఎదురుచూస్తున్న పేద కుటుంబాల కలను ప్రభుత్వం సాకారం చేస్తోందని పేర్కొన్నారు. ప్రతి లబ్ధిదారుడు నూతన గృహంలో సంతోషంగా దీపావళి పండుగ జరుపుకోవడం ఆనందంగా ఉందన్నారు. పేదల సంక్షేమం, ఆత్మగౌరవం, భద్రతకు ఇందిరమ్మ ఇళ్లు ప్రతీకగా నిలుస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ సిద్ధం స్వామి, పంచాయతీ కార్యదర్శి రవీందర్ రావు, పాలకవర్గ సభ్యులు షేక్ అజీజ్, మల్లీ మనవ్వ, లోకోటి మోహన్ రావు, దుబ్బాక సంతోష్, కనకంటి లక్ష్మి, కొత్త బలమని, కొప్పుల సావిత్రి, మదనీ నవీన్, చెట్కూరి ప్రణీత్ కుమార్, ఏఎంసీ డైరెక్టర్ లోకోటి సుదర్శన్ రావు, పీఏసీఎస్ డైరెక్టర్ కనకంటి చిన్న సాయిలు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు చెట్కూరి అశోక్, డీకే స్వామి, కరోబార్ రాకేష్ తదితరులు పాల్గొన్నారు.ఇందిరమ్మ ఇల్లు కేవలం నాలుగు గోడల నిర్మాణం కాదు.ప్రతి పేద కుటుంబానికి ఆత్మగౌరవం, భద్రత, భరోసాను అందించే సొంతింటి చిరునామా.

గడ్కోల్ గ్రామంలో ఇందిరమ్మ

ఇంటిలో ఘనంగా దీపావళి సంబరాలు

సిరికొండ, ప్రజా జ్యోతి సిరికొండ మండల కేంద్రంలోని గడ్కోల్ గ్రామంలో ఎమ్మెల్యే భూపతి రెడ్డి ఆదేశాల మేరకు ఆదేశాల మేరకు డిసిసి ప్రధాన కార్యదర్శి వెల్మ భాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో గ్రామంలోఈరోజు మా ఇందిరమ్మఇంటిలో దీపావళి కార్యక్రమంలో కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బీన్ ఆమ్దాన్ గారు పాల్గొనడం జరిగింది ఈ కార్యక్రమంలో సర్పంచ్ సంద్ర లత శంకర్ మరియు గ్రామ ఉపసర్పంచ్ రొక్కం సంపత్ రెడ్డి, వార్డు గంభీరావుపేట అఖిల్, తలారి హేమంత్, అరిగెల సావిత్రి సభ్యులు మరియు గ్రామ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు మరియు మాజీ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు భాకరం రవి పెద్దవల్గొట్ నర్సింగ్ మరియు రామడుగు సంతోష్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు జనకంపేట భాస్కర్ రెడ్డి, చిన్నకొండయ్య, గొల్ల లింబన్న కలిగొట నర్సారెడ్డి,, జెసి బాలయ్య, బాణావత్ మోహన్, నిమ్మల నీరజ్ రెడ్డి, పార్వతి రవి గౌడ్, నిమ్మల కపిల్ రెడ్డి, చిలుకూరి ప్రసాద్ రెడ్డి, జాన్కంపేట్ బసంత్ రెడ్డి, మల్కి సంజీవ్, గొల్ల రవి, వెల్మ శ్రీనివాస్ రెడ్డి, వెల్మ రాజేందర్ రెడ్డి, కట్టగవస్కర్, తలారి విజయ్, లింగంపల్లి స్వామి, మేకల సుమన్, గ్రామ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు





ఎల్లారెడ్డి ఎమ్మెల్యేను కలిసిన శెట్పల్లి సంగారెడ్డి పీఏసీఎస్ చైర్మన్ మణిగిరి నాగరాజు



ప్రజా జ్యోతి,లింగంపేట్ నవంబర్ 9 పీఏసీఎస్ నూతన భవనం, క్లస్టర్ గోదాములు, చెరువుల అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలని వినతి లింగంపేట్ మండలంలోని శెట్పల్లి సంగారెడ్డి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం (పీఏసీఎస్) అభివృద్ధికి సహకరించాలని కోరుతూ పీఏసీఎస్ చైర్మన్ మణిగిరి నాగరాజు, పాలకవర్గ సభ్యులు ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా శెట్పల్లి సంగారెడ్డి పీఏసీఎస్ నూతన భవన నిర్మాణానికి నిధులు కేటాయించాలని, సజ్జనపల్లి, పోల్కంపేట్ రూట్లలో క్లస్టర్ గోదాముల నిర్మాణానికి అనుమతులు మంజూరు చేసి నిధులు విడుదల చేయాలని కోరారు. అలాగే పోల్కంపేట్ చౌదరి చెరువు, బతకమ్మ కుంట అభివృద్ధి పనులను మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు.వారి వినతిపై ఎమ్మెల్యే మదన్ మోహన్ సానుకూలంగా స్పందిస్తూ, ప్రతిపాదిత అభివృద్ధి పనులను పరిశీలించి త్వరలోనే మంజూరు చేయించేందుకు కృషి చేస్తానని, పనులు ప్రారంభించేలా చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ మణిగిరి నాగరాజు, పాలకవర్గ సభ్యులు, గ్రామ కమిటీ అధ్యక్షుడు మసుల కృష్ణమూర్తి, సీనియర్ నాయకులు సంజీవ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అనుమతులు లేకుండానే అమ్మకాలా? కానుగోలుదారుల భవిష్యత్తుతో చెలగాటమా?

♦ మల్కాపూర్‌లో రెండు ప్రైవేట్ వెంచర్ల ఇష్టారాజ్యం..

♦ నిబంధనలు ఉల్లంఘిస్తున్నా పట్టించుకోని అధికారులు!

♦ ప్రాథమిక అనుమతులతోనే ప్లాట్ల విక్రయాలు.. దాదాపు 50 శాతం అమ్మకాలు జరిగినట్లు ఆరోపణలు!

♦ అనుమతి లేకుండానే ప్రహరీ గోడ నిర్మాణం.. రైతుల వ్యవసాయ భూములకు ముప్పు!

♦ రెండు నోటీసులకే పరిమితమైన పంచాయతీ కార్యదర్శి..

♦ మూడో నోటీసు జారీ చేయకపోవడంపై అనుమానాలు!

♦ ప్రజావాణిలో ఫిర్యాదులు.. పత్రికల్లో కథనాలు.. ♦ అయినా అధికారుల చర్యలు శూన్యం!

♦ ప్రజాప్రతినిధుల ఒత్తిళ్లా? వెంచర్ యజమానుల పలుకుబడా? జిల్లా కలెక్టర్ స్పందించాలి!

కొండాపూర్ ప్రజా జ్యోతి: ప్రజల కష్టార్జిత సొమ్ముతో ప్లాట్లు కొనుగోలు చేసే సామాన్యుల భవిష్యత్తుతో చెలగాటమాడుతున్నారా? నిబంధనలు పాటించాల్సిన ప్రైవేట్ వెంచర్ యజమానులు అనుమతుల విషయంలో ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నా సంబంధిత అధికారులు ఎందుకు మౌనం వహిస్తున్నారు? ఫిర్యాదులు చేసినా.. పత్రికల్లో కథనాలు ప్రచురించినా.. ప్రజావాణిలో అధికారుల దృష్టికి తీసుకెళ్లినా చర్యలు మాత్రం కనిపించడం లేదు. దీంతో కొండాపూర్ మండల పరిధిలోని మల్కాపూర్ గ్రామ శివారులో రెండు ప్రైవేట్ వెంచర్ల వ్యవహారం చర్చనీయాంశంగా మారింది.

ప్రాథమిక అనుమతులతోనే ప్లాట్ల విక్రయాలు!

మల్కాపూర్ గ్రామ శివారులోని రెండు ప్రైవేట్ వెంచర్లలో హెచ్ఎండిఏ నుంచి ప్రాథమిక అనుమతులు మాత్రమే ఉన్నప్పటికీ పూర్తిస్థాయి అనుమతులు రాకముందే పనులు కొనసాగుతున్నాయనే ఆరోపణలు ఉన్నాయి. మరో వెంచర్‌లో బ్రోచర్లు సిద్ధం చేసి ప్లాట్ల విక్రయాలు చేపట్టగా ఇప్పటికే దాదాపు 50 శాతం ప్లాట్లు విక్రయించినట్లు స్థానికంగా ఆరోపణలు వినిపిస్తున్నాయి. అన్ని అనుమతులు పొందకుండానే ప్లాట్లు విక్రయిస్తున్నట్లయితే రేపు కొనుగోలుదారులకు ఎదురయ్యే సమస్యలకు బాధ్యత ఎవరిది? వారి కష్టార్జిత సొమ్ముకు భరోసా ఎవరు ఇస్తారు? అన్న ప్రశ్నలు తలెత్తుతున్నాయి.

అనుమతి లేకుండానే ప్రహరీ గోడ నిర్మాణం!

మరో వెంచర్ చుట్టూ అవసరమైన అనుమతులు లేకుండానే ప్రహరీ గోడ నిర్మాణం చేపట్టి దాదాపు పూర్తి చేసినట్లు ఆరోపణలు ఉన్నాయి. చుట్టుపక్కల రైతుల వ్యవసాయ భూములు ఉండటంతో ప్రహరీ గోడ నిర్మాణం వల్ల భవిష్యత్తులో రైతులకు ఇబ్బందులు తలెత్తే అవకాశం ఉందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. నిర్మాణ అనుమతులు, స్థల హద్దులు, సంబంధిత నిబంధనలను పరిశీలించాల్సిన అధికారులు మాత్రం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

రెండు నోటీసులకే పరిమితమైన పంచాయతీ కార్యదర్శి!

వెంచర్లలో జరుగుతున్న నిర్మాణాలపై ఫిర్యాదులు అందడంతో పంచాయతీ కార్యదర్శి రెండు నోటీసులు జారీ చేసినట్లు సమాచారం. అయితే నోటీసులు జారీ చేసిన తర్వాత కూడా నిర్మాణ పనులు కొనసాగుతున్నాయనే ఆరోపణలు ఉన్నాయి. అలాంటప్పుడు తదుపరి చర్యలు ఎందుకు తీసుకోలేదు? మూడో నోటీసు ఎందుకు జారీ చేయలేదు? నిర్మాణాలను నిలిపివేసే అధికారం ఉన్నప్పటికీ ఎందుకు వెనుకడుగు వేస్తున్నారు? అన్న ప్రశ్నలు గ్రామస్థుల నుంచి వినిపిస్తున్నాయి. నోటీసులు ఇచ్చి చేతులు దులుపుకుంటే నిబంధనల ఉల్లంఘనలకు అడ్డుకట్ట పడుతుందా?



ప్రజావాణి ఫిర్యాదులు.. పత్రికా కథనాలు బేఖాతరు!

ఈ వ్యవహారంపై గతంలోనే వివిధ వార్తాపత్రికల్లో కథనాలు ప్రచురితమైనప్పటికీ అధికారుల్లో చలనం కనిపించడం లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. ప్రజావాణిలో ఫిర్యాదులు చేసినా ఫలితం లేకపోవడంతో ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారు. గ్రామస్థాయి నుంచి మండల స్థాయి, జిల్లా స్థాయి అధికారుల వరకు విషయం తెలిసినా నిర్మాణ పనులు కొనసాగుతుండటంపై అనేక అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.





ప్రజాప్రతినిధుల ఒత్తిళ్లా? అధికారుల నిర్లక్ష్యమా?

నిబంధనలకు విరుద్ధంగా పనులు జరుగుతున్నాయనే ఆరోపణలు ఉన్నప్పటికీ అధికారులు ఎందుకు కఠిన చర్యలు తీసుకోవడం లేదు? వెంచర్ యజమానుల పలుకుబడికి అధికారులు తలొగ్గుతున్నారా? ప్రజాప్రతినిధుల నుంచి ఒత్తిళ్లు ఉన్నాయా? లేక అధికారుల నిర్లక్ష్యమే కారణమా? అన్న చర్చ స్థానికంగా జోరందుకుంది. ఈ ప్రశ్నలకు సంబంధిత అధికారులు బహిరంగంగా సమాధానం చెప్పాల్సిన అవసరం ఉంది.

జిల్లా కలెక్టర్ ఇప్పటికైనా స్పందించాలి!

మల్కాపూర్ గ్రామ శివారులోని రెండు వెంచర్లపై జిల్లా కలెక్టర్ తక్షణమే విచారణకు ఆదేశించాలని గ్రామస్థులు కోరుతున్నారు. హెచ్ఎండిఏ నుంచి పొందిన అనుమతులు, పంచాయతీ అనుమతులు, ప్రహరీ గోడ నిర్మాణానికి సంబంధించిన అనుమతులు, ప్లాట్ల విక్రయాల వివరాలను క్షేత్రస్థాయిలో పరిశీలించాలి. నిబంధనల ఉల్లంఘనలు జరిగినట్లు తేలితే వెంచర్ యజమానులపై చట్టపరమైన చర్యలు తీసుకోవడంతో పాటు అనుమతులు లేని నిర్మాణ పనులను నిలిపివేయాలని డిమాండ్ చేస్తున్నారు. అలాగే ఫిర్యాదులు అందినా చర్యలు తీసుకోని అధికారుల బాధ్యతను కూడా నిర్ధారించాలని కోరుతున్నారు.అనుమతులు లేకుండా ప్లాట్లు అమ్మితే కొనుగోలుదారుల పరిస్థితి ఏమిటి? అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోవాల్సిన అధికారులే మౌనం వహిస్తే సామాన్య ప్రజలకు న్యాయం చేసేది ఎవరు? ఇప్పటికైనా జిల్లా యంత్రాంగం మేల్కొని చర్యలు తీసుకుంటుందా? లేక అక్రమాలపై ఆరోపణలు కొనసాగుతున్నా అధికారుల మౌనం ఇలాగే కొనసాగుతుందా? అన్నది వేచి చూడాల్సిందే!





ప్రజాపాలనే లక్ష్యం ప్రజల సంక్షేమమే ధ్యేయం

♦ స్థానిక ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి

నర్సాపూర్ 9నవంబర్ (ప్రజాజ్యోతి) మెదక్ జిల్లా ఇన్‌చార్జి మంత్రి,రాష్ట్ర కార్మిక, ఉపాధి,శిక్షణ,కర్మాగారాలు మరియు గనుల శాఖ మంత్రి శ్రీ గడ్డం వివేక్ వెంకటస్వామి నర్సాపూర్ నియోజకవర్గ పర్యటనలో మెదక్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ శ్రీమతి చిలుముల సుహాసిని రెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా నర్సాపూర్ మండలంలోని రామచంద్రాపురం గ్రామంలో పశువైద్య ఆరోగ్య శిబిరం, తుల్జారాంపేటలో గ్రామపంచాయతీ భవన ప్రారంభోత్సవం, నర్సాపూర్ పట్టణంలో ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాల పంపిణీ, కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ, ఇందిరమ్మ ఇళ్ల ప్రారంభోత్సవ కార్యక్రమాల్లో పాల్గొన్నారు.తెలంగాణలో ప్రజా ప్రభుత్వం అంటే ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పాలన సాగించడం. గౌరవ ముఖ్యమంత్రి శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేసే దిశగా ప్రజా సంక్షేమ కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్తోంది. మహిళలకు మహాలక్ష్మి పథకం ద్వారా ఉచిత బస్సు ప్రయాణం, గృహజ్యోతి ద్వారా ఉచిత విద్యుత్, రైతులకు రైతు భరోసా, రైతు రుణమాఫీ, ఇందిరమ్మ ఇళ్ల ద్వారా పేదలకు సొంతింటి కల సాకారం చేసే ప్రయత్నం, సన్నబియ్యం పంపిణీ,ఆరోగ్యశ్రీ వంటి పథకాల ద్వారా వివిధ వర్గాల ప్రజలకు సంక్షేమ ఫలాలు అందించే దిశగా ప్రభుత్వం చర్యలు చేపడుతోంది. గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక సదుపాయాల కల్పన, విద్య,వైద్యం, వ్యవసాయం, యువతకు ఉపాధి, మహిళా సాధికారతకు ప్రాధాన్యతనిస్తూ తెలంగాణ అభివృద్ధి ప్రయాణాన్ని కొనసాగిస్తోంది. అధికారం అనేది చేరాలని ఆకాంక్షిస్తున్నాం.

మార్షల్ ఆర్ట్స్‌లో వెల్మకన్న పాఠశాల విద్యార్థి జాతీయ స్థాయి ప్రతిభ



కౌడిపల్లి నవంబర్ 09 ప్రజా జ్యోతి: ఈ నెల 1వ తేదీ నుండి 7వ తేదీ వరకు డిల్లీలో నిర్వహించిన స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ (ఎస్.జి.ఎఫ్) ఆధ్వర్యంలో మార్షల్ ఆర్ట్స్ లోని థాంగ్-టా అండర్ 17-కేటగిరీ 56 విభాగంలో వెల్మకన్న పాఠశాల విద్యార్థి ఆర్.గణేష్ , 8 తరగతి జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొన్నందున సోమవారం వెల్మకన్న గ్రామ సర్పంచ్ శివనీల సతీష్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు సరోజ =. గణేష్ ను శాలువాతో సన్మానించారు. అనంతరం వారు మాట్లాడుతూ వెల్మకన్న పాఠశాల విద్యార్థి రాష్ట్ర స్థాయిలో ఎంపికై జాతీయ స్థాయి పోటీలో డిల్లీలో పాల్గొనడం వెల్మకన్న గ్రామానికి, పాఠశాల కు గర్వించ తగ్గ విషయం, సంతోషం వ్యక్తం చేస్తున్నాం అన్నారు. ఇంకా మరెన్నో విజయాలు సాధించాలని కోరుతూ విద్యార్థి ప్రతిభను జాతీయ స్థాయిలో తీసుకెళ్లడానికి కారణమైన పూర్ణ చందర్ పిడి సార్ ను ప్రత్యేకంగా అభినందిస్తున్నాను అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు నాగేంద్ర ప్రసాద్,లింగమయ్య, జాని, మౌనిక, సల్మా, చంద్రశేఖర్, వెంకటేశం, స్వామి, శాంత కుమారి, జ్యోతి, చంద్రమణి, మొగులయ్య, యాదగిరి విద్యార్థులు పాల్గొన్నారు.

కౌడిపల్లిలోని ఇందిరమ్మ ఇళ్ళల్లో దీపావళి సంబరాలు



కౌడిపల్లి నవంబర్ 09 ప్రజా జ్యోతి: ఇళ్లు కట్టుకోవడం అనేది ప్రతి ఒక్క ఆడపడుచు ఇంటి కల ఆ కలను ఇందిరమ్మ ఇండ్ల రూపంలో కాంగ్రెస్ ప్రభుత్వం నెరవేర్చింది. ప్రతి గ్రామంలో ఇప్పుడు ఇందిరమ్మ ఇండ్ల లో దీపావళి పండుగను ప్రతి ఆడపడుచు ఆనందంగా,జరుపుకుంటుంది. అని కౌడిపల్లి గ్రామ సర్పంచ్,మండలం సర్పంచ్ ల ఫోరం అధ్యక్షుడు,జిల్లా ఫోరం ఉపాధ్యక్షుడు చంద్రం కృష్ణ గౌడ్ అన్నారు మీడియా తో మాట్లాడుతూ ఈరోజు దీపావళి సందర్భంగా పంజరి రాణి, చంద్రకళ, రాజం ప్రవళిక ఇందిరమ్మ ఇళ్లలో దీపావళి పండుగను కౌడిపల్లి పంచాయతీ పాలక వర్గం ,గ్రామస్థులు, లబ్ధిదారుల కుటుంబాలతో కలిసి జరుపుకోవడం జరిగింది అన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ శ్వేత మల్లికార్జున్, వార్డు సభ్యులు మాధవి మహేష్, లక్ష్మీ శరత్, దేవేందర్, కరోబర్ ఎల్లం, నాయకులు తిరుమలేశ్, వెంకటేశ్వర రావు,రమేష్ తదితరులు పాల్గొన్నారు.

పేదింట్లో పెద్ద పండుగ

★ ఘనంగా సీఎం రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు
★ ఇందిరమ్మ ఇంట్లో దీపావళి సంబరం







చిన్నకోడూరు, నవంబర్09, (ప్రజాజ్యోతి):- ప్రజాపాలనలో ప్రజలంతా సంతోషంగా ఉండాలన్నదే సీఎం రేవంత్ రెడ్డి తపన అని అందులో భాగంగానే ఇందిరమ్మ ఇండ్లలో దీపావళి సందర్భంగా పెద్ద పండుగ జరుగుతుందని మార్కెట్ కమిటీ చైర్మన్ మీసం మహేందర్ యాదవ్ సంతోషం వ్యక్తం చేశారు.ఆదివారం నాడు మండల కేంద్రంలో ఇందిరమ్మ ఇంటలో దీపావళి పండుగను ఘనంగా నిర్వహించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదినం సందర్భంగా సీఎం ఫ్లెక్సీకీ పాలాభిషేకం చేసిన అనంతరం కేకును కట్ చేశారు.ఈ సందర్భంగా చైర్మన్ మహేందర్ మాట్లాడుతూ ప్రజా సంక్షేమం కొరకు ప్రజాపాలన సాగిస్తున్న రేవంత్ రెడ్డి దేవుడి దయతో సంపూర్ణ ఆరోగ్యంతో ఉండాలని ఆకాంక్షిస్తున్నానన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం నేడుఇల్లు లేని పేదలకు ఇందిరమ్మ ఇల్లు అందించి నిరుపేద కుటుంబానికి సొంతింటి కలను నెరవేర్చిందన్నారు. మరో పది ఏండ్ల పాటు కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో సుభిక్షమైన పాలన అందిస్తుందన్నారు. కార్యక్రమంలో జిలా ప్రధాన కార్యదర్శి పరుశురాం, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు సలీం, భూపతిరెడ్డి, లక్ష్మి, అశోక్ గౌడ్, ఎస్సీసెల్ మండల అధ్యక్షులు మంద శ్రీకాంత్, సీనియర్ నాయకులు రాజేష్, గణేష్, జయంత్, శ్రీనివాస్, హరిబాబు, వెంకట్, మహేందర్ రెడ్డి, ప్రశాంత్, ఎల్లయ్య, రాజు, గ్రామ శాఖ అధ్యక్షులు, గొట్టిపర్తి చందు,నక్కరాజు, కాల్వజగన్, శేషు, నరేష్, దొమ్మాట శ్రీనివాస్, ఇందిరమ్మ కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

నిరుపేదల జీవితాల్లో వెలుగులు నింపిన ప్రభుత్వం

★ దుబ్బాక నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి
★ ఇందిరమ్మ ఇళ్లలో దీపావళి వేడుకల్లో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు
★ ఇందిరమ్మ లబ్ధిదారుల మధ్య రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు



తొగుట, నవంబర్ 09 (ప్రజాజ్యోతి): రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం ఏర్పాటు అయ్యాక గూడు లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు కట్టించి వారి జీవితాల్లో కాంగ్రెస్ ప్రభుత్వం వెలుగులు నింపిందని దుబ్బాక నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి సంతోషం వ్యక్తం చేశారు. దీపావళి పండుగ సందర్భంగా ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఇండ్లలో దీపావళి సంబరాలు జరుపుకోవాలని పార్టీ అధిష్టానం ఇచ్చిన ఆదేశాల మేరకు తొగుట మండలం తుక్కాపూర్ గ్రామంలో ఆదివారం దుబ్బాక నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ప్రభుత్వం నిర్మించిన ఇందిరమ్మ ఇండ్లలో లబ్ధిదారులతో కలిసి దీపావళి వేడుకలు ఘనంగా జరుపుకొన్నారు. ఆదివారం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదినం సందర్భంగా కాంగ్రెస్ నాయకులు కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకొన్నారుఈ సందర్భంగా చెరుకు శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇళ్ల పథకంలో భాగంగా తుక్కాపూర్ గ్రామానికి చెందిన నెవూరి అర్షిత వెంకటరెడ్డి, చిక్కుడు మహేశ్వరి ఉప్పలయ్య ఇళ్ల వద్ద నిర్వహించిన దీపావళి పండగను గ్రామ ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి దీపావళి వేడుకలు నిర్వహించామని, పేద, మధ్యతరగతి కుటుంబాలకు సొంతింటి కలను సాకారం చేయాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని అమలు చేస్తోందని, అర్హులైన పేద కుటుంబాలకు ఇళ్ల నిర్మాణానికి ఆర్థిక సహాయం అందిస్తూ వారి జీవితాల్లో కొత్త వెలుగులు నింపేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని పేర్కొన్నారు. ఇందిరమ్మ ఇళ్ల పథకం కేవలం ఇల్లు నిర్మించడమే కాకుండా పేద కుటుంబాలకు ఆత్మగౌరవం, భద్రత, భరోసా కల్పించే కార్యక్రమమని కొనియాడారు. దీపావళి పండుగ సందర్భంగా ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల కుటుంబాలతో కలిసి వేడుకల్లో పాల్గొనడం సంతోషంగా ఉందన్నారు. పేదల ఇళ్లలో వెలుగులు నింపుతూ, ప్రతి కుటుంబానికి సొంతింటి భరోసా కల్పించాలనే ప్రభుత్వ లక్ష్యానికి ఇందిరమ్మ ఇళ్ల పథకం ఒక నిదర్శనంగా నిలుస్తోందని తెలిపారు. బడుగు బలహీన వర్గాల ప్రజలకు అండగా ఉండేది కేవలం కాంగ్రెస్ పార్టీ మాత్రమే అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ చిక్కుడు కళావతి స్వామి, ఉప సర్పంచ్ బోయిని కవిత బాలరాజు, మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు చిక్కుడు ఉప్పలయ్య, తుక్కాపూర్ గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బర్రెంకల స్వామి, ఇందిరమ్మ కమిటీ సభ్యులు చిక్కుడు భాస్కర్, చిక్కుడు గోపాల్, చెరుకు మధుసూదన్ రెడ్డి, లింగాల కృష్ణ, సోషల్ మీడియా ప్రతినిధి చిక్కుడు స్వామి, గ్రామ కారోబార్ ఊళ్ళెంగుల యాదగిరి, వాటర్‌మెన్ బర్రెంకల ప్రభాకర్, పారిశుద్ధ్య కార్మికులు లింగాల స్వామి, సలయ్య తదితరులు పాల్గొన్నారు.

రైతులు పంటల మార్పిడిపై దృష్టి పెట్టాలి

★ నీటి లభ్యతను బట్టి పంటలు సాగు చేయాలి.. పశుసంపదను పెంచుకోవాలి
★ మెదక్ జిల్లా తాగునీటి అవసరాలకు సింగూరు జలాల వినియోగానికి ప్రాధాన్యత ఇస్తాం
★ రాంచంద్రాపూర్‌లో సమగ్ర పశు సంవర్ధక శిబిరంలో మంత్రి వివేక్ వెంకటస్వామి









నవంబర్ 9 మెదక్ జిల్లా బ్యూరో ప్రజాజ్యోతి : ఎల్‌నినో ప్రభావంతో భూగర్భ జలమట్టాలు తగ్గుతున్న నేపథ్యంలో రైతులు పంటల మార్పిడిపై దృష్టి పెట్టాలని, నీటి లభ్యతను బట్టి పంటలు సాగు చేయాలని శక్తి, గనుల శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి అన్నారు. వ్యవసాయంతో పాటు పశుపోషణను అభివృద్ధి చేసుకోవడం ద్వారా రైతులు అదనపు ఆదాయ మార్గాలను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. మెదక్ జిల్లా ప్రజల తాగునీటి అవసరాలకు సింగూరు జలాలను వినియోగించే అంశానికి ప్రాధాన్యత ఇస్తామని తెలిపారు. సోమవారం మెదక్ జిల్లా నర్సాపూర్ మండలం రాంచంద్రాపురం గ్రామంలో పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన సమగ్ర పశు సంవర్ధక శిబిరంలో మెదక్ ఎంపీ మాధవనేని రఘునందన్ రావు, నర్సాపూర్ ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డితో కలిసి మంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా పశువులకు, గొర్రెలకు గాలికుంటు వ్యాధి నివారణ, నట్టల నివారణ మందులను పంపిణీ చేశారు. జిల్లాలో పశువులు, గొర్రెలు, మేకలకు అందుతున్న వైద్య సేవలపై పశు వైద్యులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా గొర్రెల కాపరులు మంత్రికి గొర్రెను బహూకరించారు. ఈ సందర్భంగా మంత్రి వివేక్ వెంకటస్వామి మాట్లాడుతూ.. ఎల్‌నినో ప్రకృతి వైపరీత్యమని, ప్రకృతి వైపరీత్యాలను ఎవరూ నియంత్రించలేరని, అయితే ముందస్తు జాగ్రత్తలతో వాటి ప్రభావాన్ని తగ్గించుకో వచ్చని తెలిపారు. ఎల్‌నినో ప్రభావంతో రాష్ట్రంలో వర్షాలు తగ్గుముఖం పట్టాయని, భూగర్భ జలమట్టాలు పడిపోతున్నాయని అన్నారు. ఇప్పటికే భూగర్భ జలమట్టాలు సుమారు మూడు మీటర్లు తగ్గినట్లు అధికారులు అంచనా వేస్తున్నారని, రానున్న రోజుల్లో మరింత తగ్గే అవకాశం ఉందని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా సుమారు 35 లక్షల బోర్‌వెల్స్ ఉన్నాయని, అక్టోబర్ నెలలోనే 20 వేల మెగావాట్ల విద్యుత్ వినియోగం జరిగిందని మంత్రి తెలిపారు. రైతులు నీటిని, విద్యుత్‌ను పొదుపుగా వినియోగించుకోవాలని సూచించారు. వరి సాగుకు అధికంగా నీరు, విద్యుత్ అవసరమవుతాయని, నీటి లభ్యత తగ్గుతున్న నేపథ్యంలో ప్రత్యామ్నాయ పంటల సాగుపై దృష్టి పెట్టాలని అన్నారు. రైతులు ఇప్పటి నుంచే పంటల మార్పిడిని చేపట్టకపోతే వచ్చే యాసంగి సీజన్‌లో నీటి కొరత కారణంగా పంట నష్టాలు ఎదురయ్యే ప్రమాదం ఉందని తెలిపారు. ఎల్‌నినో ప్రభావంతో రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను కేంద్ర ప్రభుత్వం ప్రత్యేకంగా పరిగణించాలని కోరారు. రాష్ట్ర రైతులను ఆదుకునేందుకు అన్ని రాజకీయ పార్టీలతో అఖిలపక్ష ప్రతినిధి బృందాన్ని ఢిల్లీకి తీసుకెళ్లి ప్రధానమంత్రి నరేంద్ర మోదీని కలిసి సహాయం కోరుతామని తెలిపారు. ప్రకృతి వైపరీత్యాల వల్ల రైతులకు ఎదురయ్యే నష్టాలను తగ్గించేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సమన్వయంతో పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు. తన తండ్రి కాకా వెంకటస్వామి ఈ ప్రాంతానికి సాగునీరు అందించేందుకు గతంలో ఎంతో కృషి చేశారని మంత్రి గుర్తుచేశారు. ప్రాణహిత ప్రాజెక్టు ద్వారా ఈ ప్రాంతానికి సాగునీరు అందించాలన్నది ఆయన కల అని తెలిపారు. ప్రాజెక్టు కోసం గతంలో సుమారు రూ.11 వేల కోట్ల మేర ఖర్చు జరిగిందని పేర్కొన్నారు. ప్రాణహిత ప్రాజెక్టును ముందుకు తీసుకెళ్లేందుకు మహారాష్ట్ర ప్రభుత్వంతో చర్చలు జరపాల్సిన అవసరం ఉందన్నారు. మహారాష్ట్ర 150 మీటర్ల నీటి మట్టానికి అంగీకరిస్తే ఈ ప్రాంతానికి సాగునీరు అందించే అవకాశాలు మెరుగుపడతాయని తెలిపారు. ఈ విషయంలో తెలంగాణ బీజేపీ ఎంపీలు, ఇతర ప్రజాప్రతినిధులు సమష్టిగా కృషి చేయాలని కోరారు. సాగునీటి సమస్య రాజకీయాలకు అతీతమైన అంశమని, రైతుల ప్రయోజనాలే ప్రధానంగా అందరూ కలిసి పనిచేయాలని అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా నీటిని పంపింగ్ చేయాలన్న ప్రతిపాదనలపై స్పందిస్తూ.. ప్రాజెక్టులో పంపింగ్, నీటి నిల్వ, విద్యుత్ అవసరాలు, సాంకేతిక పరిస్థితులను పరిగణనలోకి తీసుకుని నిర్ణయాలు తీసుకోవాల్సి ఉంటుందని తెలిపారు. ప్రాజెక్టు మరమ్మతులకు అవసరమైన సాంకేతిక పరీక్షలు, బోర్‌వెల్స్ పరిశీలన పూర్తయ్యాక తదుపరి చర్యలు చేపట్టే అవకాశం ఉంటుందని వివరించారు.సింగూరు జలాల వినియోగంపై స్థానిక ప్రజాప్రతినిధులు చేసిన విజ్ఞప్తులను పరిశీలిస్తామని మంత్రి తెలిపారు. ఈ అంశంపై నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డితో మాట్లాడి మెదక్ జిల్లా అవసరాలకు ప్రాధాన్యత ఇచ్చేలా ప్రయత్నిస్తానని హామీ ఇచ్చారు. జిల్లా ప్రజలకు తాగునీటి కొరత లేకుండా ప్రభుత్వం తగిన చర్యలు తీసుకుంటుందని భరోసా ఇచ్చారు. సమగ్ర పశుసంవర్ధక శిబిరాల ద్వారా పశువులకు వైద్య సేవలు అందించడంతో పాటు రైతులకు పశు పోషణపై అవగాహన కల్పించడం అభినందనీయమని మంత్రి తెలిపారు. వ్యవసాయంతో పాటు పశుపోషణను ఆదాయ వనరుగా అభివృద్ధి చేసుకోవాలని రైతులకు సూచించారు.మెదక్ ఎంపీ మాధవనేని రఘునందన్ రావు మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం పశుసంక్షేమం కోసం అనేక కార్యక్రమాలు చేపడుతోందని, నేషనల్ లైవ్‌స్టాక్ మిషన్ ద్వారా గ్రామాల్లో పశుసంపదను పెంచేందుకు, గాలికుంటు వ్యాధి నివారణకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. మెదక్ జిల్లా ప్రజలకు మంచినీటి కొరత లేకుండా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు.నర్సాపూర్ ఎమ్మెల్యే వాకిటి సునీతా లక్ష్మారెడ్డి మాట్లాడుతూ.. పశుసంపద పెంపుతో పాటు పాల ఉత్పత్తి, ఇతర పశుసంవర్ధక ఉత్పత్తులను పెంచాలని కోరారు. . పశువులకు ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని, ప్రత్యామ్నాయ పంటల సాగుపై రైతులకు క్షేత్రస్థాయిలో అవగాహన కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మెదక్ జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్, గ్రంథాలయ సంస్థ చైర్మన్ సుహాసిని రెడ్డి, రాంచంద్రాపూర్ సర్పంచ్ గీతా నరేందర్, నర్సాపూర్ మున్సిపల్ చైర్‌పర్సన్ లక్ష్మీ రాజు యాదవ్, నర్సాపూర్ ఆర్డీవో రామకృష్ణ, జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి ఆదిత్య వర్మ, ఉప సర్పంచ్ నవీన్, ప్రజాప్రతినిధులు, అధికారులు, రైతులు, పశుపోషకులు పాల్గొన్నారు.

పేదల సంక్షేమమే కాంగ్రెస్ లక్ష్యం

★ ఘనంగా సీఎం రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు
★ మున్సిపల్ అధ్యక్షులు రామచంద్రారెడ్డి ఆధ్వర్యంలో వేడుకలు
★ దుబ్బాక నియోజకవర్గ అభివృద్ధికి కృషి
★ దుబ్బాక నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ చెరుకు శ్రీనివాస్ రెడ్డి









దుబ్బాక ప్రతినిధి, నవంబర్ 09 (ప్రజా జ్యోతి) పేదల సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ పార్టీ కృషి చేస్తుందని దుబ్బాక కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ఆదివారం రోజున దుబ్బాక పట్టణంలో కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ అధ్యక్షులు మల్లు గారి రామచంద్ర రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకల్లో ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.దుబ్బాక బస్టాండ్ వద్ద కేకును కట్ చేసి సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా చెరుకు శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ... దుబ్బాక ప్రాంత ప్రజలంతా దీపావళి పండుగను సుఖ సంతోషాల మధ్య జరుపుకుని నిండు నూరేళ్లు అష్ట ఐశ్వర్యాలతో తులతూగాలని వేడుకున్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేద ప్రజలకు అనేక సంక్షేమ పథకాలు తీసుకురావడం సంతోషకరంగా ఉందన్నారు. ఎంతోమంది ఇందిరమ్మ రాజ్యం వస్తే రాష్ట్రం అభివృద్ధి చెందుతున్న ఆకాంక్షను నేడు రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను అమలు చేసి తెలంగాణలో నిరుపేద కుటుంబాలకు దీపావళి పండుగను పురస్కరించుకొని ఇందిరమ్మ కన్న కలలు నిజం చేయడం జరిగిందన్నారు . మూడేళ్ల ప్రజా పాలనలో ఇందిరమ్మ రాజ్యం ద్వారా పేద ప్రజలకు ఎన్నో సంక్షేమ పథకాలు అందుతున్నాయని, కొత్త రేషన్ కార్డుల పంపిణీ, సన్నబియ్యం పంపిణీ, ఏకకాలంలో రైతు రుణమాఫీ, గృహజ్యోతి పథకం ద్వారా 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, ఇందిరమ్మ ఇళ్ల మంజూరు వంటి అనేక ప్రజా సంక్షేమ కార్యక్రమాలను ప్రభుత్వం అమలు చేస్తుందన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత కొత్త రేషన్ కార్డుల పంపిణీతో పాటు పేద ప్రజల సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట వేస్తోంది. గత ప్రభుత్వాల ఆర్థిక విధ్వంసం కారణంగా అనేక ఆర్థిక ఇబ్బందులు ఎదురవుతున్నప్పటికీ, పేద ప్రజల సంక్షేమం, అభివృద్ధి విషయంలో ఎక్కడా రాజీ పడకుండా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు అద్భుతమైన పాలన అందిస్తున్నారు.తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు రానున్న రోజుల్లో ఇంకా గొప్పగా జరుపుకోని, నిరుపేద కుటుంబాలకు బాసటగా నిలవాలని వారు కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ లు శ్రీరామ్ సరస్వతి - నరేందర్, అనంతుల భాగ్యమ్మ - శ్రీనివాస్ , తునికి సురేష్, ఐయిరేని అఖిల - సాయి తేజ గౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్ కొంగరి రవి, మండల పార్టీ అధ్యక్షులు కడుదూరి నరేందర్ రెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి మచ్చ శ్రీనివాస్, కాంగ్రెస్ నాయకులు మట్ట కిషన్ రెడ్డి, సత్తు శ్రీనివాస్ రెడ్డి, గడిల జనార్దన్ రెడ్డి, చెక్కపల్లి పద్మయ్య, సిరిసిల్ల నరేష్, వెంకటేష్, మహిళా నాయకులు ఆలేరు సరోజన, లక్ష్మి ఆయా గ్రామాల సర్పంచులు ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

సద్గురు స్వామి సమర్థ కృషితో అభివృద్ధి: హర్షం వ్యక్తం చేస్తున్న దుబ్బాక ప్రజలు





దుబ్బాక నవంబర్ 09 (ప్రజా జ్యోతి) సద్గురు స్వామి సమర్థ మహారాజ్ కృషితో దుబ్బాక పట్టణం అభివృద్ధి దిశగా కొనసాగడం ఎంతో సంతోషకరంగా ఉండాలి మున్సిపల్ చైర్‌పర్సన్ శ్రీరామ్ సంగీత - రవీందర్ దుబ్బాక ఎస్సై కీర్తి రాజులు అన్నారు. దుబ్బాక మున్సిపాలిటీ పరిధిలోని రామసముద్రం కట్ట, పెద్ద చెరువు కట్ట పై పేరుకుపోయిన గడ్డిని తొలగించి, మరియు దుబ్బాక పట్టణంలో ఉన్న డివైడర్లకు, వీధి పైపులకు రంగులు వేయించడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... సద్గురు స్వామి సమర్థ మహారాజ్ చేస్తున్న సేవలపట్ల దుబ్బాక ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. అంతేకాకుండా దుబ్బాక నియోజకవర్గం లో స్వామి సమర్థ మహారాజ్ అన్ని గ్రామాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం చాలా సంతోషకరంగా ఉందన్నారు. నిరుపేద వికలాంగులకు ట్రై సైకిల్లు పంపిణీ చేయడం జరిగిందన్నారు. సద్గురు స్వామి సమర్థ మహారాజ్ చేస్తున్న సేవల పట్ల దుబ్బాక ప్రజలు స్వామివారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

రాజేంద్రనగర్ ఔటర్ రింగ్ రోడ్డుపై ఘోర రోడ్డు ప్రమాదం

- టిప్పర్ లారీని వెనకాల నుంచి ఢీకొన్న ఆటో ట్రాలీ
- ముగ్గురు మృతి, పదిమందికి గాయాలు, ఇద్దరు పరిస్థితి విషమం
- మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా ఆస్పత్రికి తరలింపు
- కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న రాజేంద్రనగర్ పోలీసులు
- శంషాబాద్ నుంచి మొయినాబాద్ వెళ్తుండగా ఘటన









రాజేంద్రనగర్, నవంబర్ 09 (ప్రజా జ్యోతి) : పనులు ముగించుకుని ఆటో ట్రాలీ లో 17 మంది కూలీలు శంషాబాద్ వైపు నుండి మొయినాబాద్ వైపు ఔటర్ రింగ్ రోడ్డుపై వెళ్తున్న గా ఒక్కసారిగా అదుపుతప్పి ముందల వెళుతున్న టిప్పర్ లారీని ఆటో ట్రాలీ ఢీకొనడంతో ఆటోలో ఉన్న ముగ్గురు మృతి చెంది, మరో 10 మందికి తీవ్ర గాయాలు అయిన ఘటన రాజేంద్రనగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఔటర్ రింగ్ రోడ్డుపై చోటుచేసుకుంది. రాజేంద్రనగర్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలం ముచ్చింతల్ చిన్న జీయర్ స్వామి ఆశ్రమంలో మొక్కలు నాటే పనులు ముగించుకుని, కూలీలు ఆటోలో పెద్ద గోల్కొండ నుంచి ఔటర్ రింగ్ రోడ్డు గుండా మొయినాబాద్ వైపు 17 మంది కూలీలు తిరిగి ఆటో ట్రాలీలో ప్రయాణమయ్యారు. రాజేంద్రనగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఔటర్ రింగ్ రోడ్డు అప్ప జంక్షన్ వద్దకు రాగానే, వేగంగా దూసుకొచ్చిన ఆటో ముందు వెళ్తున్న టిప్పర్ను వెనుక వైపు నుంచి బలంగా ఆటో ట్రాలీ ఢీకొట్టింది. ఈ ప్రమాద సమయంలో ఆటోలో సామర్థ్యానికి మించి ప్రయాణికులు ప్రయాణిస్తున్నారు. ఈ ప్రమాదంలో ఆటోలో ప్రయాణిస్తున్న సురేజ్ (35), పెంటయ్య (45), లింగరాజు (35) ముగ్గురు కూలీలు తీవ్ర గాయాల పాలు అయ్యారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని గాయాల పాలైన సూరజ్, పెంటయ్య, లింగరాజులను చికిత్స నిమిత్తం ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. కాగా చికిత్స పొందుతూ ముగ్గురు మృతి చెందారు. మరో ఇద్దరి కూలీల ఆరోగ్య పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలిపారు. స్వల్ప గాయాలకు గురైన కూలీలను చికిత్స నిమిత్తం పోలీసులు సమీపంలోని ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటనలో వేగంగా దూసుకు వెళ్లిన ఆటో టిప్పర్ ను ఢీ కొట్టిందని పోలీసుల ప్రాథమిక విచారణలో తెలిసింది. ఈ ఘటనపై కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

తుది శ్వాస వరకు శ్రీ భగవద్రామానుజుల సందేశ వ్యాప్తికే కృషి

- శ్రీ త్రిదండి చిన్న జీయర్ స్వామి
- వేడుకల్లో పాల్గొన్న రాష్ట్ర మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, మాజీ మంత్రి హరీష్ రావు, మై హోమ్ చైర్మన్ జూపల్లి కృష్ణారావు
- యతీంద్ర సప్తతి' పేరుతో జరుగుతున్న స్వామి వారి 70వ జన్మదిన వేడుకలకు వేలాదిగా తరలివచ్చిన భక్తులు
- వేద పండితులకు జీయర్ పురస్కారం, విద్వన్మణి పురస్కారం ప్రదానం 'సహస్ర' పేరుతో శాశ్వత నిధి ఏర్పాటు ప్రకటన



రాజేంద్రనగర్, నవంబర్ 09 (ప్రజా జ్యోతి) : తుది శ్వాస వరకు శ్రీ భగవద్రామానుజుల సందేశ వ్యాప్తికే కృషి చేస్తానని శ్రీ త్రిదండి చిన్న జీయర్ స్వామి పేర్కొన్నారు. రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలం ముచ్చింతల్‌లోని చిన్న జీయర్ స్వామి ఆశ్రమంలో ఆదివారం శ్రీ త్రిదండి చిన్న జీయర్ స్వామి వారి 70వ జన్మదిన వేడుకల మొదటి రోజున వేలాది మంది భక్తులు పాల్గొన్నారు. వివిధ పీఠాలకు చెందిన పలువురు జీయర్ స్వాములు హాజరవగా, ఐదు రోజుల ఉత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి.

ఈ వేడుకలలో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, మాజీ మంత్రి హరీష్ రావు, మై హోమ్ చైర్మన్ జూపల్లి కృష్ణారావుతోపాటు అనేకమంది ప్రముఖులు పాల్గొని స్వామి వారి ఆశీర్వాదాలు తీసుకున్నారు.

ఈ సందర్భంగా శ్రీ చిన్న జీయర్ స్వామి మాట్లాడుతూ తన జీవితం శ్రీ భగవద్రామానుజుల సందేశ వ్యాప్తికే అంకితమని, తుది శ్వాస వరకు దాని బలోపేతానికి కృషి చేస్తానని అన్నారు. తన పర్యవేక్షణలో పనిచేస్తున్న వివిధ సంస్థలు సమాజంలోని నిర్దిష్టమైన అవసరాలను తీర్చడానికి స్థాపించినవేనని తెలిపారు. ప్రాచీన విజ్ఞాన వ్యవస్థలను పరిరక్షించడానికి, సమాజంలో వైదిక క్రతువులు నిర్వహించగల అర్హులైన వ్యక్తులకు కొరత లేకుండా చూడటానికి వైదిక పాఠశాలలను ప్రారంభించినట్లు చెప్పారు. దృష్టి లోపం ఉన్నవారి కోసం నేత్ర విద్యాలయాలు, గిరిజన విద్యార్థుల కోసం గురుకులాలు, మహిళల్లో ఆరోగ్య అవగాహన కోసం మహిళా ఆరోగ్య వికాస్ వంటి సంస్థలను ప్రారంభించి, నడపగలిగామంటే అందుకు శిష్యులు అందించిన అచంచలమైన సహకారం, ప్రోత్సాహమే కారణమని స్వామి వారు అన్నారు. శిష్యుల నుంచే తనకు శక్తి అంకితభావం లభిస్తాయని, అందుకే తాను యువకుడిలా కనిపిస్తానని చెప్పారు. తన కార్యక్రమాలకు నిరంతరం సేవ, సహకారం అందిస్తున్నందుకు వారికి కృతజ్ఞతలు తెలిపారు. సహస్ర పేరుతో శాశ్వత నిధి ఏర్పాటు ప్రకటనను ప్రస్తావిస్తూ, తాను స్థాపించిన అన్ని సంస్థలు దీని ద్వారా వచ్చే ఆదాయంతో చాలా కాలం కొనసాగేలా చేయడానికే దీనిని ఏర్పాటు చేస్తున్నామని స్వామి వారు తెలిపారు. భవిష్యత్ తరాలకు కూడా భగవద్రామానుజుల సందేశాన్ని అందించడానికి ఈ నిధి స్థిరమైన ఆర్థిక ఆధారాన్ని కల్పిస్తుందన్నారు. ఈ శాశ్వత నిధి ఏర్పాటుపై ఆసక్తి ఉన్నవారు కనీసం ఒక లక్ష రూపాయలు విరాళంగా ఇవ్వవచ్చని కోరారు. సహస్ర నిధి వివరాలను ఇంకా రూపొందిస్తున్నామని, నిపుణుల సలహాతో లోపాలకు తావులేని నిర్మాణాన్ని తీర్చిదిద్దుతున్నామని, ఆసక్తి నమోదు చేసుకున్నవారికి వాటిని తెలియజేస్తామని చెప్పారు.



పరిగిలో ఘనంగా 'మా ఇందిరమ్మ ఇంటి దీపావళి' కార్యక్రమం

ఇందిరమ్మ ఇళ్లతో పేదల సొంతింటి కల సాకారం : చైర్‌పర్సన్ కుడుముల రజిత వెంకటేష్





పరిగి, నవంబర్ 09 (ప్రజాజ్యోతి): తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'మా ఇందిరమ్మ ఇంటి దీపావళి' కార్యక్రమాన్ని పరిగి మున్సిపాలిటీ పరిధిలోని 16వ వార్డులో ఘనంగా నిర్వహించారు. వార్డుకు చెందిన దోమ వరలక్ష్మి ఇంట్లో మున్సిపల్ చైర్‌పర్సన్ కుడుముల రజిత వెంకటేష్ అధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల కుటుంబాల్లో దీపావళి వెలుగులు నింపాలనే లక్ష్యంతో అలాగే పరిగి నియోజకవర్గంలో ఎమ్మెల్యే డా.టీ రామ్మోహన్ రెడ్డి సహకారంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. ప్రతి పేద కుటుంబం సొంతింటిలో ఆనందంగా పండుగ జరుపుకోవాలన్నదే ప్రభుత్వ సంకల్పమని పేర్కొన్నారు. ఈ సందర్భంగా చైర్‌పర్సన్ కుడుముల రజిత వెంకటేష్ మాట్లాడుతూ, తెలంగాణ ప్రభుత్వం ప్రజా సంక్షేమానికి పెద్దపీట వేస్తూ అనేక పథకాలను అమలు చేస్తోందన్నారు. ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా పేదల సొంతింటి కల నెరవేరుతోందని, అర్హులైన నిరుపేదలకు సొంత ఇంటి సౌకర్యం కల్పించడం ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ హనుమంతు, పట్టణ అధ్యక్షుడు రామకృష్ణారెడ్డి, మార్కెట్ వైస్ చైర్మన్ అయూబ్, ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు దోమ శ్రీనివాస్, సర్వర్ ఘనముని శ్రీనివాస్, రాజేందర్, శంకర్, ఆసిఫ్ తదితరులు పాల్గొన్నారు.

పరిగిలో పట్నం నరేందర్ రెడ్డిని అదుపులోకి తీసుకున్న పోలీసులు





- కోస్గిలో మృతి చెందిన కార్యకర్తల అంత్యక్రియలకు వెళ్తుండగా అడ్డగింత.. ఏజే హోటల్ వద్ద బీఆర్ఎస్ నాయకుల నిరసన

పరిగి, నవంబర్ 09 (ప్రజాజ్యోతి): కొడంగల్ మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డిని పరిగి వద్ద పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. కోస్గిలో మృతి చెందిన కార్యకర్తల అంత్యక్రియలకు వెళ్తుండగా పరిగి పట్టణంలోని బహేర్ పేట్ చౌరస్తా వద్ద పోలీసులు ఆయనను అడ్డుకున్నారు. దీంతో అక్కడ ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. పట్నం నరేందర్ రెడ్డిని పోలీసులు అడ్డుకోవడంతో బీఆర్ఎస్ కార్యకర్తలు పోలీసులను నిలువరించి, ఆయనను వెంటనే విడుదల చేయాలని నినాదాలు చేశారు. ఈ క్రమంలో పోలీసులకు, కార్యకర్తలకు మధ్య వాగ్వాదం చోటుచేసుకుంది. అనంతరం పరిగి మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి, పట్నం నరేందర్ రెడ్డి తదితర బీఆర్ఎస్ నాయకులు ఏజే హోటల్ వద్ద విలేకరులతో మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు చేశారు. తన నివాసానికి వెళ్తున్న మాజీ ఎమ్మెల్యే నరేందర్ రెడ్డి ని ఎందుకు అడ్డుకుంటున్నారని పోలీసులను ప్రశ్నిస్తూ వాగ్వాదానికి దిగారు. నరేందర్ రెడ్డిని వెంటనే విడుదల చేయాలని బీఆర్ఎస్ కార్యకర్తలు పోలీసులను డిమాండ్ చేస్తూ నినాదాలు చేశారు. ఈ ఘటనతో పరిగి పట్టణంలో రాజకీయంగా ఉద్రిక్త వాతావరణం నెలకొంది.

చీకటి వెలుగుల రంగేళి.. ఇందిరమ్మ ఇంట దీపావళి!

- కొత్తూరు తండాలో పండుగ సంబరాలు..
- ఇందిరమ్మ లబ్ధిదారుల ఇళ్ల వద్ద టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ వేడుకలు
- షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఆధ్వర్యంలో దీపావళి వేడుకలు





కొత్తూరు నవంబర్ 09 (ప్రజా జ్యోతి) : పేదల సొంతింటి కలను సాకారం చేస్తూ.. వారి జీవితాల్లో కొత్త వెలుగులు నింపుతున్న ఇందిరమ్మ ఇళ్ల వద్ద దీపావళి సంబరాలు అంబరాన్నంటాయి. చీకటి వెలుగుల రంగేళి.. ఇంటింటా ఇందిరమ్మ దీపావళి అన్న నినాదంతో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఆదివారం రాత్రి కొత్తూరు మండలంలోని కొత్తూరు తండాలో నిర్వహించిన వేడుకలు పండుగ వాతావరణాన్ని తలపించాయి. తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ ముఖ్య అతిథిగా పాల్గొని ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులతో కలిసి దీపావళి సంబరాల్లో పాలుపంచుకున్నారు. షాద్‌నగర్ ఎమ్మెల్యే, రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి ముందు తిమ్మాపూర్ వద్దకు చేరుకున్న టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్‌కు ఎమ్మెల్యే శంకర్‌తో పాటు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. అక్కడి నుంచి భారీ కాన్వాయ్‌తో కొత్తూరు తండాకు చేరుకున్న నేతలకు స్థానికులు, పార్టీ శ్రేణులు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం ఇందిరమ్మ ఇళ్ల వద్ద ఏర్పాటు చేసిన దీపావళి వేడుకల్లో మహేష్ కుమార్ గౌడ్ పాల్గొని టపాసులు పేల్చుతూ లబ్ధిదారులతో ఆనందాన్ని పంచుకున్నారు. పేద కుటుంబాల సొంతింటి కల సాకారమవుతున్న వేళ వారి గడప వద్దే దీపావళి జరుపుకోవడం ఈ వేడుకలకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. కొత్త ఇళ్లలో వెలుగులు నింపుకున్న కుటుంబాల ఆనందం, చిన్నారుల కేరింతలు, బాణ సంచా వెలుగులతో కొత్తూరు తండా పండుగ శోభను సంతరించుకుంది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ సాహితి రెడ్డి,మాజీ ఎమ్మెల్యే ప్రతాప్ రెడ్డి, శ్యాంసుందర్ రెడ్డి,మాజీ ఎంపీపీ శివ శంకర్ గౌడ్, కొత్తూరు పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు సుదర్శన్ గౌడ్,మండల పార్టీ అధ్యక్షుడు శేఖర్ రెడ్డి, పిఏసిఎస్ చైర్మన్ అంబటి ప్రభాకర్,దేవేందర్ ముదిరాజ్,ఇందూరి శ్రీనివాస్, యువ నాయకుడు నవీన్ చారి, తదితర నాయకులు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ శ్రేణులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

ఇందిరమ్మ ఇండ్ల పథకంతో పేదల సొంతింటి కల సహకారం

- రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్
- కప్పగూడలో ఇందిరమ్మ ఇండ్లలో పూజలు, దీపావళి వేడుకలు
- ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్
- మంగళ హారతులతో స్వాగతం పలికిన సర్పంచ్, ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు
- ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులతో కలిసి బాణాసంచ కాల్చిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్



రాజేంద్రనగర్, నవంబర్ 09 (ప్రజా జ్యోతి) : ఇందిరమ్మ ఇండ్ల పథకంతో పేదల సొంతింటి కల సహకారం అయ్యిందని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పిలుపుమేరకు ఇందిరమ్మ ఇళ్లలో దీపావళి వేడుకలు జరుపుకోవాలని ఆదేశాలతో ఆదివారం రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలం కప్పగూడ గ్రామానికి వచ్చిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ కు ఇందిరమ్మ లబ్ధిదారులు, సర్పంచ్ ఇందిరమ్మ, మహిళలు మంగళ హారతులతో ఘన స్వాగతం పలికారు.అనంతరం ఇందిరమ్మ ఇళ్ల లబ్ధి దారులు, గ్రామ సర్పంచ్ ఇందిరమ్మతో కలిసి ఇందిరమ్మ ఇళ్లలో ప్రత్యేక పూజలు చేసి అనంతరం వారితో కలిసి రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ బాణాసంచా కాల్చి దీపావళి శుభాకాంక్షలు తెలియజేశారు.

ఈ సందర్భంగా మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే పేద ప్రజల బాగోని ప్రభుత్వం అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల పథకంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రంలో ఏ ఒక్క పేదవారు కూడా ఇల్లులేని వారు ఉండకూడదనే, ఉద్దేశంతో ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేసి వారికి సొంతింటి కల నెరవేర్చాలని లక్ష్యంతో పని చేస్తున్నారన్నారు. ఈరోజు ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులతో కలిసి దీపావళి జరుపుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. శంషాబాద్ మండలంలో దాదాపు 400కు పైగా ఇప్పటివరకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరయ్యాయని వాటిలో 230 ఇండ్లు పూర్తి అయ్యి గృహప్రవేశాలు కూడా జరిగాయి అన్నారు. ఇంకా నిర్మాణ దశలో ఉన్న ఇండ్లను త్వరలో పూర్తిచేయి ఉంచాలని అధికారులను ఆదేశించారు. మండలంలో ఇంకెవరికైనా ఇందిరమ్మ ఇండ్లు మంజూరు కాదు వారు దరఖాస్తు చేసుకోవాలని వారికి కూడా ఇందిరమ్మ ఇండ్లు మంజూరు అయ్యేవిధంగా అధికారులు కృషి చేస్తారన్నారు.

ఈ కార్యక్రమంలో శంషాబాద్ ఎంపీడీవో మున్నికవ్వగూడ సర్పంచ్ ఇందిరమ్మ, మాజీ సర్పంచులు దండు ఇస్తారి, రమేష్ యాదవ్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మహేందర్ ముదిరాజ్,నాయకులు నీరటి రాజు,ప్రభు సాగర్,బాలు ముదిరాజ్, మల్చలం లింగం, రాము గౌడ్, నర్సిములు, శివాజీ,దేవేందర్, హౌసింగ్ బోర్డ్ అధికారులు, వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.







సియం సభకు తరలిన కోటబాసుపల్లి రైతులు



తాండూరు నవంబర్ 9 ప్రజా జ్యోతి : తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటనలో భాగంగా వికారాబాద్ జిల్లా కోడంగల్ నియోజకవర్గం హకీంపేట్‌లో నిర్వహి స్తున్న రైతు సభకు తాండూర్ మండలం కోటబాసుపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు గొటిగా రాజ శేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో రైతులు, గ్రామ పెద్దలు, కాం గ్రెస్ పార్టీ నాయకులు, పిఏసిఎస్ డైరెక్టర్ చాకలి నర్సి ములు, వార్డు సభ్యులు కలిసి పెద్ద సంఖ్యలో బయలుదే రారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి ఆదేశాల మేరకు కొడంగల్ నియోజకవర్గం హకీంపేటలో జరిగే రైతు సభకు వెళ్లడం జరుగుతుందని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం రైతుల సమస్యలు, సంక్షేమ పథకాల నిర్వహణ వంటి వాటిపై ముఖ్యమంత్రి దిశ నిర్దేశం చేసున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో గ్రామానికి చెందిన రైతులు, యువకులు, తదితరులు పాల్గొన్నారు.

సీఎంకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన వికారాబాద్ జిల్లా మహిళా అధ్యక్షురాలు జానకి



బషీరాబాద్, నవంబర్ 9, ప్రజా జ్యోతి : ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసి పుట్టినరోజు, దీపావళి శుభాకాంక్షలు తెలిపిన వికారాబాద్ జిల్లా మహిళా అధ్యక్షురాలు జానకి.

ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మహిళా సంఘాల గురించి అడిగి తెలుసుకున్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆయురారోగ్యాలతో, సుఖ సంతోషాలతో మరింత శక్తిని ప్రసాదించాలని, తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి, ప్రజాసేవలో మరిన్ని విజయాలు సాధించాలని, ఈ రాష్ట్రానికి ఎన్నో సంక్షేమ పథకాలు అందిస్తున్నారని, ఇంకా ముందు ముందు రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో ముందు ఉంచాలని కోరుకుంటున్నామని జానకి అన్నారు. ఈ కార్యక్రమంలో మండల మహిళా సంఘం అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

సీఎం బహిరంగ సభకు భారీగా తరలివెళ్లిన బషీరాబాద్ మండల రైతులు కాంగ్రెస్ కార్యకర్తలు



బషీరాబాద్ 9 ప్రజాజ్యోతి : వికారాబాద్ జిల్లా బషీరాబాద్ మండల వివిధ గ్రామల కాశింపూర్ దామర్ చెడ్ జీవన్గి నవాంద్గి మంతటి రెడ్డి ఘనాపూర్ అల్లాపూర్ పలు గ్రామల రైతులు కాంగ్రెస్ కార్య కర్తలు గ్రామం నుంచి సీఎం బహిరంగ సభకు గ్రామస్తులు భారీ సంఖ్యలో బయలుదేరి వెళ్లారు. సభలో పాల్గొనేందుకు గ్రామ ప్రజలు ఉత్సాహంగా తరలివెళ్లారు గ్రామ సర్పంచ్ ఉపసర్పంచ్ తదితరులు పాల్గొన్నారు.

"మా భూమి మాకు పట్టా చేసే వరకూ దీక్ష విరమించం"

- తేరటి పుణ్యాలు, నిర్మల
- ఆకుల కోటయ్య పట్టా చేసేదాకా దీక్ష కొనసాగిస్తాం
- అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేత
- దీక్షకు సంపూర్ణ మద్దతునిచ్చిన గ్రామ ప్రజలు
- న్యాయం జరిగే వరకూ అండగా ఉంటామని భరోసా
- పట్టా చేయకుంటే అందోళన మరింత ఉధృతం చేస్తాం



యాచారం, నవంబర్ 09 (ప్రజాజ్యోతి) : ధర్మన్నగూడ గ్రామ నిరుపేద రైతులు తేరటి పుణ్యాలు, నిర్మల తమ కుటుంబాలకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ గ్రామ పంచాయతీ వద్ద చేస్తున్న రిలే నిరాహార దీక్షకు గ్రామస్తులు సంపూర్ణ మద్దతు పలికారు. దీక్షకు ముందు డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా బాధిత రైతులు మాట్లాడుతూ గత 40 ఏళ్ల క్రితమే డబ్బులు తీసుకుని, అగ్రిమెంట్ రాసి, డాక్యుమెంట్ నెంబర్ 1277/1992తో పట్టా చేస్తానని నమ్మించి ప్రస్తుతం మాట తప్పుతున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. 40 ఏళ్లుగా పట్టా చేస్తానని కాలయాపన చేస్తూ తన కొడుకు ఆకుల శ్రీనివాస్‌కు దొంగతనంగా జీపీఏ చేసుకుని భూమిని కబ్జా చేయాలనీ చూస్తున్నారని తెలిపారు. "మా భూమి మాకు పట్టా చేసే వరకూ దీక్ష విరమించబోము" అని బాధితులు అన్నారు. మద్దతుగా గ్రామ పెద్దలు మాట్లాడుతూ స్వయంగా మా ముందే ఒప్పందం జరిగిందని, ఆ పత్రంలో తాము సంతకాలు చేశామని, ఇప్పుడు మాట తప్పుతున్నారని మండి పడ్డారు. ఆకుల కోటయ్య వెంటనే స్పందించి బాధితులకు పట్టా చేయాలని డిమాండ్ చేశారు. లేదంటే అందోళన మరింతగా ఉధృతం చేస్తామని, బాధితులకు న్యాయం జరిగేంత వరకూ అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో చిన్నపిల్లలతో సహా బాధిత కుటుంబ సభ్యులు, గ్రామ పెద్దలు మండల చిన్న సత్తయ్య, చింతపట్ల రాములు, నాగటి సత్తయ్య,పుప్పాల శాంతి, అనుమాండ్ల జంగయ్య, అనుమాండ్ల శ్రీనివాస్, నాగటి నవీన్, చీమల జంగయ్య, పెద్దోళ్ల నర్సింహా, గౌర శ్రీశైలం, మండల గోపాల్, బుర్రి నరేష్, మండల కృష్ణ, గౌర శ్రీనివాస్, యువజన సంఘాల కార్యకర్తలు పాల్గొన్నారు.



ప్రభుత్వ ఆసుపత్రిలో పండ్ల పంపిణీ

కరీంనగర్ టౌన్, నవంబర్ 9(ప్రజాజ్యోతి)

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకొని ఆదివారం కరీంనగర్ నగరంలోని ప్రభుత్వ మాతా శిశు ఆసుపత్రిలో పండ్ల పంపిణీ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. కరీంనగర్ జిల్లా డీసీసీ డాక్టర్ సెల్ చైర్మన్ డాక్టర్



వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రోగులు, గర్భిణులు, బాలింతలకు పండ్లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా డాక్టర్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్ర అభివృద్ధి, ప్రజా సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నారని పేర్కొన్నారు. ప్రజలకు మెరుగైన పాలన అందించడంతో పాటు రాష్ట్ర అభివృద్ధికి పలు కార్యక్రమాలు చేపడుతున్నారని తెలిపారు. ముఖ్యమంత్రి జన్మదినాన్ని పురస్కరించుకొని పేదలకు, రోగులకు ఉపయోగపడే విధంగా పండ్ల పంపిణీ కార్యక్రమం చేపట్టడం సంతోషంగా ఉందన్నారు.రానున్న రోజుల్లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మరెన్నో జన్మదిన వేడుకలు జరుపుకోవాలని, ఆయురారోగ్యాలతో ఉండి రాష్ట్ర ప్రజలకు మరింత సేవ చేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

భర్త వేధింపులు తట్టుకోలేక భార్య ఆత్మహత్య

కరీంనగర్ క్రైం, నవంబర్ 09 (ప్రజాజ్యోతి):

భర్త వేధింపులు భరించలేక ఓ వివాహిత ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్న ఘటన



కరీంనగర్ రూరల్ మండలం ఇరికుల్ల గ్రామంలో చోటుచేసుకుంది.కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం పరంగల్ జిల్లాకు చెందిన ఇమ్మడి ముత్తయ్య కుమార్తె శ్రావంతి (35)కి 11 ఏళ్ల క్రితం ఇరికుల్ల గ్రామానికి చెందిన కొత్తూరి సంపత్ (42)తో వివాహం జరిగింది.పెళ్లి సమయంలో రెండు వాహనాలతో పాటు ఇంటి నిర్మాణానికి రూ.8 లక్షల నగదు ఇచ్చారు.వీరికి ఇద్దరు కుమార్తెలు ఉన్నారు.గత ఆరు నెలలుగా తండ్రి వద్ద ఉన్న ప్లాటును విక్రయించి డబ్బులు తీసుకురావాలని సంపత్ భార్యను వేధిస్తూ తరచూ గొడవపడుతూ శారీరకంగా హింసించేవాడని మృతురాలి కుటుంబ సభ్యులు ఆరోపించారు,ఈ విషయంపై గతంలో పెద్దమనుషుల సమక్షంలో సంపత్‌కు నచ్చజెప్పినా అతడి వేధింపులు ఆగలేదని తెలిపారు.ఈ నేపథ్యంలో సోమవారం తెల్లవారుజామున ఇంట్లోనే శ్రావంతి చీరతో ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకుంది.శ్రావంతి మృతికి భర్త వేధింపులే కారణమని తండ్రి ఫిర్యాదులో పేర్కొన్నారు.ఫిర్యాదు మేరకు పోలీసులు ప్రభుత్వ ఆసుపత్రిలో ఎఫ్ఐఆర్ నమోదు చేసి, పంచనామా,పోస్టుమార్టం నిర్వహించారు.కాగా నిందితుడు సంపత్ పరారీలో ఉన్నాడని,అతడి కోసం పోలీసు బృందాలు గాలిస్తున్నాయని కరీంనగర్ రూరల్ ఇన్స్పెక్టర్ ఏ. నిరంజన్ రెడ్డి తెలిపారు.

ప్రజావాణి అర్జీలను పెండింగ్‌లో ఉంచకుండా పరిష్కరించాలి: ఏవో బి. ప్రకాష్

అర్జీల పరిష్కారంలో జాప్యం చేయొద్దు.. సంబంధిత అధికారులకు ఆదేశాలు

పెద్దపల్లి ప్రతినిధి నవంబర్ 09 ప్రజా జ్యోతి:

ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుంచి స్వీకరించిన అర్జీలకు అత్యంత ప్రాధాన్యతనిస్తూ, వాటిని పెండింగ్‌లో ఉంచకుండా సత్వరమే పరిష్కరించాలని కలెక్టరేట్ పరిపాలన అధికారి బి. ప్రకాష్ సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్



సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ఆయన ప్రజల నుంచి వివిధ సమస్యలకు సంబంధించిన దరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా అర్జీలను పరిశీలించి, సమస్యల పరిష్కారానికి సంబంధిత శాఖల అధికారులకు పంపించారు. పాలకుర్తి మండలం పుట్నూరు గ్రామానికి చెందిన మేరుగు లచ్చయ్య తనకు సంబంధించిన సర్వే నంబర్ 316/ఈలో 26 గుంటలు, 430లో 6 గుంటలు, 434/ఏలో 6 గుంటల భూమిని పట్టాదారు పాసుపుస్తకంలో నమోదు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకున్నారు. దీనిపై పరిశీలించి తగిన చర్యలు తీసుకోవాలని పాలకుర్తి తహసీల్దార్‌కు సూచించారు. ఓదెల మండలం కొలనూరు గ్రామానికి చెందిన కర్రె భాగ్యలక్ష్మి తనకు గృహజ్యోతి పథకం కింద 200 యూనిట్ల ఉచిత విద్యుత్ సబ్సిడీ అమలు కావడం లేదని ఫిర్యాదు చేయగా, పరిశీలించి అవసరమైన చర్యలు తీసుకోవాలని ఓదెల ఎంపీడీవోకు సూచించారు. ఎలిగేడు మండలం లోకపేట గ్రామానికి చెందిన పాపని అనూష తనకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, పరిశీలించాలని పీడీ హౌసింగ్‌కు సూచించారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ హెచ్–విభాగం పర్యవేక్షకులు ఈశ్వర్, సంబంధిత జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

మంత్రి పొన్నం ప్రభాకర్‌ను కలిసిన కాంగ్రెస్ నేత కూరగాయల కొమురయ్య

వేములవాడ,నవంబర్,9:ప్రజాజ్యోతి.

దీపావళి పర్వదినాన్ని పురస్కరించుకొని కాంగ్రెస్ పార్టీ రాజన్న సిరిసిల్ల జిల్లా ఉపాధ్యక్షులు కూరగాయల కొమురయ్య రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మంత్రికి దీపావళి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం వేములవాడ నియోజకవర్గ అభివృద్ధికి సంబంధించిన పలు అంశాలపై మంత్రితో చర్చించారు. ప్రభుత్వ విప్, స్థానిక ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ నాయకత్వంలో నియోజకవర్గంలో అభివృద్ధి పనులు పారదర్శకంగా, ప్రజలకు ప్రయోజనం చేకూర్చే విధంగా కొనసాగుతున్నాయని కొమురయ్య పేర్కొన్నారు. ప్రజా సంక్షేమం, వేములవాడ ప్రాంత సమగ్ర అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక కృషి చేస్తోందని తెలిపారు.



రైతులకు ఇబ్బందులు కలిగిస్తే అధికారులపై వేటు

వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభించిన మంత్రి అడ్లూరి
ధర్మారం అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళికలు
మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్

ధర్మారం, నవంబర్ 11 (ప్రజా జ్యోతి న్యూస్):

వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులకు అన్ని రకాల సౌకర్యాలు కల్పించామని, కొనుగోలు ప్రక్రియలో రైతులను ఇబ్బందులకు గురిచేస్తే సంబంధిత అధికారులు, సిబ్బందిపై సస్పెన్షన్ వేటు తప్పదని రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ, వికలాంగుల సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ హెచ్చరించారు.ధర్మారం మండలంలోని పత్తిపాక ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో మల్లాపూర్ గ్రామంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సోమవారం మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు తాము పండించిన ధాన్యాన్ని ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించాలని, దళారులను నమ్మి మోసపోవద్దని సూచించారు. కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అవసరమైన అన్ని



సౌకర్యాలు కల్పిస్తూ ధాన్యం సేకరణను వేగవంతం చేస్తున్నామని స్పష్టం చేశారు.గత ప్రభుత్వ హయాంలో మేడారం రిజర్వాయర్ నుంచి ధర్మపురి నియోజకవర్గానికి చుక్కనీరు కూడా అందలేదని మంత్రి విమర్శించారు. రిజర్వాయర్ సామర్థ్యాన్ని పెంచేందుకు తమ ప్రభుత్వం ఇప్పటికే జీవో జారీ చేసిందని తెలిపారు. చామనపల్లి గ్రామాన్ని పూర్తిస్థాయి ముంపు గ్రామంగా ప్రకటించి, సుమారు రూ.350 కోట్లతో పరిహారం, పునరావాసం, అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నట్లు వెల్లడించారు.ధర్మారం మండల యువతకు ఉపాధి అవకాశాలు మెరుగుపరిచేందుకు త్వరలోనే నైపుణ్య శిక్షణ కేంద్రాన్ని ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. మండలాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి, రెండేళ్ల అనంతరం జరగనున్న ఎన్నికల్లో పూర్తి విశ్వాసంతో ప్రజల ముందుకు వచ్చి ఓట్లు అడుగుతానని మంత్రి పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో తహసీల్దార్ దురిశెట్టి శ్రీనివాస్, పత్తిపాక సింగిల్ విండో చైర్మన్ నోముల వెంకటరెడ్డి, మల్లాపూర్ సర్పంచ్ మంద శ్రీనివాస్, డీసీసీ ప్రధాన కార్యదర్శి గాగిరెడ్డి తిరుపతిరెడ్డి, కార్యదర్శి కొత్త నరసింహులు, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు రూపా నాయక్, కాంగ్రెస్ నాయకులు చింతల ప్రదీప్ రెడ్డి, డైరెక్టర్లు మేన్నేని వెంకటేశ్వరరావు, బద్దం లింగారెడ్డి, రవీందర్ రెడ్డి, నర్సింగాపూర్ సర్పంచ్ బంగటపు కొమురయ్య, నాయకంపల్లి తండా సర్పంచ్ రవి, సీతఓ బుచ్చయ్యతో పాటు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

అభివృద్ధిని అడ్డుకునేందుకు కొందరి కుట్రలు

డంపింగ్ యార్డు సమస్యకు రూ.97 కోట్లతో పరిష్కారం

ఏడాదిలోపు నగరంలోని గల్లీగల్లీలో అంతర్గత రోడ్ల నిర్మాణం

కేంద్ర మంత్రి బండి సంజయ్

కరీంనగర్ బ్యూరో , నవంబర్ 9 (ప్రజాజ్యోతి):

కరీంనగర్ అభివృద్ధిని అడ్డుకునేందుకు కొందరు లేనిపోని



వివాదాలు సృష్టిస్తున్నారని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ మండిపడ్డారు. డంపింగ్ యార్డు సమస్య పరిష్కారానికి అమృత్ పథకం కింద రూ.17 కోట్లు, యూసీఎఫ్ కింద రూ.80 కోట్లతో పనులు చేపడుతున్నామని తెలిపారు. టెండర్ ప్రక్రియ ప్రారంభమైన తర్వాత పనులను అడ్డుకునేందుకు కుట్రలు చేస్తున్నారని ఆరోపించారు. ప్రజలు ఇలాంటి వారి మాటలు నమ్మకుండా అభివృద్ధికి సహకరించాలని కోరారు. గత బీఆర్ఎస్ పాలనలో మ్యాచింగ్ గ్రాంట్ కేటాయించకపోవడంతో కేంద్ర నిధులు వెనక్కి వెళ్లి అభివృద్ధి కుంటుపడిందన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సమన్వయంతో కరీంనగర్ అభివృద్ధికి కృషి చేస్తున్నాయని పేర్కొన్నారు. నగరంలోని ప్రతి గల్లీలో ఏడాదిలోపు అంతర్గత రోడ్ల నిర్మాణం పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు వెల్లడించారు. మంత్రి పొన్నం ప్రభాకర్, మేయర్ కొలగాని శ్రీనివాస్ తదితరులతో కలిసి రాంనగర్ డివిజన్‌లో రూ.1.5 కోట్లతో చేపట్టనున్న బాక్స్ టైప్ నిర్మాణ పనులకు బండి సంజయ్ శంకుస్థాపన చేశారు.

భీమేశ్వరుని సన్నిధిలో విప్ కుటుంబ సమేతంగా ప్రత్యేక పూజలు

వేములవాడ,నవంబర్,9:ప్రజాజ్యోతి.

వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామిదేవస్థానఅనుబంధాలయమైన శ్రీ భీమేశ్వర స్వామి వారినిప్రభుత్వ,విప్,వేములవాడ శాసనసభ్యులుఆది.శ్రీనివాస్ కుటుంబసమేతం



గాదర్శించుకునిప్రత్యేకపూజలునిర్వహించారు. ఆలయానికి విచ్చేసిన ఎమ్మెల్యే ఆలయ అర్చకులు, వేద పండి తులు స్వస్తి పలికి స్వాగతం అందించారు.
అనంతరం ఆల యమండపంలోవేదపండితులు ఎమ్మెల్యే దంపతులకు ఆశీర్వచనం అందజేశారు. ఆలయ డిఈఓ శ్రీ ప్రతాప్ నవీన్ కుమార్, ఏఈఓ లు జయ కుమారీ , లక్ష్మణరావు ఎమ్మెల్యే కు స్వామివారి శేషవస్త్రం, లడ్డూ ప్రసాదాలను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆలయంలో దీపారాధన చేసి, స్వామివారికి తమ మొక్కులు చెల్లించుకున్నారు.

సేవే లక్ష్యం... సమాజమే కుటుంబం!

కోరుట్ల బైతుల్ మాల్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో నిరుపేదలకు అండగా నిలుస్తున్న మానవతా సేవలు
పేదల కష్టాల్లో నేనున్నామంటూ భరోసా...
విద్య, వైద్యం, వృద్ధాప్యంలో చేయూత
జకాత్, బక్రీద్ పండగ సమయంలో కుర్బానీ ఇచ్చే జంతువుల తోళ్ల సేకరణ, ప్రజల విరాళాలతో నిరంతర సేవా కార్యక్రమాలు

కోరుట్ల, నవంబర్ 09 ప్రజాజ్యోతి:

సమాజంలో ఆర్థికంగా వెనుకబడినవారికి, అనాథలకు, నిరుపేద కుటుంబాలకు అండగా



నిలుస్తూ మానవతా విలువలను చాటుకుంటోంది కోరుట్లకు చెందిన బైతుల్ మాల్ వెల్ఫేర్ సొసైటీ. కేవలం ఆర్థిక సహాయం అందించడమే కాకుండా పేదల జీవితాల్లో వెలుగులు నింపడం, విద్యార్థుల భవిష్యత్తుకు బాటలు వేయడం, అనారోగ్యంతో బాధపడేవారికి వైద్య భరోసా కల్పించడం, వరదలు వంటి ప్రకృతి విపత్తుల సమయంలో బాధితులకు అండగా నిలవడం వంటి అనేక సేవా కార్యక్రమాలను ఈ సొసైటీ నిర్వహిస్తోంది.రంజాన్ మాసంలో ముస్లింలు అందించే జకాత్, బక్రీద్ పండుగ సందర్భంగా సేకరించే జంతువుల తోళ్లు, ప్రజల నుంచి అందే విరాళాలు, వ్యాపారుల సహకారం వంటి వనరులను సమీకరించి వాటిని పేదల సంక్షేమానికి వినియోగించడం ఈ సంస్థ ప్రత్యేకతగా నిలుస్తోంది.

– నెలనెలా 800 మందికి పెన్షన్.. వృద్ధులకు ఆర్థిక భరోసా:

ఆర్థిక ఇబ్బందులతో జీవనం సాగిస్తున్న నిరుపేదలకు ప్రతి నెలా అండగా నిలుస్తూ సొసైటీ సేవలందిస్తోంది. సుమారు 800 మందికి ఒక్కొక్కరికి నెలకు



రూ.300 చొప్పున పెన్షన్ అందిస్తోంది. చిన్న మొత్తమే అయినప్పటికీ నిరుపేద కుటుంబాలకు నిత్యావసరాల కొనుగోలులో, రోజువారీ ఖర్చుల్లో ఈ సహాయం ఎంతో ఉపయోగకరంగా నిలుస్తోంది.

– అనాథలు, కుటుంబ సభ్యులు లేనివారికి మందుల కోసం ప్రత్యేక సహాయం:

కుటుంబంలో ఆదుకునే వారు లేక, అనారోగ్యంతో బాధపడుతూ మందులు కొనుగోలు చేయలేని అభాగ్యులకు సొసైటీ ప్రత్యేక సహాయం



అందిస్తోంది.ఇలాంటి వారికి నెలవారీ మందుల ఖర్చుల కోసం సుమారు 100 మందికి కలిపి లక్ష రూపాయల వరకు ఆర్థిక సహాయం అందిస్తూ వారి ఆరోగ్య పరిరక్షణకు తోడ్పడుతోంది. కుటుంబ అండ లేని వారికి సంస్థ ఒక కుటుంబంలా నిలుస్తుండటం విశేషం.

– ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా వెలుగులు.. ఉపాధ్యాయుల నియామకం:

విద్య ద్వారానే సమాజంలో నిజమైన మార్పు సాధ్యమని గుర్తించిన బైతుల్ మాల్ వెల్ఫేర్ సొసైటీ ప్రభుత్వ పాఠశాలల్లో విద్యాభివృద్ధికి కూడా ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోంది.ఉపాధ్యాయుల కొరత కారణంగా విద్యార్థుల చదువుకు ఇబ్బందులు ఎదురవుతున్న పాఠశాలల్లో సొసైటీ ఆధ్వర్యంలో 6 నుంచి 8 మంది వరకు ఉపాధ్యాయులను నియమించి, వారికి ప్రతి నెలా జీతాలు చెల్లిస్తోంది. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న పేద విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించాలనే లక్ష్యంతో చేపట్టిన ఈ కార్యక్రమం ఎంతో అభినందనీయం. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని చేస్తున్న ఈ సేవ సమాజానికి ఆదర్శంగా నిలుస్తోంది.

– నిరుపేద రోగులకు వైద్య సహాయం..

లక్ష రూపాయల వరకు ఆర్థిక తోడ్పాటు:

అనారోగ్యం పేద కుటుంబాలను మరింత ఆర్థిక ఇబ్బందుల్లోకి నెట్టేస్తుంది. ఆసుపత్రి ఖర్చులు భరించలేక ఎంతోమంది సరైన వైద్యం పొందలేని పరిస్థితులు ఉన్నాయి.ఇలాంటి నిరుపేద రోగులకు బైతుల్ మాల్ వెల్ఫేర్ సొసైటీ అండగా నిలుస్తోంది. బాధితుల ఆర్థిక పరిస్థితి, వ్యాధి తీవ్రత, చికిత్స అవసరాలను పరిశీలించి ఒక్కొక్కరికి నెలకు లక్ష రూపాయల వరకు ఆర్థిక సహాయం అందిస్తోంది. ఆపద సమయంలో వైద్య సహాయం అందించడం ద్వారా పేద కుటుంబాలకు ఆర్థికంగా, మానసికంగా ధైర్యాన్ని కల్పిస్తోంది.

– వరద బాధితులకు అండగా.. ఆహారం, దుప్పట్ల పంపిణీ:

ప్రకృతి వైపరీత్యాలు సంభవించినప్పుడు బాధితుల పరిస్థితి అత్యంత దయనీయంగా మారుతుంది. ముఖ్యంగా వరదల సమయంలో ఇళ్లు కోల్పోయి, తినడానికి తిండి లేక, ఉండడానికి సరైన వసతి లేక



ఇబ్బందులు పడే కుటుంబాలకు సొసైటీ సహాయక చర్యలు చేపడుతోంది.వరద బాధితులకు పోషకాహారం పంపిణీ చేయడంతో పాటు రాత్రివేళ చలిలో ఇబ్బందులు పడకుండా దుప్పట్లు అందిస్తోంది. కష్టకాలంలో బాధితుల పక్కన నిలబడి మానవతా సేవలను చాటుతోంది.

– జకాత్ నుంచి బక్రీద్ తోళ్ల వరకు.. సేవా కార్యక్రమాలకు ప్రజల భాగస్వామ్యం:

బైతుల్ మాల్ వెల్ఫేర్ సొసైటీ సేవా కార్యక్రమాల్లో ప్రజల భాగస్వామ్యం కీలక పాత్ర పోషిస్తోంది.రంజాన్ మాసంలో ముస్లింలు తమ సంపదలోని నిర్ణీత భాగాన్ని జకాత్ రూపంలో పేదలకు అందిస్తారు. ఈ విరాళాలను సేకరించి అర్హులైన నిరుపేదలకు చేరవేయడంలో సొసైటీ కృషి చేస్తోంది.అలాగే బక్రీద్ పండుగ సమయంలో జంతువుల తోళ్లను సేకరించడం, ప్రతి వీధికి వెళ్లి ప్రజల సహకారాన్ని పొందడం ద్వారా నిధులను సమకూరుస్తోంది.

– ప్రతి వీధిలో ప్రజలతో అనుబంధం.. వ్యాపారుల సహకారంతో సేవలు:

కేవలం పండుగల సమయంలోనే కాకుండా ఏడాది పొడవునా సేవా కార్యక్రమాలు కొనసాగించేందుకు సొసైటీ ప్రత్యేక విధానాలను అనుసరిస్తోంది.కోరుట్ల పట్టణంలోని ప్రతి వాడలో ప్రజలను సంప్రదిస్తూ



పాత సామగ్రి సేకరణతో పాటు స్థానిక వ్యాపారుల వద్ద చిట్టీల రూపంలో విరాళాలు సేకరిస్తోంది. రోజువారీ దుకాణదారులు, వ్యాపారులు తమకు సాధ్యమైనంత సహకారం అందిస్తున్నారు.చిన్న చిన్న విరాళాలను సమీకరించి పెద్ద మొత్తంగా మార్చి వాటిని పేదల సంక్షేమానికి వినియోగించడం ఈ సంస్థ సేవా స్ఫూర్తికి నిదర్శనం.

– మతాలకు అతీతంగా మానవత్వమే లక్ష్యం:

బైతుల్ మాల్ వెల్ఫేర్ సొసైటీ చేపడుతున్న కార్యక్రమాలను పరిశీలిస్తే ఒక విషయం స్పష్టమవుతుంది. సమాజంలో ఆర్థికంగా వెనుకబడినవారికి అండగా నిలవడం, ఆకలితో ఉన్నవారికి ఆహారం అందించడం, అనారోగ్యంతో ఉన్నవారికి వైద్యం చేయించడం, విద్యార్థులకు చదువు చెప్పించడం వంటి సేవలే సంస్థ ప్రధాన లక్ష్యంగా కనిపిస్తున్నాయి.
పేదరికం, అనారోగ్యం, విద్యా సమస్యలు, ప్రకృతి వైపరీత్యాలు వంటి ఎన్నో సవాళ్లను ఎదుర్కొంటున్న కుటుంబాలకు సొసైటీ చేస్తున్న సహాయం ఎంతో విలువైనది.

– సమాజంలోని ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి:

ఒక సంస్థ ద్వారా జరిగే సేవలకు ప్రజల సహకారం తోడైతే మరింతమంది పేదలకు సహాయం అందించవచ్చు. కోరుట్లలో బైతుల్ మాల్ వెల్ఫేర్ సొసైటీ చేపడుతున్న సేవా కార్యక్రమాలు మరింత విస్తరించాలంటే దాతలు, వ్యాపారులు, యువత, విద్యావంతులు తమవంతు సహకారం అందించాల్సిన అవసరం ఉంది.ప్రజల నుంచి సేకరించిన ప్రతి రూపాయి ఒక నిరుపేద కుటుంబానికి ఆసరాగా, ఒక విద్యార్థికి చదువుగా, ఒక రోగికి వైద్యంగా, ఒక అనాథకు భరోసాగా మారాలన్నదే ఇలాంటి సేవా సంస్థల ఆశయం.

ఇందిరమ్మ ఇళ్లలో దీపావళి వెలుగులు: ఎమ్మెల్యే రాగమయి

• మన ఇందిరమ్మ ఇల్లు.. మన దీపావళి

సత్తుపల్లి నవంబర్09 (ప్రజా జ్యోతి) తెలంగాణ రాష్ట్ర సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు, రాష్ట్రంలోని ఇందిరమ్మ ఇళ్లలో వెలుగులు నింపాలని,ఆ ఉద్దేశం తోటి ఇటీవల మంజూరై,నిర్మాణం పూర్తి చేసుకున్న ఇందిరమ్మ ఇళ్లలో సత్తుపల్లి శాసన సభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ నూతన





ఇంటిలో దీపావళి వేడుకలను నిర్వహించినారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి వ్యక్తికి ఇంటి కల పెద్ద టాస్క్ అని, ఆ కల నెరవేర్చింది కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రమేనని, నిరుపేదల అభివృద్ధి, సంక్షేమాలు కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమవుతాయని, ఆనాడు స్వర్గీయ మాజీ ముఖ్యమంత్రి రాజశేఖరరెడ్డి మాత్రమే ఇండ్లను మంజూరు చేశారని, మళ్లీ కాంగ్రెస్ ప్రభుత్వం తోనే నిరుపేదల కల సహకారం అయిందని వివరించారు. ప్రతి ఇంటిని సందర్శించి, అందరికీ స్వీట్లు పంపిణీ చేసి, దీపావళి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ విధంగా నిరుపేదల అభివృద్ధి సాధ్యమవడం వల్ల రాష్ట్ర మంత్రులు డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క, రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు లకు అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో చిన్న నాగేశ్వరరావు, మున్సిపల్ చైర్ పర్సన్ రెహనా కమల్,సర్పంచ్ అయినంపూడి శ్రీనివాస్ రావు, ఉప సర్పంచ్ గొర్లమారి రామ్మోహన్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు, లబ్ధిదారులు ఉన్నారు.

వన సమారాధన ను విజయవంతం చేయండి: పగడాల మంజుల

కారేపల్లి నవంబర్ 9, ప్రజా జ్యోతి : కారేపల్లి, నవంబర్ 9, ప్రజా జ్యోతి : సింగరేణి మండల మున్నూరు కాపు సంక్షేమ సంఘం మండల కమిటీ సమావేశం ఆదివారం పగడాల మంజుల నివాసంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఈ నెల 15న ఖమ్మం పట్టణంలోని చెరుకూరి వారి మామిడి తోటలో నిర్వహించనున్న ఖమ్మం జిల్లా మున్నూరు కాపు కార్తీక మాస వన సమారాధన కార్యక్రమాన్ని, అదే రోజు మధిర పట్టణంలో నిర్వహించు వంగవీటి మోహన రంగా విగ్రహావిష్కరణ కార్యక్రమాన్ని విజయవంతం చేయడంపై చర్చించారు. సింగరేణి మండలం పరిధిలోని మున్నూరు కాపు సంక్షేమ సంఘ కులబాంధవులంతా కుటుంబ సమేతంగా పెద్ద సంఖ్యలో తరలిరావాలని ఆ సంఘం ఖమ్మం జిల్లా మహిళా అధ్యక్షురాలు పగడాల మంజుల పిలుపునిచ్చారు.కులబాంధవుల మధ్య ఐక్యత,ఆత్మీయత,పరస్పర సహకారాన్ని



పెంపొందించేందుకు ఇలాంటి కార్యక్రమాలు ఎంతో దోహదపడతాయని ఆమె పేర్కొన్నారు.వన సమారాధన, విగ్రహావిష్కరణ కార్యక్రమాలలో ప్రతి ఒక్కరూ భాగస్వాములై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.ఈ సమావేశంలో మున్నూరు కాపు సంఘం సింగరేణి మండల అధ్యక్షుడు గమిడి నరసింహారావు,ప్రధాన కార్యదర్శి ముత్యాల సురేష్, కోశాధికారి వాకాటి సురేష్, నాయకులు కడియాల సుధాకర్,శ్రీనివాసరావు, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

సింగరేణి మండలంలో ఇందిరమ్మ
గృహాలలో ఘనంగా దీపావళి పండగ ఉత్సవాలు

కారేపల్లి, నవంబర్ 9, ప్రజాజ్యోతి: సింగరేణి మండలంలో ఇందిరమ్మ గృహప్రవేశాలు నిర్వహించిన ఇందిరమ్మ గృహాలలో ఆదివారం దీపావళి పండుగను పురస్కరించుకొని ప్రతి ఒక్క లబ్ధిదారులు నూతన ఇండ్లలో మొదటి దీపావళి పండుగను ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ప్రజాపాలనొచ్చినంక నిరుపేదలైన వారికి ఇందిరమ్మ గృహాలు మంజూరు చేసి పేదవాళ్లకు గూడు కల్పించారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రజాపాలనవేస్తున్న పాలకులకు, ముఖ్య మంత్రి



ఏనుముల రేవంత్ రెడ్డి కి, వైరా ఎమ్మెల్యే మాలోతు రామదాసు నాయక్ కు దీపావళి శుభాకాంక్షలు, ధన్యవాదాలు తెలిపారు.

చెరకు టన్నుకు రూ.700 బోనస్ ఇవ్వాలి

• మంత్రి శ్రీనివాస్ రెడ్డిని కోరిన చెరకు రైతులు

నేలకొండపల్లి, నవంబర్ 9 ప్రజా జ్యోతి: చెరకు రైతులకు టన్నుకు రూ.700 బోనస్ ప్రకటించాలని చెరకు రైతులు కోరారు. రాష్ట్ర రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మండలంలో పర్యటించిన సందర్భంగా రాజేశ్వరపురంలో మంత్రిని కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ, తమిళనాడుతో పాటు ఇతర రాష్ట్రాల మాదిరిగా చెరకు రైతులకు బోనస్‌ను వెంటనే ప్రకటించాలని డిమాండ్ చేశారు. ధాన్యానికి బోనస్ చెల్లించిన విధంగానే చెరకుకు కూడా బోనస్ ప్రకటించి రైతులను ఆదుకోవాలని కోరారు.చెరకు సాగుకు పెట్టుబడులు పెరగడంతో పాటు దిగుబడులు తగ్గుతున్నాయని, అందుకే ప్రభుత్వం చెరకు బోనస్ ప్రకటించాలని కోరారు. ఈ



కార్యక్రమంలో చెరకు రైతు సంఘం ప్రతినిధులు చింతనిపు సైదులు, రచ్చ నరసారావు, దండా రంగయ్య, పుసులూరి వాసు, తాళ్లూరు రవి, యలమంచిలి ఉపేందర్, రామారావు, వీరయ్య తదితరులు పాల్గొన్నారు.

పక్షవాతంతో బాధపడుతున్న హోంగార్డు సత్యనారాయణ

• వైద్య ఖర్చుల కొరకు "సమాచారం గ్రూప్" సభ్యులు ఆర్థిక చేయూత

• పట్టణ సీఐ సట్ల రాజు చేతుల మీదగా రూ. 30,200/- సాయం అందజేత



భద్రాచలం, నవంబర్ 9 (ప్రజాజ్యోతి): అనారోగ్యంతో ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న హోంగార్డు సత్యనారాయణకు సమాచారం గ్రూప్ అండగా నిలిచింది. పట్టణ పోలీస్ స్టేషన్‌లో హోంగార్డుగా విధులు నిర్వహిస్తున్న సత్యనారాయణ ఇటీవల పక్షవాతానికి గురయ్యారు. గత రెండు సంవత్సరాల క్రితం ఆయన భార్య రమాదేవి బ్రెయిన్ స్ట్రోక్‌కు గురికావడంతో హైదరాబాద్‌లోని ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స అందించగా... ప్రస్తుతం ఆమె మంచానికే పరిమితమయ్యారు. దురదృష్టవశాత్తు 20 రోజుల క్రితం సత్యనారాయణ కూడా పక్షవాతానికి గురికావడంతో కొత్తగూడెంలోని ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందారు. ప్రస్తుతం కోలుకుంటున్నప్పటికీ ఫిజియోథెరపీ చేయించుకునేందుకు సైతం ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

వైద్య ఖర్చుల కొరకు సమాచారం గ్రూప్ సభ్యులు రూ. 30,200/- ఆర్థిక సాయం

ఈ విషయాన్ని సమాచారం గ్రూప్ అడ్మిన్ విజ్జగిరి రాజా కిరణ్ దృష్టికి తీసుకురావడంతో ఆయన స్పందించి గ్రూప్ సభ్యుల సహకారంతో ఒక్కరోజులోనే రూ. 30,200/- లు సమకూర్చారు. ఈ మొత్తాన్ని పట్టణ సీఐ సట్ల రాజు చేతుల మీదుగా సోమవారం సత్యనారాయణకు నివాసానికి వెళ్లి పరామర్శించి అందజేశారు. ఈ సందర్భంగా సిఐ సట్ల రాజు మాట్లాడుతూ 2018 నుంచి సమాచారం అనే వాట్సప్ గ్రూప్ ద్వారా ప్రజలకు సమాచారాన్ని చేరవేయడంతో పాటు సామాజిక బాధ్యతగా రోగులకు, విద్యార్థులకు, చిన్నారులకు ఆర్థిక వనరులను సమకూరుస్తూ సమాజంలో తమ వంతు పాత్ర పోషిస్తూ, ఆదర్శంగా నిలుస్తున్న సమాచారం గ్రూప్ సభ్యులను మరియు అడ్మిన్ రాజా కిరణ్ నీ అభినందించారు. అదేవిధంగా ఆపదలో ఉన్న కుటుంబానికి మానవతా దృక్పథంతో సహాయం అందించిన సమాచారం గ్రూప్ సభ్యులను పలువురు కొనియాడారు.

కారేపల్లిలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఘనంగా సీఎం జన్మదిన వేడుకలు

• ఆరు గ్యారంటీలతోపాటు అదనపు సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నాం

• ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశాలతో పేద కుటుంబాల్లో ఆనందం - కొత్త పెన్షన్లు, రేషన్ కార్డులతో పేదలకు భరోసా

• సీఎం నుంచి మంత్రుల వరకు సత్సంబంధాలు కలిగిన నేత ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ కాంగ్రెస్ నాయకులు

కారేపల్లి,నవంబర్ 9, ప్రజాజ్యోతి : రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలను పురస్కరించుకుని సింగరేణి మండల కేంద్రం కారేపల్లిలో పార్టీ కార్యాలయంలో మండల అధ్యక్షుడు తోటకూరి రాంబాబు ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు ఆదివారం ఘనంగా వేడుకలు నిర్వహించారు.ఈ సందర్భంగా కేక్ కట్ చేసి ముఖ్యమంత్రికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ముందుగా మండల కేంద్రంలో నూతన పార్టీ



కార్యాలయమును ప్రారంభోత్సవం చేశారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన ఆరు గ్యారంటీలను అమలు చేయడంతోపాటు ప్రజల సంక్షేమం కోసం అదనపు కార్యక్రమాలను సైతం చేపడుతోందని నాయకులు పేర్కొన్నారు.ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా పేద కుటుంబాలకు సొంత ఇంటి కల నెరవేరుతోందని, నూతనంగా పెన్షన్లు,రేషన్ కార్డుల మంజూరుతో అర్హులైన పేద కుటుంబాల్లో ఆనందం వెల్లివిరుస్తోందని తెలిపారు.ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలు ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉన్నాయని అన్నారు. ముఖ్యంగా నియోజకవర్గ అభివృద్ధి కోసం ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ నిరంతరం కృషి చేస్తున్నారని కొనియాడారు.ముఖ్యమంత్రి నుంచి మంత్రుల వరకు సత్సంబంధాలు కలిగి, నియోజకవర్గ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేసే నాయకుడిగా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ ప్రజలకు అందుబాటులో ఉంటున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకురాలు పగడాల మంజుల,జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి బానోత్ రాంమ్మూర్తి, సింగరేణి మండల సర్పంచ్ల సంఘం అధ్యక్షులు గాదపడి సర్పంచ్ భూక్యా రంజిత్ కుమార్,నాయకులు అడ్డగోడ ఐలయ్య, ఇమ్మడి తిరుపతిరావు,సురేందర్ మనియార్, కడియాల సుధాకర్,గుగులోత్ భీముడు,పొలగాని శ్రీనివాస్, కడియాల సుధాకర్, బోళ్ళ రాంబాబు, ఎండి అనీఫ్, నాగులు, నాగళ్ల జగన్, గుడిపూడి తిరుమల రావు,గమిడి నర్సింహారావు,హనీఫ్,రెడ్డి బోయిన జగ్గయ్య, సర్పంచులు బానోత్ హీరాలాల్,ఈసం మోతీరస్వామి,దండు ప్రవీణ్, గుగులోత్ వరలక్ష్మి రాజు, భూక్య బాలు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి

• జిల్లా కలెక్టర్ అంకిత్

కొత్తగూడెం కలెక్టరేట్, నవంబర్ 9,(ప్రజా జ్యోతి) ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుంచి వచ్చిన ప్రతి దరఖాస్తును ఆయా శాఖల అధికారులు తక్షణమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. సోమవారం ఐడీఓసీ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అంకిత్, అదనపు కలెక్టర్ డి వేణుగోపాల్ తో కలిసి ప్రజల నుంచి వివిధ సమస్యలకు సంబంధించిన వినతులు, ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణికి వచ్చే ప్రతి దరఖాస్తును ప్రాధాన్యతతో పరిశీలించి, సమస్య స్వభావం, అర్హతలను బట్టి తగిన చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోసం పదేపదే కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన పరిస్థితి రాకుండా అధికారులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని స్పష్టం చేశారు.

"ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులు

సుజాతనగర్ మండలం గరీబ్‌పేట గ్రామపంచాయతీ పరిధిలోని లక్ష్మీపురం తండాకు చెందిన లకావత్ రమేష్ తన తండ్రి మాన్య రెండేళ్ల క్రితం మరణించారని, ఆయన పేరుపై ఉన్న ఆర్ఓఎఫ్ఆర్ పట్టాను తన పేరుపై బదిలీ చేయించుకునేందుకు పలుమార్లు దరఖాస్తు చేసుకున్నప్పటికీ ఇప్పటివరకు పరిష్కారం కాలేదని కలెక్టర్‌కు విన్నవించారు. పట్టా బదిలీ కాకపోవడంతో రైతు భరోసా పొందడంతో పాటు పత్తి విక్రయానికి కూడా ఇబ్బందులు ఎదురవుతున్నాయని తెలిపారు. తన సమస్యను పరిష్కరించి పట్టా బదిలీ చేయాలని కోరుతూ సమర్పించిన వినతిని పరిశీలించిన కలెక్టర్ తగిన చర్యల నిమిత్తం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారికి ఎండార్స్ చేశారు.కొత్తగూడెం పోస్టాఫీస్ నుంచి హేమచంద్రపురం





వరకు ఉన్న రహదారి అధ్వానంగా మారిందని, భారీ లారీల రాకపోకల కారణంగా రోడ్డుపై గుంతలు ఏర్పడటంతో పాటు విపరీతమైన దుమ్ము, ధూళి వ్యాపిస్తోందని శేషగిరినగర్‌కు చెందిన లక్ష్మీదేవి వినతిపత్రం సమర్పించారు. దుమ్ము, ధూళి కారణంగా గ్రామ ప్రజలు శ్వాసకోశ సంబంధిత అనారోగ్య సమస్యలతో ఇబ్బందులు పడుతున్నారని, పలుమార్లు సింగరేణి అధికారుల దృష్టికి తీసుకెళ్లినా సమస్య పరిష్కారం కాలేదని తెలిపారు. రహదారి పనులు త్వరితగతిన పూర్తి చేయడంతో పాటు అప్పటివరకు రోజుకు మూడు పూటలా వాటర్ ట్యాంకర్ల ద్వారా నీటిని చల్లించి దుమ్ము వ్యాపించకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ వినతిపై తగిన చర్యలు తీసుకోవాలని సింగరేణి జనరల్ మేనేజర్‌కు కలెక్టర్ ఎండార్స్ చేశారు.ఇల్లందు పట్టణంలోని రెండో నంబర్ బస్తీ, ఐదో వార్డుకు చెందిన 70 ఏళ్ల మొండయ్య తనకు వినికిడి లోపం ఉందని, కుమారుడు మరణించినప్పటి నుంచి కోడలు, మనవడు తనను పట్టించుకోవడం లేదని, గత కొన్ని రోజులుగా తనపై దాడులకు పాల్పడుతూ దూషిస్తున్నారని, మూడు రోజులుగా భోజనం కూడా పెట్టడం లేదని కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. తనకు రక్షణ కల్పించి, తనను వేధిస్తున్న వారిపై తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ ఫిర్యాదును పరిశీలించిన కలెక్టర్ తగిన చర్యల నిమిత్తం పోలీసు శాఖ అధికారులకు ఎండార్స్ చేశారు. టేకులపల్లి మండలం జత్య తండాకు చెందిన భూక్యా పూల్ సింగ్ తమకు వంశపారంపర్యంగా 3.26 ఎకరాల వ్యవసాయ భూమి ఉందని, జత్యా తండాలో తన భార్య పేరుపై మరో ఎకరం భూమి ఉందని కలెక్టర్‌కు విన్నవించారు. ఈ భూముల మధ్య నుంచి ప్రవహించే చిన్న వాగును తమ కుటుంబం వ్యవసాయ అవసరాల కోసం తండ్రి కాలం నుంచి వినియోగించుకుంటోందని తెలిపారు. అయితే ఐదేళ్ల క్రితం టేకులపల్లి మండలం లక్ష్మీ తండాకు చెందిన భూక్యా మంగీలాల్ అనే ప్రభుత్వ ఉపాధ్యాయుడు సదరు వాగును ఆక్రమించడంతో పాటు, వాగుకు ఇరువైపులా ఉన్న తమ భూమిలో కొంత భాగాన్ని తవ్వి ఆక్రమించుకున్నారని ఆరోపించారు. ఈ విషయంపై విచారణ జరిపి ఆక్రమణలను తొలగించి తమ భూమిని తిరిగి అప్పగించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ వినతిని పరిశీలించిన కలెక్టర్ తగిన చర్యల నిమిత్తం ఈ-సెక్షన్ సూపరింటెండెంట్‌కు ఎండార్స్ చేశారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, సంబంధిత సిబ్బంది పాల్గొన్నారు.

ఎల్ నినోను ఎదుర్కొనేందుకు ముందస్తు చర్యలు చేపట్టాలి

• ప్రతిఒక్కరూ తాగునీటిని పొదుపుగా వాడుకోవాలి

• సీతారామ ఎత్తిపోతల పథకం ద్వారా నేటి వనరులను బలోపేతం చేయాలి: జిల్లా కలెక్టర్ అంకిత్

కొత్తగూడెం కలెక్టరేట్, నవంబర్ 9 ,(ప్రజాజ్యోతి) ఎల్ నినో ప్రభావం కారణంగా కొత్తగూడెం జిల్లాలో భవిష్యత్తులో వర్షాభావ, కరువు పరిస్థితులు ఏర్పడినప్పటికీ ప్రజలకు తాగునీటి ఇబ్బందులు తలెత్తకుండా జిల్లా యంత్రాంగం ముందస్తు ప్రణాళికతో పటిష్ట చర్యలు చేపడుతున్నట్లు జిల్లా కలెక్టర్ అంకిత్ తెలిపారు. ప్రజలకు నిరంతర తాగునీటి సరఫరా కల్పించడమే ప్రధాన లక్ష్యంగా అందుబాటులో ఉన్న నీటి వనరులను సమర్థవంతంగా వినియోగించుకుంటూ, సీతారామ ఎత్తిపోతల పథకం ద్వారా గోదావరి జలాలను జిల్లాలోని జలాశయాలు, చెరువులకు మళ్లిస్తున్నట్లు పేర్కొన్నారు. తాగునీటి అవసరాలకు ప్రాధాన్యతనిస్తూ నీటి నిల్వలను పెంచడం, భూగర్భ జలాలను రీఛార్జ్ చేయడం, సాగునీటి వనరులను పరిరక్షించడం వంటి చర్యలు చేపడుతున్నట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ 2026-27 వ్యవసాయ సంవత్సరంలో ఎల్ నినో వాతావరణ పరిస్థితుల ప్రభావంతో రాష్ట్రవ్యాప్తంగా వర్షాభావ పరిస్థితులు ఏర్పడే అవకాశాలను దృష్టిలో ఉంచుకుని నీటి వనరుల పరిరక్షణపై ప్రత్యేక దృష్టి సారించినట్లు తెలిపారు. ముఖ్యంగా కొత్తగూడెం జిల్లాలోని కఠిన రాతి నేలల ప్రాంతాల్లో భూగర్భ జలమట్టాలు తగ్గిపోవడం, స్థానిక చెరువులు, కుంటల్లో నీటి నిల్వలు అడుగంటడం వంటి పరిస్థితులు ఏర్పడినప్పుడు తాగునీటి అవసరాలపై ఒత్తిడి పెరిగే అవకాశం ఉందని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో గోదావరి జలాలను ప్రత్యామ్నాయ నీటి వనరుగా వినియోగించుకునేందుకు సీతారామ ఎత్తిపోతల పథకం ఎంతగానో దోహదపడుతోందని వివరించారు. తీవ్ర వర్షాభావ పరిస్థితుల కారణంగా సుమారు 17,150 ఎకరాలకు సాగునీరు అందించే సామర్థ్యం కలిగిన వైరా జలాశయం నీటిమట్టం డెడ్ స్టోరేజ్ స్థాయికి చేరుకున్న నేపథ్యంలో సీతారామ ఎత్తిపోతల పథకంలోని రాజీవ్ కాలువ ద్వారా గోదావరి జలాలను మళ్లించి జలాశయాన్ని నింపేందుకు చర్యలు చేపట్టినట్లు కలెక్టర్ తెలిపారు. ఈ చర్యల ద్వారా వైరా పట్టణంతో పాటు పరిసర ప్రాంతాల్లోని ఎనిమిది మండలాల ప్రజలకు తాగునీటి సరఫరాకు భరోసా కల్పించేందుకు అవకాశం ఏర్పడిందన్నారు. వర్షాలు ఆశించిన స్థాయిలో కురవని పరిస్థితుల్లో కూడా గోదావరి జలాలను ప్రత్యామ్నాయంగా వినియోగించుకోవడం ద్వారా ప్రజల తాగునీటి అవసరాలను తీర్చేందుకు వీలవుతోందని అన్నారు .ప్రజలకు తాగునీరు అందించడం అత్యంత ప్రాధాన్యత కలిగిన అంశమని, అందుకు అనుగుణంగా జలాశయాల్లో నీటి నిల్వలను కాపాడుకోవాలని, తాగునీటి అవసరాలకు సరిపడా నీటిని అందుబాటులో ఉంచాలని అధికారులకు సూచించినట్లు తెలిపారు. గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో తాగునీటి అవసరాలను ముందుగానే అంచనా వేసి, ఎక్కడా సరఫరాలో అంతరాయం కలగకుండా సంబంధిత



శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. సీతారామ ఎత్తిపోతల పథకంలో భాగంగా అశ్వాపురం మండలంలోని బి.జి. కొత్తూరు పంప్ హౌస్-1 వద్ద ఖరీఫ్ 2026 సీజన్‌లో మొత్తం 1,604 గంటల పాటు భారీ మోటార్లను నిర్వహించి గోదావరి నది నుంచి 9.088 టీఎంసీల నీటిని ప్రధాన కాలువలోకి ఎత్తిపోసినట్లు కలెక్టర్ వివరించారు. అదేవిధంగా వి.కె. రామవరం వద్ద పంప్ హౌస్-2, కమలాపురం వద్ద పంప్ హౌస్-3 ద్వారా కూడా నీటిని వివిధ ప్రాంతాలకు తరలించినట్లు తెలిపారు. సంక్లిష్టమైన భౌగోళిక పరిస్థితులు ఉన్న ప్రాంతాలకు సైతం గోదావరి జలాలను మళ్లించడం ద్వారా నీటి కొరతను అధిగమించేందుకు ఈ పంపింగ్ కార్యకలాపాలు దోహదపడుతున్నాయని అన్నారు .ఈ నీటి మళ్లింపు ద్వారా ములకలపల్లి, అన్నపురెడ్డిపల్లి, చంద్రుగొండ, జూలూరుపాడు, సుజాతనగర్, తల్లాడ తదితర మండలాల్లోని నీటి వనరులకు ప్రయోజనం చేకూరిందని తెలిపారు. నీటి లభ్యత తక్కువగా ఉండే ప్రాంతాల్లోని చెరువులు, జలాశయాలను నింపడం ద్వారా తాగునీటి అవసరాలకు అదనపు భరోసా కల్పించడంతో పాటు వ్యవసాయ అవసరాలకు కూడా నీరు అందుబాటులోకి వచ్చిందన్నారు.జిల్లాలో సీతారామ ఎత్తిపోతల పథకం ప్యాకేజీలు 4, 7, 8, 9 మరియు 18ఎల్ రాజీవ్ కాలువ పరిధిలోని 20 మైనర్ ఇరిగేషన్ చెరువుల్లో గోదావరి జలాలను నిల్వ చేసినట్లు కలెక్టర్ తెలిపారు. ఈ చెరువుల్లో మొత్తం 1,058.65 మిలియన్ క్యూబిక్ ఫీట్ల నీటిని నింపడం ద్వారా ప్రత్యక్షంగా 9,436 ఎకరాల ఆయకట్టుకు సాగునీటి భద్రత కల్పించినట్లు వివరించారు.ములకలపల్లి మండలంలోని ఏదుళ్లవాగు చెరువు, పెద్దయ్య చెరువు, శ్రీరాములు చెరువు, తుమ్మకుంట, ఊరచెరువు, ఏదుళ్ల చెరువుల్లో నీటిని నిల్వ చేసినట్లు తెలిపారు. అన్నపురెడ్డిపల్లి మండలంలోని వెంగళరావు సాగర్, పెద్దచెరువు, అన్నదైవం ప్రాజెక్టు, చంద్రుగొండ మండలంలోని మద్దుకూరు ప్రాజెక్టు, జంట్లకుంట, గండ్ర వీరయ్య కుంట, శనగకుంట, జూలూరుపాడు మండలంలోని మేడికుంట, ఎర్రవాగు ప్రాజెక్టు, శనగచెరువు, సుజాతనగర్ మండలంలోని సింగభూపాలెం ప్రాజెక్టు, తల్లాడ మండలంలోని సుబ్బమ్మ చెరువు, బ్రాహ్మణపల్లి చెరువు, ఓర చెరువుల్లో నీటి నిల్వలను పెంచినట్లు తెలిపారు .చెరువుల్లో నీటిని నిల్వ చేయడం వల్ల ఆయా గ్రామాల్లోని రైతులకు సాగునీటి భరోసా లభించడంతో పాటు పశువుల అవసరాలకు, స్థానిక నీటి వనరుల వినియోగానికి కూడా ప్రయోజనం కలుగుతుందని తెలిపారు. ముఖ్యంగా వర్షాభావ పరిస్థితుల్లో చెరువుల్లో నీటి నిల్వలు అందుబాటులో ఉండటం వల్ల వ్యవసాయానికి ఎదురయ్యే ఇబ్బందులను తగ్గించవచ్చని తెలిపారు . చెరువుల్లో నీటి నిల్వలు పెరగడం వల్ల పరిసర ప్రాంతాల్లోని బావులు, బోరుబావుల్లో భూగర్భ జలమట్టాలు పెరిగేందుకు దోహదపడుతుందని వివరించారు. తద్వారా వ్యవసాయ అవసరాలతో పాటు గ్రామీణ ప్రాంతాల్లో తాగునీటి వనరుల లభ్యత మెరుగుపడుతుందని అన్నారు . నీటి వనరులను ప్రస్తుత అవసరాలకే కాకుండా భవిష్యత్తు అవసరాలను దృష్టిలో ఉంచుకొని సంరక్షించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. వర్షాకాలంలో లభించే నీటిని గరిష్టంగా నిల్వ చేసుకోవడం, చెరువుల పూర్తి సామర్థ్యాన్ని వినియోగించుకోవడం, భూగర్భ జలాల పెంపునకు అనువైన చర్యలు చేపట్టడం ద్వారా కరువు ప్రభావాన్ని తగ్గించవచ్చని తెలిపారు. సీతారామ ఎత్తిపోతల పథకంలోని రాజీవ్ కాలువ ద్వారా మళ్లించిన గోదావరి జలాలు ఖమ్మం జిల్లాలోని నాగార్జునసాగర్ ఎడమ కాలువ చివరి ఆయకట్టు ప్రాంతాలకు కూడా ప్రయోజనం చేకూర్చాయని కలెక్టర్ తెలిపారు. చివరి ఆయకట్టులో నీటి కొరత కారణంగా పంటలు ఎండిపోయే పరిస్థితులను నివారించేందుకు గోదావరి జలాలను వినియోగించినట్లు వివరించారు. నాగార్జునసాగర్ ప్రాజెక్టు పరిధిలోని 123 చిన్న నీటిపారుదల చెరువుల్లో 3,967 మిలియన్ క్యూబిక్ ఫీట్ల నీటిని నిల్వ చేయడం ద్వారా 11,965 ఎకరాల ఆయకట్టును స్థిరీకరించడంతో పాటు వైరా ప్రాజెక్టు పరిధిలో సుమారు 5 వేల ఎకరాల ఆయకట్టుకు సాగునీటి భద్రత కల్పించినట్లు తెలిపారు. సీతారామ ఎత్తిపోతల పథకం ద్వారా గోదావరి జలాలను సమర్థవంతంగా వినియోగించుకోవడం వల్ల భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో తాగునీటి భద్రతకు భరోసా కల్పించడంతో పాటు 20 చెరువుల్లో నీటి నిల్వలను పెంచడం, 9,436 ఎకరాల ఆయకట్టుకు సాగునీటి భద్రత కల్పించడం, భూగర్భ జలాల పెంపునకు దోహదపడటం సాధ్యమైందని జిల్లా కలెక్టర్ అంకిత్ తెలిపారు.

స్వామివారి సేవలో భద్రాచలం ప్రముఖ వ్యాపారవేత్త రామకృష్ణ, వనజ దంపతులు

స్వామివారి అన్నదానానికి రూ.1,00,116 విరాళం

భద్రాచలం, నవంబర్ 9 (ప్రజా జ్యోతి): భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి వారి దేవస్థానంలో ఆధ్వర్యంలో నిర్వహించే ఉచిత అన్నదాన కార్యక్రమానికి పట్టణంలోని అశోక్‌నగర్ కాలనీకి చెందిన కె. రామకృష్ణ, వనజ దంపతులు రూ.1,00,116



విరాళంగా అందజేశారు. ముందుగా స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించుకున్నారు. దేవస్థానం అధికారులకు అన్నదాన నిమిత్తం రూ. 1,00,116 లు అందజేసి రసీదును స్వీకరించారు. దాతలను దేవస్థానం అధికారులు సత్కరించారు.

కార్తీక మాసంలో శివాలయంలో ప్రత్యేక పూజలు:

భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానం అనుబంధ ఆలయమైన కాశీ విశ్వేశ్వరస్వామి ఆలయంలో కార్తీక మాసాన్ని పురస్కరించుకుని నవంబర్ 10 నుంచి డిసెంబర్ 8 వరకు ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించనున్నట్లు ఆలయ ఈఓ దామోదరరావు తెలిపారు. ఈ నెల 9న సాయంత్రం 6 గంటలకు ఆకాశదీపం ఏర్పాటు చేయనున్నారు. నవంబర్ 16, 23 తేదీల్లో కార్తీక సోమవార ప్రత్యేక అభిషేకాలు, 24న పౌర్ణమి సందర్భంగా జ్వాలాతోరణం, 29న ఉదయం 10 గంటలకు స్వామివారి కల్యాణం, 30న ప్రత్యేక అభిషేకం, డిసెంబర్ 7న లక్ష బిల్వార్చన నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ప్రతిరోజూ సాయంత్రం 6 నుంచి 8 గంటల వరకు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహిస్తామని, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కావాలని కోరారు.

పక్షవాతంతో బాధపడుతున్న హోంగార్డు సత్యనారాయణ

వైద్య ఖర్చుల కొరకు "సమాచారం గ్రూప్" సభ్యులు ఆర్థిక చేయూత

పట్టణ సీఐ సట్ల రాజు చేతుల మీదగా రూ. 30,200/- సాయం అందజేత

భద్రాచలం, నవంబర్ 9 (ప్రజాజ్యోతి):

అనారోగ్యంతో ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న హోంగార్డు సత్యనారాయణకు సమాచారం గ్రూప్ అండగా నిలిచింది. పట్టణ పోలీస్ స్టేషన్‌లో హోంగార్డుగా విధులు నిర్వహిస్తున్న సత్యనారాయణ ఇటీవల పక్షవాతానికి గురయ్యారు. గత



రెండు సంవత్సరాల క్రితం ఆయన భార్య రమాదేవి బ్రెయిన్ స్ట్రోక్‌కు గురికావడంతో హైదరాబాద్‌లోని ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స అందించగా... ప్రస్తుతం ఆమె మంచానికే పరిమితమయ్యారు. దురదృష్టవశాత్తు 20 రోజుల క్రితం సత్యనారాయణ కూడా పక్షవాతానికి గురికావడంతో కొత్తగూడెంలోని ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందారు. ప్రస్తుతం కోలుకుంటున్నప్పటికీ ఫిజియోథెరపీ చేయించుకునేందుకు సైతం ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

వైద్య ఖర్చుల కొరకు సమాచారం గ్రూప్ సభ్యులు రూ. 30,200/- ఆర్థిక సాయం:

ఈ విషయాన్ని సమాచారం గ్రూప్ అడ్మిన్ విజ్జగిరి రాజా కిరణ్ దృష్టికి తీసుకురావడంతో ఆయన స్పందించి గ్రూప్ సభ్యుల సహకారంతో ఒక్కరోజులోనే రూ. 30,200/- లు సమకూర్చారు. ఈ మొత్తాన్ని పట్టణ సీఐ సట్ల రాజు చేతుల మీదుగా సోమవారం సత్యనారాయణకు నివాసానికి వెళ్లి పరామర్శించి అందజేశారు. ఈ సందర్భంగా సిఐ సట్ల రాజు మాట్లాడుతూ.. 2018 నుంచి సమాచారం అనే వాట్స్‌అప్ గ్రూప్ ద్వారా ప్రజలకు సమాచారాన్ని చేరవేయడంతో పాటు సామాజిక బాధ్యతగా రోగులకు, విద్యార్థులకు, చిన్నారులకు ఆర్థిక వనరులను సమకూరుస్తూ సమాజంలో తమ వంతు పాత్ర పోషిస్తూ, ఆదర్శంగా నిలుస్తున్న సమాచారం గ్రూప్ సభ్యులను మరియు అడ్మిన్ రాజా కిరణ్ నీ అభినందించారు. అదేవిధంగా ఆపదలో ఉన్న కుటుంబానికి మానవతా దృక్పథంతో సహాయం అందించిన సమాచారం గ్రూప్ సభ్యులను పలువురు కొనియాడారు.

డిగ్రీ కళాశాల లైబ్రరీకి పుస్తకాల వితరణ

త్వరలో కళాశాలకు వాటర్ ఫ్రిడ్జ్ అందజేస్తా

తమ్మిశెట్టి వెంకటేశ్వర్లు

పరకాల, నవంబర్ 9 (ప్రజాజ్యోతి):

విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు విజ్ఞానాన్ని పెంపొందించే పుస్తకాలను అందుబాటులో ఉంచాలనే ఉద్దేశంతో పరకాల ప్రభుత్వ డిగ్రీ కళాశాల లైబ్రరీకి రూ.20 వేల విలువైన పుస్తకాలను తమ్మిశెట్టి వెంకటేశ్వర్లు సోమవారం వితరణ చేశారు. కళాశాల ప్రిన్సిపాల్ సంతోష్ కుమార్‌కు ఈ పుస్తకాలను అందజేశారు. ఈ సందర్భంగా తమ్మిశెట్టి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. పరకాల ప్రభుత్వ డిగ్రీ



కళాశాలను ప్రభుత్వం కార్పొరేట్ స్థాయిలో ఏర్పాటు చేసిందని, అందుకు అనుగుణంగా విద్యార్థులకు అవసరమైన సౌకర్యాలు కల్పించడంలో ప్రతి ఒక్కరూ తమవంతు సహకారం అందించాలని అన్నారు. విద్యార్థుల చదువుకు ఎంతగానో ఉపయోగపడేలా తన వంతు సాయంగా రూ.20 వేల విలువైన పుస్తకాలను అందజేసినట్లు తెలిపారు. త్వరలోనే కళాశాలకు వాటర్ ఫ్రిడ్జ్‌ను కూడా అందజేస్తానని ప్రకటించారు. అనంతరం పుస్తకాలను వితరణ చేసిన తమ్మిశెట్టి వెంకటేశ్వర్లును కళాశాల ప్రిన్సిపాల్ సంతోష్ కుమార్‌తో పాటు అధ్యాపకులు శాలువాతో ఘనంగా సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

అక్షర యోధుడు - సమాజ సేవకుడు గుండాల కృష్ణ జన్మదిన వేడుకల శోభ!

ఖమ్మం జిల్లావ్యాప్తంగా పండుగ వాతావరణంలో సేవామూర్తి గుండాల కృష్ణ జన్మదినోత్సవ సంబరాలు!

విద్య, రాజకీయం, సామాజిక రంగాల్లో చెరగని ముద్ర వేసిన దార్శనికుడు

ఎస్.బి.ఐ.టి విద్యాపీఠంలో వినూత్న కార్యక్రమాలు

మకుటం లేని మహారాజుకు ఘనంగా జన్మదిన శుభాకాంక్షలు

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి :

జన హృదయ విజేత జన్మదినం: ఖమ్మం రాజకీయ, విద్యా రంగాల్లో తనకంటూ ఒక ప్రత్యేక అధ్యాయాన్ని లిఖించుకున్న నిత్య సేవకుడు, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు, మాజీ ఎ.ఎం.సి.చైర్మన్,ఎస్.బి.ఐ.టి ,ఆర్.జె.సి విద్యాసంస్థల చైర్మన్ గుండాల కృష్ణ జన్మదిన వేడుకలు ఖమ్మం జిల్లా వ్యాప్తంగా అత్యంత ఘనంగా, పండుగ వాతావరణంలో నిర్వహించబడ్డాయి. సేవా యజ్ఞంగా వేడుకలు: కేవలం హంగామా, ఆడంబరాలకు పరిమితం కాకుండా, సమాజంలో అణగారిన వర్గాలకు ఆసరాగా నిలుస్తూ ఈ జన్మదిన వేడుకలను ఒక మహా సేవా యజ్ఞంగా మలచడం గుండాల కృష్ణ మానవతా దృక్పథానికి నిదర్శనం.జిల్లా నలుమూలల నుండి అభినందనలు, ఖమ్మం నగరం నుండి వైరా,ఇల్లెందు, మధిర,సత్తుపల్లి,కొత్తగూడెం నియోజకవర్గాల వరకు బీఆర్ఎస్ నాయకులు, శ్రేణులు,అభిమానులు,విద్యార్థులు,మేధావులు పెద్ద ఎత్తున పాల్గొని ఆయనకు హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

ఎస్.బి.ఐ.టి విద్యాసంస్థలు:
గుండాల కృష్ణ విద్యా స్వర్ణ స్వప్నం:

నాణ్యమైన సాంకేతిక విద్యకు చిరునామా: గ్రామీణ, పట్టణ ప్రాంత విద్యార్థులకు అంతర్జాతీయ స్థాయి సాంకేతిక విద్యను అందుబాటు ధరల్లో అందించాలనే దృఢ సంకల్పంతో గుండాల కృష్ణ స్వర్ణభారతి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీని స్థాపించారు.వేలాది ఉద్యోగాల సృష్టికర్త క్యాంపస్ ప్లేసెమెంట్స్,ఎస్.బి.ఐ.టి కళాశాల కేవలం డిగ్రీ పట్టాలు ఇచ్చే కేంద్రంగా కాకుండా, గ్లోబల్ ఐటీ దిగ్గజాలైన టీసీస్ ,ఇన్ఫోసిస్ ,విప్రో ,అచ్చెంచర్ ,కాగనిజాంట్ వంటి ప్రముఖ కంపెనీల్లో ప్రతి సంవత్సరం వందలాది మంది విద్యార్థులకు అత్యధిక ప్యాకేజీలతో ఉద్యోగాలు లభించేలా ట్రైనింగ్ అండ్ ప్లేస్‌మెంట్ విభాగాన్ని తీర్చిదిద్దారు. అత్యాధునిక మౌలిక వసతులు: ఎస్.బి.ఐ.టికి ఖమ్మం జిల్లాలోనే అత్యుత్తమ ఇంజనీరింగ్ కళాశాలగా పేరుంది. అత్యాధునిక కంప్యూటర్



లాబ్‌లు, రోబోటిక్స్ మరియు ఏఐ రీసెర్చ్ సెంటర్లు, డిజిటల్ లైబ్రరీ,పరిశోధనా ప్రాంగణాలు ఇక్కడ అందుబాటులో ఉన్నాయి. అనుభవజ్ఞులైన బోధనా సిబ్బంది: అనుభవజ్ఞులైన డాక్టరేట్, పిహెచ్‌డి కలిగిన అధ్యాపక బృందంతో విద్యార్థులకు ప్రాక్టికల్ విజ్ఞానాన్ని అందించడంలో ఎస్.బి.ఐ.టి ఎప్పుడూ అగ్రస్థానంలో ఉంటుంది. ఆర్.జె.సి జూనియర్ కళాశాల వైభవం: ఇంటర్మీడియట్ విద్యలోనే విద్యార్థుల పునాది బలపడేలా ఆర్.జె.సి విద్యాసంస్థల ద్వారా ఎంసిసి,బైపిసి లో అత్యుత్తమ ర్యాంకులు సాధించేలా గుండాల కృష్ణ ప్రత్యేక శిక్షణను అందుబాటులోకి తెచ్చారు. దాసరి దుర్గ భవాని వృద్ధాశ్రమంలో విద్యార్థుల సందర్శన,ఎస్.బి.ఐ.టి కళాశాలకు చెందిన విద్యార్థిని దాసరి దుర్గ భవాని నేతృత్వంలో విద్యార్థుల బృందం వృద్ధాశ్రమాన్ని సందర్శించింది.ఆత్మీయ అనురాగాలతో వృద్ధులతో సమయం గడిపి, ఒక రోజు పూర్తి అన్నదాన విరాళాన్ని అందజేశారు. విద్యతో పాటు మానవతా విలువలు: విద్యార్థులకు కేవలం పుస్తక పరిజ్ఞానమే కాకుండా, సమాజం పట్ల బాధ్యత,వృద్ధుల పట్ల గౌరవం, దీనుల పట్ల కరుణ కలిగి ఉండాలనే గుండాల కృష్ణ సందేశానికి ఈ కార్యక్రమం ప్రతిరూపంగా నిలిచింది. పచ్చదనం పర్యావరణ పరిరక్షణ: జన్మదిన సందర్భంగా ఎస్.బి.ఐ.టి ప్రాంగణంలో వందలాది మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టారు. పర్యావరణ సమతుల్యతను కాపాడడం ప్రతీ ఒక్కరి బాధ్యత అని చాటారు. ఎఫ్.ఎం. రేడియో ప్రారంభం: విద్యార్థుల సృజనాత్మకతకు ఊపిరి పోస్తూ,కళాశాల సమాచారాన్ని,విద్యార్థుల ప్రతిభను వెలికితీసే వేదికగా ఎస్.బి.ఐ.టి ప్రాంగణంలో నూతన ఎఫ్.ఎం. రేడియో స్టేషన్‌ను చైర్మన్ గుండాల కృష్ణ గారు అధికారికంగా ప్రారంభించారు. బల్లేపల్లిలోని మానసిక దివ్యాంగుల నివాస కేంద్రాన్ని చైర్మన్ గుండాల కృష్ణ బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులతో కలసి సందర్శించారు. ఆత్మీయ పలకరింపులు,అక్కడ ఉన్న దివ్యాంగులతో అత్యంత ఆప్యాయంగా గడిపి, యోగక్షేమాలను స్వయంగా అడిగి తెలుసుకున్నారు. వారికి అవసర మైన నిత్యావసరాలు,పండ్లు,మిఠాయిలు పంపిణీ చేశారు.అండగా ఉంటాననే హామీ,దివ్యాంగులకు సంక్షేమానికి పాటుపడుతున్న నిర్వాహకులకు ఎల్లవేళలా తమ విద్యాసంస్థల తరపున, వ్యక్తిగతంగా పూర్తి సహాయ సహకారాలు అందిస్తానని గుండాల కృష్ణ ప్రకటించారు. మున్నూరుకాపు భవనంలో సంబరాలు: ఖమ్మం మున్నూరుకాపు భవనంలో మున్నూరుకాపు జె.ఎ.సి., జిల్లా మున్నూరుకాపు సంఘాల సంయుక్త ఆధ్వర్యంలో ఆత్మీయ సత్కార కార్యక్రమం వైభవంగా జరిగింది. సత్కారం: గుండాల కృష్ణ సామాజిక సేవలను,కులమతాలకు అతీతంగా ఆయన అందిస్తున్న సహకారాన్ని కొనియాడుతూ సంఘ ప్రతినిధులు, నాయకులు ఆయనను పూలమాలలు,శాలువాలు, జ్ఞాపికలతో ఘనంగా సత్కరించారు. సామాజిక నాయకుడిగా కీర్తి: సామాజికంగా, ఆర్థికంగా వెనుకబడిన వర్గాల అభ్యున్నతికి గుండాల కృష్ణ పడుతున్న తపన ప్రశంసనీయమని సంఘ నాయకులు కొనియాడారు

బీఆర్ఎస్ పార్టీ బలోపేతంలో క్రియాశీలక పాత్ర
వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్‌గా ముద్ర:

మాజీ ఏఎంసీ చైర్మన్‌గా ఖమ్మం వ్యవసాయ మార్కెట్‌లో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా, వారికి మద్దతు ధర లభించేలా ఆయన చేసిన సేవలు ఇప్పటికీ ఖమ్మం జిల్లా రైతాంగం గుర్తుచేసుకుంటుంది.

పార్టీకి వెన్నుముకగా గుండాల కృష్ణ:

బీఆర్ఎస్ పార్టీ ఆవిర్భావం నుండి నేటి వరకు పార్టీ అభివృద్ధికి,నియోజకవర్గాల్లో పార్టీ బలోపేతానికి ఆయన క్రియాశీలకంగా పనిచేశారు. కార్యకర్తల పక్షపాతి: నియోజకవర్గాల వ్యాప్తంగా ఉన్న పార్టీ కార్యకర్తలకు ఏ కష్టం వచ్చినా నేనై ఉన్నాను అంటూ కొండంత అండగా నిలిచే నాయకుడు గుండాల కృష్ణ రాజకీయ నాయకుల అభినందనలు: వైరా, ఇల్లెందు, మధిర,సత్తుపల్లి,కొత్తగూడెం,






ఖమ్మం నియోజకవర్గాలకు చెందిన సీనియర్ బీఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ కృష్ణ రాజకీయ ప్రస్థానం ఎందరో యువ నాయకులకు ఆదర్శం. పదవులు ఉన్నా లేకపోయినా ప్రజలతోనే ఆయన ప్రయాణం సాగుతుంది" అని కొనియాడారు.శుభాకాంక్షల వెల్లువ జన నీరాజనాలు "రాజకీయ రంగానికి నైతికతను, విద్యా రంగానికి నాణ్యతను, సామాజిక రంగానికి మానవత్వాన్ని జోడించి నడుస్తున్న దిట్ట గుండాల కృష్ణ ఆయురారోగ్యాలు ప్రసాదించాలని ప్రార్థన గుండాల కృష్ణ మరెన్నో జన్మదిన వేడుకలు జరుపుకోవాలని, పరిపూర్ణ ఆయురారోగ్యాలతో,అష్టైశ్వర్యాలతో వర్ధిల్లాలని దేవుడిని ప్రార్థిస్తున్నట్లు పలువురు నాయకులు,అభిమానులు తెలిపారు.భవిష్యత్తుకు శుభాకాంక్షలు: విద్యార రంగ లోనూ, రాజ కీయాల్లోనూ ఆయన మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించి, ప్రజా సేవలో నిరంతరం ముందంజలో ఉండాలని జిల్లా ప్రజలు, విద్యార్థి లోకం, బీఆర్ఎస్ శ్రేణులు మనసారా ఆకాంక్షించాయి.గుండాల కృష్ణ గా జన్మదినం అంటే కేవలం ఒక వ్యక్తి వేడుక కాదు అది ఖమ్మం జిల్లాలోని వృద్ధులకు ఆకలి తీర్చిన రోజు,దివ్యాంగుల ముఖాల్లో నవ్వులు పూయించిన రోజు,విద్యార్థుల్లో సేవా భావాన్ని రగల్చిన రోజు. సమాజానికి మేలు చేసే భావజాలమే ఆయనకు నిజమైన జన్మదిన కానుక!

కేసీఆర్ వల్లే రాష్ట్రం అప్పులకుప్ప

మొదటిపేజీ తరువాయి..

పాలమూరు వలసలు ఆగలేదని, కొడంగల్‌లో కల్తీ కల్లు తాగడం తప్పలేదని, కందులు పండించడం తప్ప మరో పంట వేయడం మనకు తెలియలేదని సీఎం పేర్కొన్నారు. 2023లో ముక్కోటి దేవతలు ఏకమై కొడంగల్ ప్రజల మొక్కులు తీర్చారని, దేశం గర్వించే విధంగా సీఎం హోదా కొడంగల్ శాసనసభకు దక్కిందని వ్యాఖ్యానించారు. మక్తల్-నారాయణపేట-కొడంగల్ పథకాన్ని అడ్డుకుంటామని చెబుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మా ప్రాజెక్టు పనులు చేపడుతుంటే మీకు ఎందుకు కడుపు మంట అని నిలదీశారు. సీఎంగా ప్రమాణం చేశాక ఒక్క రోజైనా సెలవు తీసుకోకుండా పని చేస్తున్నానని స్పష్టం చేశారు. మిగులు బడ్జెట్ ఉన్న రాష్ట్రాన్ని జీతాలు ఇవ్వలేని పరిస్థితికి తీసుకువచ్చారు. పదేళ్లలో కేసీఆర్ చేతికి పన్నుల రూపంలో రూ.20 లక్షల కోట్లు ఇచ్చారు. 2024 జనవరి 1 నుంచి ప్రతినెలా ఒకటో తేదీన ఉద్యోగులకు జీతాలు ఇస్తున్నాం. సంక్షేమ పథకాలకు సంబంధించి పదో తేదీ లోపు నిధులు విడుదల చేస్తున్నాం. ప్రభుత్వ పనులు చేసిన కాంట్రాక్టర్లకు ప్రతినెలా 20లోపు బిల్లులు చెల్లిస్తున్నాం. కేసీఆర్ చేసిన అప్పులు, తప్పులకు రూ.80 వేల కోట్లు కడుతూ వస్తున్నాం. నేను తిన్నా, తినకపోయినా మీరు ఉపవాసం పడుకున్నా అప్పులు కడుతున్నాం. కేసీఆర్ చేసిన అప్పులకు మూడేళ్లలో రూ.2 లక్షల కోట్లు చెల్లించామని అన్నారు. కేటీఆర్‌కు గడ్డం రావడానికి 50 ఏళ్లు పట్టిందని, బుద్ధి ఇవ్వడానికి ఎన్నేళ్లు పడుతుందో అని, గడ్డం పెంచినా, పది జన్మలు ఎత్తినా, ఎన్నటికీ రేవంత్‌రెడ్డి కాలేరని ఎద్దేవా చేశారు. రేవంత్‌రెడ్డి కావాలంటే గుండె ధైర్యం, నమ్మినవారికి ప్రాణమిచ్చే త్యాగం ఉండాలన్నారు.సొంత నియోజకవర్గం కొడంగల్‌లో సీఎం రేవంత్‌రెడ్డి మూడోరోజూ పర్యటన కొనసాగించారు. ముందుగా కొడంగల్‌లోని నివాసం నుంచి ముఖ్యమంత్రి దుద్యాల మండలం పోలేపల్లికి చేరుకున్నారు. అక్కడ పోలేపల్లి ఎల్లమ్మ తల్లిని దర్శించుకున్నారు. అక్కడి నుంచి భారీగా తరలివచ్చిన కాంగ్రెస్ శ్రేణులతో కలిసి పాదయాత్రగా లగచర్ల బహిరంగసభా స్థలికి చేరుకున్నారు. సభావేదికగా రూ.9 వేల 50 కోట్ల విలువైన అభివృద్ధి పనులకు సీఎం శ్రీకారం చుట్టారు. లగచర్ల ఇండస్ట్రియల్ కారిడార్‌లో ఎకో పామ్ ఆయిల్ ఫ్యాక్టరీ, నాచారం గ్రామం నుంచి కొత్వాల్‌గూడ రేడియల్ రోడ్-2 సహా పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేశారు.



కోటిమందిని కోటీశ్వరులుగా మారుస్తా

మొదటిపేజీ తరువాయి..

ఆర్థికభారం తగ్గించాలని ఉచితంగా సన్నబియ్యం, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ ఇస్తున్నట్లు వివరించారు. మహిళలకు ఉచితంగా ఆర్టీసీ ప్రయాణం కల్పిస్తే ప్రతిపక్ష పార్టీ నేతలు ఆటోడ్రైవర్లతో గొడవ చేయించారని మండిపడ్డారు. ఉచిత బస్సు ప్రయాణం రద్దు చేయాలనే వారిని తరిమికొట్టాలన్నారు. 70 ఏళ్లలో ఏ ముఖ్యమంత్రి చేయని పథకాలు తీసుకువచ్చానన్న రేవంత్ రెడ్డి, రాష్ట్రంలో 3.40 కోట్ల మందికి సన్నబియ్యం ఉచితంగా ఇస్తున్నామన్నారు. రాష్ట్రంలో కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా మార్చడమే తన జీవిత లక్ష్యమని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం



చేశారు. మహిళల ఆశీర్వాదం వల్లే తాను ఈ స్థాయిలో ఉన్నానని తెలిపారు. తాను అడిగిన దానికంటే ఆడబిడ్డలు ఎక్కువే ఇచ్చారని రేవంత్ తెలిపారు. ఇంకా కొత్తగా కోరుకొనే పదవులు ఏమీ లేవన్నారు. అమ్మ ఆదర్శ పాఠశాలల నిర్వహణ, విద్యార్థుల యూనిఫామ్‌ల కుట్టిచ్చే పని, పెట్రోల్ బంకుల నిర్వహణ మహిళలకే అప్పగించామన్నారు. సచివాలయం, ప్రభుత్వ కార్యాలయాల్లో ఇందిరమ్మ క్యాంటీన్లు కేటాయించామన్నారు. బ్యాంకుల ద్వారా రూ.79 వేల కోట్లను మహిళలకు రుణాలుగా ఇచ్చామన్నారు. మహిళా సంఘాల రుణాలపై వడ్డీ రూ.1900 కోట్లను బ్యాంకులకు చెల్లించామన్నారు. అంతకుముందు బొమ్రాస్‌పేటలో నిర్మించిన ప్రభుత్వ జూనియర్ కళాశాల, నూతన పోలీస్ స్టేషన్ భవనాలను ముఖ్యమంత్రి ప్రారంభించారు. అనంతరం హకీంపేటలోని జడ్పీ స్కూల్, కళాశాల, పీహెచ్‌సీ భవనాలకు ప్రారంభోత్సవాలు చేశారు.అనంతరం రేవంత్ రెడ్డి పర్సాపూర్‌లో పర్యటించి ఇందిరమ్మ ఇంటిని ప్రారంభించారు. లబ్ధిదారులు సుమిత్ర, శ్రీనివాస్ దంపతులకు పట్టువస్త్రాలు అందించారు. వారి ఇంట్లో భోజనం చేశారు.

ఘనంగా 'మా ఇందిరమ్మ ఇంట్లో దీపావళి' వేడుకలు!

హైదరాబాద్, నవంబర్ 09(ప్రజాజ్యోతి): తెలంగాణ రాష్ట్రప్రభుత్వం తలపెట్టిన 'మా ఇందిరమ్మ ఇంట్లో దీపావళి'వేడుకలు ఘనంగా ప్రారంభమయ్యాయి. పలువురు లబ్ధిదారులు తమ ఇళ్ల గోడలకు కార్యక్రమానికి సంబంధించిన స్టిక్కర్లు అంటించుకుని ఇళ్లలో దీపాలు వెలిగించారు. కుటుంబ సభ్యులంతా గ్రూపు ఫొటోలు దిగి తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు. పలుచోట్ల మంత్రులు, ఎమ్మెల్యేలు లబ్ధిదారుల ఇళ్లలో వేడుకల్లో పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్రంలో మా ఇందిరమ్మ ఇంట్లో దీపావళి వేడుకలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ఇందిరమ్మ ఇళ్ల వెబ్‌సైట్‌లో 'మా ఇందిరమ్మ ఇంట్లో దీపావళి వేడుకలతో ప్రత్యేక లోగోను ఏర్పాటు చేశారు. రాష్ట్రవ్యాప్తంగా శనివారం సుమారు 20 వేల మందికి పైగా లబ్ధిదారులు తమ ఇళ్లలో దీపాలు వెలిగించి పండుగ సంబరాలు జరుపుకున్నారు. మొత్తం 2.21 లక్షల ఇళ్లలో వేడుకలు జరుపుకొనేలా ప్రభుత్వం ఏర్పాట్లు చేసింది. రంగారెడ్డి జిల్లా నందిగామల మా ఇందిరమ్మ వేడుకల్లో రెవెన్యూ, గృహ నిర్మాణశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు. షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్‌తో కలిసి ఓ లబ్ధిదారురాలి ఇంటికి వెళ్లి వేడుకలకు హాజరయ్యారు.

Printed and Published by V. SRINIVAS REDDY on behalf of M/S SAI KRISHNA PUBLICATIONS Owned by M/S SAI KRISHNA PUBLICATIONS Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at H.No. 1-2-79/4/A, Shanthi Nagar, Adilabad, Adilabad Dist, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2008/24799, Ph No: 9440231967